ANDHRA JYOTI, Vijayawada. Regd. No. 375 Telephone : 1343

చందా రేట్లు

	పిలింబో ద్వారా రు. నపై	పోస్టు ద్వారా రు. నపై
సంవత్సరానికి	28-00	31-00
ఆరు మాసాలకు	14-00	15-50
మూడు మాసాలకు	7-00	7-90
ఒక మాసానికి	2-40	2-65

సర్క్యులేషన్ మేనేజర్ :
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2.

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు 120100

ఉపాధ్యాయ మిత్రులకు
నూతన విద్యా సంవత్సర
శుభాకాంక్షలు
పెద్ది సత్యనారాయణ
గుంటూరు జిల్లా ఉపాధ్యాయ నియోజకవర్గపు అభ్యర్థి

సంపుటి 2 :: సంచిక 344 | విజయవాడ, జూన్ 18, 1962 సోమవారం | 6 పేజీలు :: 7 నయాపైసలు

శ్రీ సంజీవయ్యకు హైదరాబాద్ పౌరుల అఖండస్వాగతం

కాంగ్రెసు అధ్యక్షుని పట్ల గౌరవ ప్రేమలను ప్రకటించడానికి విమానాశ్రయానికి వేలాది ప్రజల రాక

కుల, మత తత్వాల నిర్మూలనకు కృషిచేయాలని సన్మాన సభలో శ్రీ సంజీవయ్యగారి ఉద్బోధ

కాంగ్రెసు అధ్యక్షునికి రాష్ట్ర ప్రజానీకం పూర్తి అండదండలు లభించగలవని సంజీవరెడ్డి, బ్రహ్మయ్యగార్ల హామీ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జూన్ 16—

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ దామోదరం సంజీవయ్య నేడు ఢిల్లీ నుంచి ఇక్కడికి వచ్చినప్పుడు ఆయనకు విమానాశ్రయంలో వేలాది ప్రజలు అఖండ స్వాగతం చెప్పారు.

కాంగ్రెసు సంస్థలో ఇటీవల ప్రవేశించిన కుల, మత, తదితర దుష్టశక్తులను తీవ్రంగా ప్రతిఘటించాలని తన గౌరవార్థం ఏర్పాటు చేసిన సన్మాన సభలో ప్రసంగిస్తూ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవయ్య ఉద్ఘాటించారు.

కాంగ్రెసు అధ్యక్షుడుగా శ్రీ సంజీవయ్య ఇక్కడ మొట్ట మొదటి బహిరంగ సభలో ప్రసంగిస్తూ దేశంలో పేదరికం పోవాలని, అందరు గౌరవంగా బ్రతకాలని, ఇందుకు సర్వంగా పాటుపడాలని ఉద్బోధించారు.

తాను ముఖ్యమంత్రిగావున్నా, ముఖ్య మంత్రిగావున్నా, కాంగ్రెసు అధ్యక్షుడుగా వున్నా తప్పుచేయ కూడదని, అందరికి న్యాయం కలుగజేయాలనేదే తమ ధ్యేయమని శ్రీ సంజీవయ్య చెప్పారు.

అయితే, ఎవ్వరైనా తమను ఈ బాట నుంచి తప్పించాలని చూచిన పక్షంలో అట్టి వారిని నివారింప వలసిందిగా ఆయనకోరారు.

శక్తి వంచన లేకుండా ప్రజాసేవచేయడం, మాతృ సంస్థ అయిన కాంగ్రెసుకు సేవ చేయడమే తమ ధ్యేయమని ఆయన స్పష్టీకరించారు.

అయితే, ఏదైనా సంస్థ పెరగాలంటే అది దానిలో వున్న వ్యక్తులపైన ఆధారపడుతుందని, అందువల్ల కాంగ్రెసువాదులు తమలోవున్న కుళ్ళును తొలగించు కోడానికి ప్రయత్నించాలని, తత్ఫలితంగా కాంగ్రెసుకు ఇతోధిక శక్తి ఏర్పడుతుందని ఆయన చెప్పారు.

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవయ్య ఈ రోజున విమానంలో ఢిల్లీ నుంచి ఇక్కడికి వచ్చారు.

ఆయనకు విమానాశ్రయంలో వేలాది ప్రజానీకం ఘనస్వాగతం యిచ్చారు.

ప్రదేశ్ కాంగ్రెసు తరపున, ఇతర ప్రజాసంస్థల తరపున ఆయనకు అఖండ స్వాగతం చెప్పారు.

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవయ్యకు స్వాగతం చెప్పడానికి వేలాది ప్రజలు ఉదయం నుంచి విమానాశ్రమం వద్ద గుమికూడారు.

కాంగ్రెసు అధ్యక్షుని విమానం ఆగినవెనువెంటనే అక్కడ చేరిన ప్రజానీకం అంతా ఉత్సుమ్మడిగా ఆయనకు పూలహారాలు వేయడానికి దుడుకు ఉరుకుతూ, త్రోసికొని పోయారు

ఈ జన సమూహాన్ని అదుపులో పెట్టడం పోలీసులకు సాధ్యం కాలేదు.

కాని అతి కష్టం మీద ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుని, ముఖ్య మంత్రిని విమానం ఆగిన చోటనుండి కార్యకర్తలు తోసికొని వెళ్ళగా, వారు కాంగ్రెసు అధ్యక్షునికి పూల దండలు వేయ గలిగారు.

ఉత్తర ప్రదేశ్ మాజీ గవర్నర్ శ్రీ బూర్గుల రామకృష్ణారావుగారుకూడ చాల ప్రయాసతో శ్రీ సంజీవయ్యకు పూలమాల వేయ గలిగారు.

జన సందోహం త్రొక్కిడిపల్ల మంత్రులు, మాజీ మంత్రులు ఇతర కాంగ్రెసు నాయకులు చాలమంది శ్రీ సంజీవయ్యను చేరుకొనక లేకపోయారు.

పోలీసు సిబ్బంది విమానం దగ్గరనుంచి బయటవున్న జీప్ దగ్గరకు చాల ప్రయాసతో కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవయ్యను తీసికొని రాగలిగారు

తరువాత కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవయ్యను విమానాశ్రయం నుంచి ప్రజలు గిర్జీ కోజపద్దకు టాప్ లేని జీప్‌కారులో బ్రహ్మాండమైన ఊరేగింపుతో తీసికొని వచ్చారు. ఆయన ఊరేగింపు కోటవద్దకు చేరుకొనడానికి రెండు గంటలు పట్టింది.

ధాదాపు ఏడు మైళ్ళవరకు వున్న ఆ దారికిరుగాని, బ్రిటన్‌గాని వాద్గానం చేయాయి

శ్రీ సంజీవయ్య

సభకు అధ్యక్షత వహించిన శ్రీ బూర్గుల రామకృష్ణరావు మాట్లాడుతూ శ్రీ సంజీవయ్యకు భారీ ఎత్తున స్వాగతం చెప్పినందుకు ప్రజానీకానికి అభివందనలు తెలిపారు.

కుల, మత విభేదాలు లేకుండా కాంగ్రెసు అధ్యక్షస్థానానికి శ్రీ సంజీవయ్య ఎన్నికైనారన్నారు.

ఆ పదవికి తగిన విధంగా ప్రజానీకం సమదికోత్సాహంతో స్వాగతం చెప్పినందుకు ఆయన హర్షం ప్రకటించారు

మొట్ట మొదట సారిగా ఈ ఉన్నత స్థానానికి హరిజనుడుఎన్నుకోబడినందుకు గాంధీజీ ఆత్మకు శాంతి చేకూరగలదని శ్రీ బూర్గుల అన్నారు

అయితే, శ్రీ సంజీవయ్యకు హరిజనుడుగా స్వాగతం యివ్వబడలేదని ఆయన అఖిలభారత నాయకుడుగా ఈఅఖండ స్వాగతాన్ని పొందారని ఆయన చెప్పారు.

కుల, మత తత్వాలు పోవాలని శ్రీ సంజీవయ్య కాంగ్రెసు అధ్యక్ష పదవి స్వీకరించిన తర్వాత చేసిన ప్రసంగంలోనే ఉద్బోధించారని, ఇవి కనక పోకపోతే దేశం చాల బల

[మిగతా 5 వ పేజీలో]

రష్యా నుంచి విమానాల కొనుగోలు సమస్య

బ్రిటిష్ మంత్రితో జరిగిన చర్చలలో ప్రస్తావనకు వచ్చినట్టు ప్రధాని నెహ్రూ వెల్లడి

న్యూఢిల్లీ, జూన్ 17—

బ్రిటిష్ కామన్వెల్త్ వ్యవహారాల మంత్రి శ్రీ డంకన్ శాండిస్‌తో తాము జరిపిన సమావేశంలో సోవియెట్ యూనియన్ నుంచి ఇండియా మిగ్ విమానాల కొనుగోలు సమస్యను కూడా చర్చించామని ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ నేడు వెల్లడించారు,

అని ప్రశ్నించగా అవి వాగ్దానం చేయనవసరం లేదని, వస్తువులను ఎప్పుడూ విక్రయిస్తాయని ఆయన సమాధానమిచ్చారు.

ఒక ప్రశ్నకు శ్రీ నెహ్రూ సమాధానమిస్తూ శ్రీ డంకన్ శాండిస్‌తో తాను మళ్ళీ సమావేశం కాగలనని భావించడం లేదని తెలియ జేశారు.

అమెరికా ఆందోళనపై శ్రీ బి. కె. నెహ్రూ విమర్శ

కొలంబస్, జూన్ 17— ఇండియా చే రష్యన్ జెట్ విమానాల కొనుగోలు ప్రకటనపట్ల అమెరికన్‌లు వ్యక్తపరచిన్న ఆందోళన తమకు అర్థం కాకుండా లేదని అమెరికాలో భారత రాయబారి శ్రీ బి. కె. నెహ్రూ నిన్న వ్యాఖ్యానించారు.

ఇక్కడి భారతీయ విద్యార్థుల సదస్సులో ఆయన మాట్లాడుతూ, భారతీయులు చంటి పిల్లలు కారన్న విషయాన్ని అమెరికన్‌లు గుర్తించడం మంచిదని అన్నారు.

ఎట్టి షరతులులేని ఆ ప్రతిపాదన ఇంకా పరిశీలనలో వున్నదని దానిపై తుది నిర్ణయం తీసుకొనడం జరగ లేదని ఆయన వివరించారు.

రష్యా ఆ జెట్ విమానాలను కమ్యూనిస్టు చైనాకు వ్యతిరేకంగా వినియోగించ విస్తుందా అని ప్రశ్నించగా "మాకు చెందిన ఆస్తిని వినియోగించ నివ్వడానికి, లేక పోవడానికి రష్యా ఎవరు?" అని ఆయన అన్నారు.

కమ్యూనిస్టు చైనాతో ఇండియా సంబంధాలు చాలా చెడుగా వున్నాయని ఆయన అన్నారు.

పాకిస్తాన్‌కు అమెరికా చేస్తున్న సైనిక సహాయం కారణంగా కరాచీ ఇండియాకు వ్యతిరేకంగా తన సైనిక బలాన్ని తిప్పుతున్నదని శ్రీ నెహ్రూ విమర్శించారు.

అణ్వస్త్ర వ్యతిరేక సదస్సు రెండవనాటి సమావేశంలో పార్లమెంటు నిమిత్తం ఆయన విజ్ఞానభవనంలోకి వెడుతుండగా, శ్రీశాండిస్‌తో జరిపిన సంప్రదింపులలో మిగ్‌విమానాల కొనుగోలు సమస్య ప్రస్తావనకు వచ్చిందా అని విలేకరులు ప్రధాన మంత్రిని ప్రశ్నించారు.

విమానాల కొనుగోలు సమస్యను ఆయనతో చర్చించాను. ఏరకం విమానాలనే ఆయన అడిగారు ఇంకామేమతుది నిర్ణయం తీసుకోలేదని నేను సమాధానం చెప్పాను. ఈ విషయాన్ని తరువాత వివరంగా చర్చిస్తాము" అని శ్రీ నెహ్రూ వివరించారు.

"విమానాలను సరఫరా చేస్తామని అమెరికాగాని, బ్రిటన్‌గాని వాగ్దానం చేయాయా

చంద్ర మండలంపై 1980 నాటికి ఫ్యాక్టరీల నిర్మాణం

అమెరికా శాస్త్రజ్ఞుని విశ్వాసం

ఆస్టిన్ (టెక్సాస్) జూన్ 17— 1980 నాటికి చంద్ర మండలంలో పట్టణాల నిర్మాణం జరిగి, వాటిలో ఫ్యాక్టరీల ఏర్పాటుకూడా జరుగుతుందని ఒక అమెరికన్ శాస్త్రజ్ఞుని విశ్వాసం.

అమెరికా వైమానిక రక్షణ టెక్నికల్ అసోసియేట్ డైరెక్టర్ డాక్టర్ విడ్మోర్ పేలర్ అభిప్రాయం ప్రకారం భూకోళంనుంచి చంద్రమండలానికి త్వరలో ప్రయాణీకుల రాకపోకలు కూడా సాగుతాయి.

1970 నాటికి మానవుడు చంద్ర మండలాన్ని చేరుకొంటాడని, పిమ్మట కొద్ది గ్రహాలకు రోదసీ నౌకలు చేరుకొనగలవని ఆయన అణుశాస్త్ర గోష్ఠిలో ప్రసంగిస్తూ చెప్పారు.

"తృతీయ ప్రణాళిక లక్ష్య సాధనకు కొత్త పన్నుల విధింపు అనివార్యం"

ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారి వివరణ

హైదరాబాద్‌లో ఉద్యోగుల భీమా ఆసుపత్రికి శంకుస్థాపన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జూన్ 17—

రాష్ట్ర తృతీయ ప్రణాళిక లక్ష్యాలను సాధించడానికి కొత్త పన్నులను విధించడం తప్పనిసరి అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నిన్న ఇక్కడ చెప్పారు.

శ్రీ సంజీవరెడ్డి నిన్న ఇక్కడ ఉద్యోగుల జీవిత భీమాసంస్థ నిర్మిస్తున్న 150 పడకల ఆసుపత్రికి శంకుస్థాపన చేశారు. 23 లక్షల రూపాయల ఖర్చుతో నిర్మించే ఈ ఆసుపత్రి ఒక సంవత్సరంలో పూర్తి అవుతుంది.

నిన్నటి శంకు స్థాపనోత్సవానికి రాష్ట్ర ఆరోగ్య శాఖామంత్రి శ్రీ ఎస్. ఆర్. వై. శివరామప్రసాద్ అధ్యక్షత వహించారు

ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర తృతీయప్రణాళిక లక్ష్యాలను సాధించడానికి 35 నుంచి 40 కోట్ల రూపాయల వరకు కావలసివున్నదని చెప్పారు.

భూమి శిస్తును నూటికి నూరు పాళ్ళు పెంచాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని గురించి ప్రస్తావిస్తూ, పన్నులను విధించడం ప్రభుత్వానికి ఇష్టం లేని పనియని అన్నారు. ప్రజలు పన్నులను ఎక్కువగా చెల్లించిన పక్షంలో ప్రభుత్వం వారికి అన్ని సౌకర్యాలను కల్పించగలదని, శ్రామిక వర్గం ప్రస్తుతం అనుభవిస్తున్న సౌకర్యాలు ముందు ముందు మొత్తం సంఘానికి అంతటికి వర్తించగలవని ఆయన అన్నారు.



హైదరాబాద్‌లోని కార్మికులకోసం 150 పడకల ఆసుపత్రిని ఏర్పాటుచేయడం ముదావహమని ఆయన అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో వైద్యసౌకర్యాల కొరతనుగురించి ప్రస్తావిస్తూ, ఆదిలాబాద్ జిలా కేంద్ర ఆసుపత్రిలో పరిస్థితులు దుర్భరంగావున్నవని ఇది శోచనీయమని శ్రీ రెడ్డి చెప్పారు.

ఆరోగ్య మంత్రి శ్రీ శివరామ ప్రసాద్ మాట్లాడుతూ ఉద్యోగుల భీమాసంస్థ అధికారులకు తాము పూర్తిసహకారాన్ని ఇస్తామని అన్నారు. కార్మిక మంత్రి బి. వి. గురుమూర్తి సాంఘిక న్యాయసాధనకు తీసుకొన్న చర్యను గురించి వివరించారు

ఇన్స్యూరెన్స్ స్కీము డైరెక్టర్ జనరల్ శ్రీ వి. ఎన్. రాజన్ ప్రసంగిస్తూ రాష్ట్రంలో నిర్మించనున్న ఆరు ఉద్యోగుల భీమా ఆసుపత్రులలో ఇది మొదటిది. మిగిలినవాటిలో ఒకదానిని నూరు పడకలతో విశాఖపట్నంలోను మరొక దానిని 50 పడకలతో విజయవాడలోను, 55 పడకలతో నిర్మూర్‌లోను, 50 పడకలతో వరంగల్‌లోను 20 పడకలతో ఆదోనిలోను ఏర్పాటు చేయగలరని తెలియ జేశారు.

వైద్యశాఖ డైరెక్టర్ మేజర్ కె. ఎన్ రావు ఉద్యోగుల జీవిత భీమా పథకం ఆంధ్రలో పనిచేస్తున్న తీరును గురించి వివరించారు.

కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ

ఉపనాయక పదవికి శ్రీ హనుమంతయ్య, శ్రీ మెహతాబ్‌ల మధ్య పోటీ

న్యూఢిల్లీ, జూన్ 17—లోక్ సభలోని కాంగ్రెస్ సభ్యులుఎన్నిక ద్వారా భర్తీ చేయవలసిన కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఉపనాయకుని స్థానానికి ఇద్దరు మాజీ ముఖ్యమంత్రులు పోటీ చేస్తున్నారు.

వీరు శ్రీ హరే కృష్ణ మెహతాబ్, శ్రీ కె. హనుమంతయ్య.

వీరి దరఖాస్తులను పార్టీ ఎన్నికలసంఘం నేడు పరిశీలించి, సక్రమంగా వున్నట్టు ప్రకటించింది.

మంగళవారం లోగా ఎవరో ఒకరు తమ అభ్యర్థిత్వాన్ని ఉపసంహరించుకొనని పక్షంలో జూన్ 21వ తేదీన ఎన్నిక జరుగుతుంది.

ఉపనాయకుని పదవికి రాజ్యసభ నుంచిగాని, లోక్‌సభ నుంచిగాని కేంద్ర మంత్రులెవ్వరూ పోటీ చేయరాదు.

రాజ్యసభ సభ్యులు ఎన్నుకొనవలసిన ఉపనాయక పదవికి శ్రీ సురేంద్ర మోహన్ ఘోష్ ఒక్కడే నామినేషన్ దాఖలు చేశారు. ఆయన నామినేషను సక్రమంగా వున్నట్టు ఎన్నికలసంఘం తెలియజేసింది.

మంగళవారం నామినేషన్‌ల ఉపసంహరణ గడువు పూర్తి అయిన తరువాత ఆయన ఎన్నికైనట్టు ప్రకటిస్తారు.

1962-63 సంవత్సరానికి కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యనిర్వాహక వర్గానికి వచ్చిన నామినేషన్‌లను పరిశీలిస్తే ప్రతి పదవికి తీవ్రమైన పోటీవున్నట్టు స్పష్టమౌతున్నది.

లోకసభ రెండు కార్యదర్శుల పదవులకు 11 మంది, రాజ్యసభ కార్యదర్శి పదవికి ముగ్గురు అభ్యర్థులు వున్నారు.

కోశాధికారి పదవికి నలుగురు, 24 కార్య నిర్వాహక వర్గం సభ్యుల పదవులకు 64 మంది అభ్యర్థులు నామినేషన్‌లు చేశారు.

దక్షిణ కొరియా ప్రభుత్వంపై కుట్ర

74 మందిని అరెస్టు చేసినట్టు ప్రకటన

సియోల్, జూన్ 17 మేజర్ జనరల్ జంగ్ హూపార్క్ ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి, 47 మంది ప్రభుత్వ నాయకులను హత్య చేయడానికి ప్రయత్నించిన 74 మందిని అరెస్టు చేసినట్టు దక్షిణ కొరియా రహస్య సమాచార సంస్థ నేడు తెలియజేసింది.

అణ్వస్త్ర పాటవ పరీక్షల నిషేధానికి ఒప్పందం

కుదుర్చుకొనడానికి ఇప్పుడు అవరోధాలు లేవని సోవియెట్ ప్రధాని ఉద్ఘాటన

మాస్కో, జూన్ 17 —

అణ్వస్త్ర పరీక్షల నిషేధం ఒప్పందం కుదుర్చుకొనడానికి ఇప్పుడు ఎట్టి అవరోధాలు లేవని సోవియెట్ ప్రధానమంత్రి శ్రీ కృష్చెవ్ నిన్న ఉద్ఘాటించారు

బ్రిటిష్ పార్లమెంటులోని 65 మంది లేబర్ సభ్యులు నిరాయుధీకరణ సమస్యపై చేసిన విజ్ఞప్తికిసమాధానంగా పంపిన లేఖలో ఆయన సైనికంగా ఉద్ఘాటించినట్టు "టాస్" వార్తా సంస్థ తెలియజేసింది.

అణ్వస్త్ర పరీక్షల ఒప్పందం అమలుపై తగిన విధంగా పర్యవేక్షణ జరపడానికి జాతీయ సౌకర్యాలు సరిపోగలవన్న విషయం ఇప్పుడు నిర్వివాదంగా ఋజువైనదని ప్రధాని కృష్చెవ్ తమ లేఖలో పేర్కొన్నారు.

అంతర్జాతీయ పర్యవేక్షణ, అణుమాయిషీ పుండాలన్న అమెరికా, బ్రిటన్‌ల వాదం ఇప్పుడు ఎంత మాత్రం సమర్థనీయం కాదని ఆయన విమర్శించారు. ఈఅంతర్జాతీయ పర్యవేక్షణ గూఢచారి కార్యకలాపాలకు దారి తీస్తుందని ఆయన ఆరోపించారు.

జెనీవా నిరాయుధీకరణ సభ ఫలప్రదమయ్యే అవకాశాలు ప్రోత్సాహకరంగా లేవని సోవియెట్ ప్రధాన మంత్రి ఉద్ఘాటించారు.

పశ్చిమరాజ్యాలు తమ జిత్తులవల్ల జెనీవా చర్చలలో ప్రతిష్టంభన కలగజేయడానికి ప్రయత్నిస్తున్నాయని ఆయన ఆరోపించారు.

సోవియెట్ యూనియన్ మరల అణ్వస్త్ర పటరీక్షలు ప్రారంభించేటట్టు పాశ్చాత్య దేశాలు చేస్తున్నాయని, తాము (పశ్చిమ రాజ్యలు) అణ్వస్త్ర పరీక్షలను ప్రారంభిస్తే మళ్ళీ ఈ విషవలయం ప్రారంభమౌతుందని వాటికి పూర్తిగా తెలుసునని శ్రీ కృష్చెవ్ విమర్శించారు.

ఆకాశంలో ఎత్తున అణ్వస్త్ర పరీక్షలు జరపాలన్న అమెరికా ప్రభుత్వం నిర్ణయం అంతర్జాతీయ ఉద్రిక్తతను పెంచడానికి బహిరంగంగా జరిపేదర్యకు మరొక నిదర్శనమని ఆయన ఆరోపించారు.

105 మంది ప్రభుత్వోద్యోగులపై కేసులు

విచారణ జరుగుతున్నట్టు వార్త

న్యూఢిల్లీ, జూన్ 17— పదహారు మంది గజెటెడ్ ఉద్యోగులతో సహా మొత్తం 105 మంది కేంద్ర ప్రభుత్వోద్యోగులపై పెట్టిన కేసులు విచారణ జరుగుతున్నవని నేడిక్కడొక పత్రికా ప్రకటన వెలువడింది.

గత ఏప్రిల్ నెలలో ప్రత్యేక పోలీసు శాఖ వారు ఈ ఉద్యోగులపై కేసులు పెట్టారు.

గజెటెడ్ ఉద్యోగులలో రక్షణ శాఖలో ఇద్దరు, ఆర్థిక శాఖలో ఐదుగురు, గనులు ఇంధనాల శాఖకు చెందినవారు నలుగురు, పునరావాస శాఖలో ముగ్గురు, రైల్వే శాఖలో ఇద్దరు, వాణిజ్య పరిశ్రమలు, సమాచార వృద్ధి శాఖలలో ఒక్కొక్కరు ఉన్నారు.

ఈ నెల 16వతేదీన అహమ్మదాబాద్‌లో జరిగిన గుజరాత్ రాష్ట్ర కుటుంబ నియంత్రణ సదస్సులో గర్భస్రావం సమస్యను ఒక ఉన్నతాధికార సంఘాల పరిశీలనకు పంపాలని ప్రభుత్వానికి సూచింపబడినట్టు అహమ్మదాబాద్ నుంచి వార్త.

ప్రమాదభరితమైన సైనిక పరిస్థితులు

అమెరికా విదేశాంగ మంత్రి శ్రీ డీన్‌రస్క్ వివరణ

కాన్‌కార్డు, జూన్ 17— జెనీవాచర్చలలో ప్రతిష్టంభన ఏర్పడినప్పటికి, నిరాయుధీకరణ, ప్రపంచయుద్ధ నివారణ విషయాలలో రష్యా సహకారంపల్ల అమెరికాకు సామాన్యమైన ఆశాభావం వున్నదని అమెరికా విదేశాంగ మంత్రి శ్రీ డీన్‌రస్క్ నేడిక్కడ ఉద్ఘాటించారు.

న్యూహాంప్‌షైర్ ప్రపంచ వ్యవహారాల మండలి సమావేశంలో ఆయన మాటాడుతూ, పర్యవేక్షణలో కూడిన అణ్వస్త్ర పాటవ పరీక్షల నిషేధం ఒప్పందాన్ని కుదుర్చుకొనడానికి, నేడు ప్రపంచానికి అత్యంత ప్రమాదభరితమైన నాలుగు సైనిక పరిస్థితులలో ఒప్పందానికి రావలసిందిగా రష్యాకు విజ్ఞప్తి చేశారు.

ప్రమాదపూరితమైన సైనిక పరిస్థితులుగా ఈ క్రింది నాలుగింటిని ఆయన పేర్కొన్నారు.

(1) అణుబేళాల సంఖ్య పెరగడం ద్వారా కలిగే అణ్వస్త్ర వ్యాప్తి ప్రమాదం.

(2) పొరపాటున, లేదా తప్పుడు అంచనావల్ల, లేదా సందేశాలు తెగిపోవడం వల్ల యుద్ధం సంభవించే అవకాశము.

(3) అంతరిక్షం మానవుని పోటాటరంగంగా రూపొందడంవల్ల ఏర్పడే ప్రమాదము.

(4) కొత్త మారణాయుధాల ఉత్పత్తికి అంతకంతకు ఎక్కువ జాతీయాదాయాన్ని వినియోగించడము.

ప్రొఫెసర్ హాల్డేన్ రాజీనామా

కేంద్ర మంత్రికి లేఖ

కలకత్తా జూన్ 17— కేంద్ర శాస్త్రీయ పరిశోధన, సాంస్కృతిక వ్యవహారాల మంత్రి శ్రీ హుమాయూన్ కబీర్ ఈవారం లోక్ సభ సమావేశంలో తనపై చేసిన కొన్ని ప్రకటనలకు నిరసనగా శాస్త్రీయ పారిశ్రామిక పరిశోధనా మండలికి రాజీనామా చేశానని ప్రొఫెసర్ జె. బి. ఎస్. హాల్డేన్ నిన్న ఇక్కడ తెలియజేశారు.

[మిగతా 6 వ పేజీలో]

1962 జూన్ 18 సోమవారం
శ్రీ శుభకృతునామ సంవత్సర
జ్యేష్ఠ శుద్ధ పౌర్ణమి
పౌర్ణమి : ఉ॥ 7-32
మూల : రా॥ 1-46
వర్జ్యం: వ॥ 10-23 నుంచి 11-58 వరకు
రా॥ 12-11 నుంచి 1-46 వరకు

* * *

1962 జూన్ 19 మంగళవారం
శ్రీ శుభకృతునామ సంవత్సర
జ్యేష్ఠ కృష్ణ పాడ్యమి
పాడ్యమి : ఉ॥ 6-20
విదియ : ఉ॥ 4-48
పూర్వాషాఢ : రా॥ 1-2
వర్జ్యం: వ॥ 11 4 నుంచి 12-37 వరకు

తొలకరి కాలంలో

[3 వ పేజీ తరువాయి]

ములు అడ్డురాకుండా ఎర్రమన్ను పశువుల పేడనీటితో కలిపి రుద్ది నీడలో ఆరబెట్టాలి. ఇలా చేస్తే విత్తనాలు బడ్డిగములోనుంచి సులభంగా పడతాయి. లేదా గంధకామ్లంలో విత్తనాలువేసి కొంతసేపువుంచి తీసి నీటిలో కడగవచ్చు. ఇందువల్ల కురచ రోమాలు కాలిపోతాయి. విత్తనానికి ఎలాంటి హాని కలుగదు.

హింగారి ప్రవృత్తి వేసే నేలను మూడు నాలుగు మార్లు గొర్రు, గుంటకతోలి సిద్ధం చేయాలి.

పసుపు తోటలు

ఈ నెలలో పసుపు మదిని సిద్ధం చేసే పని పూర్తి కావాలి- వర్షాలను బట్టి ఆరుదల చూచుకొని లోతుగాను, గుల్లగాను దుక్కిదున్నాలి. మొదటి దుక్కి ముందు పెంట పోగులు చిమ్మకొని మొదటి మూలసాలులో లోతుగా ఎకరానికి 300 కిలోగ్రాములు సూపర్ ఫాస్ఫేటు వేయాలి. ఆఖరుసారి మూలసాలు దున్నినప్పుడు ఎకరానికి 500 కిలోగ్రాముల చొప్పున ఆముదపు పిండి, 150 కిలోగ్రాముల పొటాసియం సల్ఫేటు వేసి పసుపు బోతలు వేసుకోవాలి. విత్తనపు కుప్పలను విరగదీసి, చెడిపోయిన దుంపలను, చీకిన వేళ్ళను తీసివేసి మంచి విత్తనం సిద్ధంగా వుంచుకోవాలి గోదావరి డెల్టా "కస్తూరి", రాయలసీమ "సుగంధం" వంటి రకాలు వేయడం మృగశిరకార్తె ఆరంభం వరకల్లా అయిపోవాలి. ఆలస్యమైతే పెరుగుదల కాలం తగ్గి పసుపు బాగా ఊరక, వేళ్ళ చివర ఊటకాయలు ఎక్కువగా పుడతాయి.

చెరకు పైరు

తొలకరి వర్షాలు పడగానే చెరకుపైరుకు వేయవలసిన మిగతా ఎరువును మొక్కలకు దగ్గరగా చిన్నచిన్న గోతులలోవేసి మొక్కల మొదళ్ళ లోకి మన్ను ఎగదోయాలి. కాలువల మధ్య వుంటే మట్టిని మొక్కల మొదళ్ళకు తీసి కాలువను తడుసు చేయాలి.

ఇప్పటినుంచే రబీ పంటకు తయారీ

రబీ పంట బాగా పండవలెనన్నా, రబీ భూముల సాగుబడి తక్కగా వుండాలన్నా అందుకు కృషి తొలకరి వానతోనే మొదలు పెట్టవచ్చు. తొలకరి వానలు పడ్డ వెంటనే ఎకరానికి 100 పౌనులు సూపర్ ఫాస్ఫేటు చల్లి గుంటకతోలి నేలలో కలపాలి. వానలు పడ్డ వెంటనే నేల పదునుగా వున్నప్పుడు పెసర పైరు పెట్టాలి. ఇందువల్ల రబీపంటకు కావలసిన నత్రజని, భాస్వరం మొదలగు పదార్థాలు పెసరచేను ద్వారా లభిస్తాయి. వర్షాకాలంలో పెసరపైరు నేల మీద అలుముకొని వుండుట వలన వాన దెబ్బకు నీటి ప్రవాహానికి మన్ను కొట్టుకుపోదు. మఖకార్తెలో పెసరచేను దున్నివేస్తే అది వాన నీటిని పీల్చుకొని పైరవటకు జలమిస్తుంది సూపర్ ఫాస్ఫేటు వాడితే పెసరచేను బాగా పెరగడమేకాక అది రబీ పంటకు వినియోగపడగలదు.

పొగచేలలో పూర్వకృషి

తొలకరిని మంచివర్షం కురిసిన వెంటనే పొగనారు మళ్ళను, పొగ చేలను మోల్దు బోర్దు నాగలితో దున్నాలి. పోయిన మేడు పొగాకు పండించకుండా వుండి, ముడుగు నీరుపోయేవీలున్న తేలిక నేలలలో నారుమడి వేయాలి. అందువల్ల పాత కొత్త రకాలు కలిసి ఖాళీలు వచ్చుట తప్పుతుంది. ప్రతి సంవత్సరం నారు మళ్ళ కొత్త భూములలో కట్టాలి.

పొగ తోటలో పచ్చిఆకు ఎరువు పైర్లు పెంచవలె నంటే తొలకరిలోనే వాటి విత్తనం చల్లాలి. దిగుబడి బాగుండి ఆకుమాత్రం కారు ఎక్కుతూవున్న పొలాలలోనే పచ్చిరొట్ట ఎరువు వేయాలి.

ఉద్యాన కృషి

అన్నిరకాల చెట్లు తొలకరి వర్షాలవల్ల పుంజుకుంటాయి మొదటి వర్షాలు కురవగానే విత్తులు చల్లిన లేదా మొక్కలు నాటిన మళ్ళను తిరుగకొట్టాలి. పొట్ల, బీర, బెండ, గోరుచిక్కుడు. అనప, గుమ్మడి వంటి దేశీయ కాశాలను ఈ నెలలో విత్తవచ్చు. కంద, పెండలం, చేమ కూడా నాటవచ్చు. అంట్లు కట్టేమొక్కల కొరకు మామిడి టెంకలను నారుమళ్ళలో నాటాలి. తయారై వున్న మొక్కలను అంట్లు కట్టడానికిది మంచి సమయం. వర్షాలు కురిసి గడ్డిగాదాల విత్తులన్నీ మొలవగానే మైశాల్యంగల తోట్లకు రెండు మూడు హోళ్ళమన్నుట మంచిది.

పశువైద్యం

"అభినవ సహదేవ"
స్వర్గీయ యేజెళ్ల శ్రీరాములు
చౌదరి

గోగుచెట్టు అన్ని నేలలందు పైరు అవుతుంది. నీరు నిలుచునట్టి పల్లపు నేలలందు, వర్షాధారం గల నల్ల నేలలందు కూడా పెరుగుతుంది. కాని ఉంకర నేలలందు, నున్నపు నేలలందు పెరుగదు. దీని ఆకులు చిన్న దూడలకు మేపితే బలం కలిగిస్తుంది. పశువులను రైతులు కొట్టు మోటు దెబ్బలకు గోంగూర వుడికించి కట్టితే నెమ్మదిస్తుంది.

గరిక సారవంతమైన నేలలలో మొలుస్తుంది. దీని ఆకులు చిన్నవిగా, నునుపుగా వుంటాయి. ఈ గరిక పశువులకు మంచి ఆహారమై వున్నది. మంచి బలం కలుగచేస్తుంది. పాడిగొడ్లకు మేపితే వెన్న ఎక్కువగా వస్తుంది. పశువులకు మలబద్ధకం, క్రిమిరోగాలు వున్నయెడల దీని రసం త్రాగించితే చాలా బాగా పనిచేస్తుంది. గరిక రసం చలువచేస్తుంది.

పశువులకు కడుపునొప్పి సామాన్యంగా కలిగే వ్యాధి. పొత్తికడుపులో నొప్పికలిగి వాస్తుంది. నొప్పి వుండుండి కలుగుతుంది. ఇది ఎక్కువగా గాలి లోపల చేరుట వలన కలుగుతుంది. ఇది జీర్ణంకాని ఆహారాన్ని నెమరువేయుటచేతను, ఆహారం జీర్ణం కాకపోవుట వలన కలుగుతుంది. జీర్ణంకాని ఆహారం ముక్కులోని, మెడలోని భాగాలకు బాధను ఎక్కువ చేస్తుంది.

ఆసౌఖ్యం, కలత, పొట్టనుకొమ్ముల తోను, వెనుక కాళ్ళతోను కొట్టుకొనుట, వుండుండి లేచి కూర్చొనుట, లేచుట, నెమరు వేయకుండుట, మూత్రం పోయకుండుట, పేడ వేయకుండుటవల్ల చర్మానికి స్వభావవిరుద్ధమగు చలి, వేడిచే జంతువు బాధపడుతున్నదని వెంటనే తెలుసుకోవాలి.

సారాయి గిద్దెడు, చింతపండు పులుసు శోలెడు, అల్లపురసం గిద్దెడు, వేడి ఆముదం అరగిద్దెడు కలిపి యివ్వవలెను. తరువాత విరేచనం అయిన తరువాత కొంచెం ఊపను త్రాగించుట మంచిది. చిప్పగడ్డి కారంగా చేదుగా వుంటుంది. వాత్నాని అణచివేస్తుంది పశువులకు ఈగడ్డి దివ్యమయిన ఆహారం. మంచి కండ పడుతుంది. పాడిగొడ్డు పాలు ఎక్కువగా యిస్తుంది.

డాక్టర్ రామకృష్ణ సలహాలు

పాఠకులు పంపిన ప్రశ్నలకు తెనాలి ఆంధ్ర ఆయుర్వేద పశువైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యేజెళ్ళ రామకృష్ణ ఈ క్రింది సమాధానాలు పంపించారు.

ఎమ్. వెంకటరెడ్డి (?)

ప్రశ్న: అయ్యా మా కోడెకు యీ సంవత్సరం గాలికుంట్లు పోసినవి. అవి కొద్దిగా నయమైనవి. ఈ దినం మధ్యాహ్నం పశువు పనిజేసి వచ్చినది. పెంటనే నాలుగు తూర్లు నీళ్ళ విరేచనాలు అయినవి. తరువాత పడుకొని లేచుటకూడా కష్టంగా నవ్వుచున్నది. కాళ్ళ కీళ్లవాచినవి. తరుచు మలబద్ధకము. దీనికి సలహా వెంటనే తెలుపుతారని ఆశిస్తున్నాను.

సమాధానం: అన్నభేది తులం, పుప్పు అరశోల, నీరుల్లిపాయలు ఆరు, అల్లపు కొమ్ములు నాలుగు. ఇంగువ ఒక తులం తాటిబెల్లం తగినంతకలిపి, దంచి వుదయాన పెట్టండి సాయంకాలం తెలికపిండి అరవీశె పాలు శేరు కలిపి నానవేసిపెట్టండి.

కాళ్ళ వాపులకు వెన్నపూస, గంగసిందూరం కలిపి రాసి వేడిగంజిలో వుప్పువేసి రెండుపూటలా కాపులు తీయాలి. ఇట్లా పక్షం రోజులు చేసి చూచి అవసరమైతే జవాబు రాయండి.

ఎస్ శ్రీరామమూర్తి,
చెక్కలి.

ప్రశ్న: నేను ఈ మధ్య సంతలో కోడె దూడల జత కొన్నాను. ఒక దానికి వచ్చినప్పటి నుంచి కుడి ముందుకాలు, వెనుక కాలు దెక్కలలో వట్టినట్టు కన్నిస్తున్నది. నడుచుట చాలా కష్టంగా వున్నది. మీరు దయఉంచి వెంటనే వైద్య సదుపాయం చెప్పగలరని నమ్ముతున్నాను.

సమాధానం: పట్టుపట్టినచోట వెన్నపూసతో దిగతోమి, సాంబ్రాణి పొడి, ముద్దకర్పూరం, నువ్వుల నూనె, గంగ సింధూరం సమాన భాగాలుగా కలిపి రాసి వేడి గంజిలో వుప్పు వేసి రెండు పూటల కాపడాలు పెట్టాలి. ఇట్లాచేసిన తరువాత రెండుపూటల గోధుమ పొట్టను వేయించి సంచిలోపోసి వెచ్చగా వున్నపుడు గిట్టకు కట్టాలి. ఇట్లా తగ్గువరకు కొన్నాళ్ల పాటు చేయండి.

ఎమ్. సి. వెంకటరెడ్డి,
పావంపల్లె.

ప్రశ్న: మాఆవు ఇప్పటికి 3 వ యీత యీనినది. ఇంతకు ముందు ఈతలు యీనినప్పుడు దూడలకు పాలు బాగుగా కుడుపుతూండేది. ఇప్పుడు యీతకు మాత్రం బొత్తిగా దూడను త్రాగనివ్వదు. పాలు మాత్రం మామూలుగా వున్నవి.

నిర్బంధిగా నిలబెట్టి దూడను తోలిన యెడల పాలు కూడా చేపుటలేదు. దీనికి తగిన సలహా చెబుతారని ఆశిస్తున్నాను.

సమాధానం: రోజు వుదయాన గిద్దెడు గోధుమలను వేయించి, ఊపకాచిన గోధుమ ఊప శేరు, పేరునెయ్యి గిద్దెడు కలిపి వుదయాన త్రాగించండి.

మధ్యాహ్నం తెలికపిండి పావుపీశె, శనగపిండి గిద్ద, మెంతులు అరగిద్ద, వుప్పు తున్నాము. పాడుకుండి, దీనికి మీ సలహాకై శాఖలతో సమాలోచనలు జరిపాము.

అరశోల కలిపి నానవేసి రుబ్బిపెట్టండి.

సాయంకాలం కూడా వుదయాన వలె చేయండి. ఇట్లు మూడుపూటల చొప్పున అయిదు లేక ఏడురోజులు చేయండి. గుణం కనపడగలదు.

పి. నరసయ్య, ఆకివీడు

ప్రశ్న ; మా కోడె పారు కొంటున్నది. అది రోజురోజుకు ఎక్కువవుతూ. యిప్పుడు పూర్తిగా లేవలేని స్థితిలోవుంది. ఆ పేడ ఒకవిధమైన వాసనగావున్నది. మేత బాగానే మేస్తున్నది. కాన దీనికి తగు చికిత్స సాధ్యమైనంత త్వరలో తెలుపుతారని కోరుతున్నాను.

సమాధానం: దానిమ్మ ఇగుర్లు అరశోల. తుమ్మజిగురు తులం, కాచు ఒక తులం, మారేడుపండు గుజ్జు రెండు తులాలు, పెరుగు అరశోల కలిపి నూరి వుదయాన పెట్టాలి.

(2) మధ్యాహ్నం శేడు పరిమాణంగల గోధుమ ఊప పెట్టాలి. సాయంకాలంకూడా వుదయానవలె చేయాలి. ఇట్లా మూడు పూటలా నాలుగు రోజులు చేయండి.

తిరుమాని సోమరాజు
వేములదీవి (పశ్చిమగోదావరి జిల్లా)

ప్రశ్న : నుమారు ఆరుమాసములక్రితం మా గేదె యీనినది. అది చాలా ముసలిది అగుటవల్ల పాలు ఒక చుక్కకూడాలేవు. అందుచేత పూటకు ½ శేరు పాలు చొప్పున మరొక గేదెవి పోసేవారము. ముసలిగేదె చచ్చిపోయినది. దూడ మేతపట్టినతరువాత పాలుపోయుట మానివేసితిమి. ఇప్పుడు ఆ దూడ చాలా బక్కచిక్కి యున్నది. ఎముకపుట్టిలేదు. ఎంతతిన్నా అలాగే చిక్కివుంటుంది. దూడ పెయ్యదూడ. కావున దూడ ఎముకపుట్టికి. బలపడానికి మంచి ఆహారమును ఎలా యివ్వాలో తెలుపగలరని కోరుతున్నాను.

సమాధానం: ఉదయాన వేయించిన వులవపిండి గిద్ద, తెలికపిండి మెత్తగాదంచినది అరశోల. పాలుతగినన్ని కలిపి నానవేసి పెట్టాలి. సాయంకాలమున కూడా ఇదే పరిమాణం వాడాలి. ఇట్లా రెండుపూటలచొప్పున 20 రోజులు చేసిచూడండి. గుణం కనపడగలదని మా నమ్మిక.

ఐ. ప్రభావతి,
సర్వేపల్లి.

ప్రశ్న : తమరు 28-5-62 "ఆంధ్రజ్యోతి"లో ఇచ్చిన జవాబుకు వందనములు. కాని బఱ్ఱె ప్రస్తుతం కట్టియున్నది. నెలలు గూడా గడచినవి. బఱ్ఱె ఆరోగ్యంగానే యున్నది. అధికంగా పాలిచ్చుటకు యిప్పటి నుంచే దానికి ఏమి తిండి పెట్టవలెనో తెలుపప్రార్థన.

సమాధానం: రోజూ వుదయాన, సాయంకాలాన వులవగుగ్గిళ్ళను దంచి దానిలో గిద్దెడు పంచదారను కలిపిపెట్టండి. ఇట్లా పశువు ఈనువరకు పెట్టాలి.

శాఖమూరు యోగానందం,
చింతలపాడు (కృష్ణాజిల్లా)

ప్రశ్న : మా ఎద్దుకు 12 రోజులక్రితం కంటికి దెబ్బతగిలినది. అది పుల్లగుచ్చుకొనుట అని భాస్తున్నాము. కంటిమీద తెల్లని పొరఉన్నది. ఇంతవరకు తెల్లని పొర విడిపోవలేదు. దానికి ఉపయోగించుమందు - వాడే వర్జటసలహానివ్వ కోరుతున్నాను.

సమాధానం: మిరియపు గింజనుఅరగదీసి మొగిలిపువ్వు రసం, దొండాకు పసరు కలిపి కంటిలో పెట్టి కంటికి సూర్యకిరణాలు తగులకుండా పసుపు గుడ్డను కట్టాలి.

వి. ఆశీర్వాదం,
బాదంపూడి (ప. గో. జిల్లా)

ప్రశ్న : మాకు ఒక ఆవుపెయ్యగలదు. సుమారు రెండు నెలలక్రితం ఆవుపెయ్య ఎదకు వచ్చినది. దానిని మేము ఇంటిదగ్గర కట్టి మేపుతున్నాము. ఆ కారణంచేత అది ఎదకు వచ్చినట్టు మేము గ్రహించలేక పోయితిమి. దురదృష్టవశాత్తు అది ఎదతప్పినది. పెయ్య బలిష్టముగా బాగుగానే యున్నది. దయచేసి ఎదకు వచ్చుటకు ఇతర మార్గము లేమైనా ఉన్నచో తెలుప ప్రార్థన.

సమాధానం: అశోక అనే ఇంజక్షన్ 10 సి. సి. యివ్వించితే మీ ఆవుపెయ్య తిరిగి ఎదకు రాగలదు. ఈ ఇంజెక్షన్ ఆయుర్వేద పద్ధతిలో తయారు అయింది.

మదనపల్లి వెంకన్న,
కరప

ప్రశ్న: నాగేడె మట్టి తింటూ నీరసించి పోతున్నది. గేదె కుసగంకాలము వుంటుంది. మట్టితినకుండా వుండుటకు గాను తమరు తగు చికిత్స వ్రాయించ కోరుతాను. గేదె పాలిపోవుచున్నది. తమరు తగు సలహా ఇప్పించకోరెదను.

జవాబు: రోజు వుప్పు శోలెడు వుదయాన తినిపించండి. సాయంకాలాన ఇంగువ తులం,అల్లపు రసం పొన్నువుప్పు అరశోల, శేరు గోరువెచ్చని నీరు కలిపి ఇవ్వండి. ఇట్లా రెండుపూటల చొప్పున పదిరోజులు చేసి చూడండి

అనపోజు బాబూరావు,
బందరు.

ప్రశ్న : మాగేడె మూడవ ఈత. మొదట రెండు శేర్లు పాలు ఇచ్చేది. ఇప్పుడు శేరు యిస్తుంది. దానికి వులవలు, తవుడు పెడుతున్నాము. పాడుకుండి, దీనికి మీ సలహాకై

డాక్టర్ చలంగారి సమాధానాలు

[3 వ పేజీ తరువాయి]

పలన, కాయలు, కమిలి, ఈ విధంగా అయిపోవడానికి అవకాశం వుంటుంది. గుత్తులకు గుడ్డ సంచులు గాని, కాగితపు సంచులుగాని, కాగితపు సంచులుగాని తొడిగితే మంచిది. ఒకవేళ ఒకవిధమైన బూజు తెగులు మూలంగా కూడా కాయలీ విధంగా ముడుతలుపడి, రాలిపోవచ్చును. 'గీగీ 1250' అనేమందును మూడు గాలన్ల నీటిలో 2½ తులాల మందు చొప్పున కలిపి, గుత్తులు వేసిన దగ్గరనుంచి 15 లేక 20 రోజుల కొకసారి చెట్లపై పిచికారి చేయవలెను.

జి ఆర్. కె. రెడ్డి;
రంగంపల్లి, కరీంనగరు జిల్లా.

ప్రశ్న : ద్రాక్షపంటను పండించే విధానమెట్టిది? ఆ పంట కనుకూలమగు నేలలేవి? మన ఆంధ్రప్రదేశ్‌లో ద్రాక్ష నెక్కడ ఎక్కువగా పండిస్తున్నారు? ఏరకపు విత్తనం శ్రేష్ఠమైనది? ఎక్కడకు ఎక్కువగా ఎగుమతి చేయబడుచున్నది?

సమాధానం: ఈ ప్రశ్నల కన్నిటికి సమాధానమిస్తే అదొక వ్యాసమే అవుతుంది. ద్రాక్ష పెంపకం గురించి మున్ముందు వ్యాసం ప్రచురించదలిచాం. ప్రశ్నలు - జవాబులు శీర్షికక్రింద యింతపెద్ద వ్యాసరూపకమైన సమాధాన మిచ్చుట చాల కష్టం, కాన దయచేసి మీరు అట్టి వ్యాసానికై ఎదురుచూడండి! ద్రాక్షను శీతకాలంలో నాటవలసి వుంటుంది. కాబట్టి, చాల వ్యవధివుంది.

ప్రశ్న : ఆలుగడ్డ బంగాళా దుంపను పండించు విధానము, దానికి తగిన నేలలు, విత్తనములను గురించి వివరంగా తెలియచేయగోర్తాను.

సమాధానం: ఆలుగడ్డ ఎక్కువ వర్షాలు కురిసే ప్రాంతాలలో పండించుటకు వీలుపడదు. కరీంనగరు జిల్లాలో కూడా వర్షాలెక్కువ గనుక, ఆలుగడ్డ లాభసాటిగా పండించలేరు.

గాల్‌బ్రేత్ నెడే న్యూఢిల్లీ పునరాగమనం

న్యూఢిల్లీ, జూన్ 17— అమెరికా రాయబారి శ్రీ జాన్ కెనెత్ గాల్‌బ్రేత్ జూన్ 18వ తేదీన న్యూయార్క్ నుంచి విమానంలో తిరిగి న్యూఢిల్లీ వస్తారు.

శ్రీ గాల్‌బ్రేత్ మే నెల 19 వ తేదీన అమెరికా వెళ్ళారు. ఇండియా అమెరికా సంబంధాల విషయంలో వివిధాంశాల గురించి వాషింగ్టన్‌లో ఆయన అధికారులతో సమాలోచనలు జరిపారు.



"ఈ లెక్క అంతా తప్పే!"

(శ్రీ టి. టి. కృష్ణమాచారితో ఆర్థిక సమన్వయ కార్యక్రమంలో సహకరించ వలసిందిగా కేంద్ర మంత్రులందరిని ప్రధాన మంత్రి కోరారని తెలుస్తున్నది. ("శంకర్స్‌వీక్లీ" సౌజన్యంతో)

విదేశాలతో ఇండియా స్నేహసంబంధాలు

విదేశాంగ శాఖ బ్జడ్జెటు అంచనాలను మొట మొదటిసారిగా 1961 లో పరిశీలించింది లోకసభ అంచనాల సంఘం అది పార్లమెంటుకు సమర్పించిన తన నివేదికలో ఇలా పేర్కొన్నది: "విదేశ వ్యవహారాల నిర్వహణలో ఇండియా అనుసరించిన విధానం ప్రపంచంలోని పలుదేశాలతో సంబంధాలకుదారితీసింది. ఈ సంబంధాలు 'సరియైనవి' మాత్రమేకాక స్నేహపూర్వకమైనవి కూడాను. రాజనీతి అవసరాలకే గాక భారతీయ సంస్కృతి, సంప్రదాయాల కనుగుణంగా ఉంది ఈ విధానం. చెప్పకోదగ్గ మిలిటరీ బలం కలిగిన దేశం కాకపోయినప్పటికీ ఇండియా సత్రవిధానాన్ననుసరిస్తూ, ఏ కూటంలోను చేరకుండ ఉండడంచేతనే విభిన్నాశయాలు కలిగిన ప్రపంచ దేశాలలో గౌరవప్రదమైన స్థానం సంపాదించుకో గలిగింది."

ఈ శాఖ బడ్జెటు అంచనా 1961 - 62 సంవత్సరానికి 35.49 కోట్ల రూపాయలయినప్పటికీ విదేశాంగ శాఖకింద, విదేశాలలో ఉన్న మన రాయబార కార్యాలయాల కింద

శ్రీ ఎన్. వి. ఆర్. శేషగిరిరావు

జరిగే ఖర్చు 9.26 కోట్ల రూపాయలు మాత్రమే. మిగతా సొమ్ము (అంటే ఈశాఖ బడ్జెటు మొత్తంలో ఎక్కువ భాగం) ఆటవిక ప్రాంతాలు, మాజీ ఫ్రెంచి, పోర్చుగీసు స్థావరాలు, పాకిస్తానుతో గల సరిహద్దులకు గుర్తులు వేయడం మొదలైనవాటికే ఖర్చు అవుతుంది. మన విదేశ రాయబార కార్యాలయాని కొక్కొక్కదానికి సంవత్సరానికి సగటున అయిదు లక్షల 56 వేలు ఖర్చవుతున్నది. దీనిలో అత్యధిక భాగం ఉద్యోగుల జీతనాతాల కింద, అద్దెలకింద పోగా 121 వేల రూపాయలు మాత్రమే మిగులుతుంది. ఇతర ఖర్చులకోసం. అంటే ఈ చాలీచాలని మొత్తంలోనే సమాచార, ప్రచార కార్యకలాపాలు, రిపబ్లిక్ దే వంటి జాతీయ ఉత్సవాలకు సరిపెట్టుకోవాలి.

విదేశాంగ శాఖ కాబినెట్టు హోదా గల మంత్రి ఆధ్వర్యంలో పని చేస్తుంది. మన ప్రధాన మంత్రే విదేశాంగ మంత్రిగా కూడా ఉంటున్నారు. ఈయనకు సహాయంగా ఒక డిప్యూటీ మంత్రి, ఇద్దరు పార్లమెంటరీ కార్యదర్శులు ఉన్నారు. సెక్రటరీ జనరల్, కామన్వెల్తు సెక్రటరీ, స్పెషల్ సెక్రటరీ - వీరు ముగ్గురు ఈ శాఖకు కార్యదర్శులు. ఈ శాఖలో పదమూడు ముఖ్య విభాగాలున్నాయి.

మనకున్న పరిమితావకాశాలలోనే పొరుగు దేశాలయిన సిక్కిం, భూటాన్‌లకు ఆర్థికాది సహాయాలు చేస్తున్నాం.

ప్రపంచ దేశాలన్నిటిలోను మనకు చిరాకు, మనస్తాపం, ఆందోళన కలిగించేవి పాకిస్తాను, చైనా దేశాలే. ఉభయ దేశాల ప్రధాన మంత్రుల 1950 వ సంవత్సరపు ఒప్పందం పాకిస్తానులోని అల్ప సంఖ్యాక వర్గాలకు కొన్ని ప్రాథమిక హక్కులు, హామీల నిచ్చింది. అయినప్పటికీ అల్ప సంఖ్యాక వర్గాల పరిస్థితులు నానాటికి తీసికట్టుగానే ఉన్నాయి. ఖుల్నా, జస్సూర్, గోపాల్‌గంజ్ ప్రాంతాలలో విపరీతమయిన మతకలహాలు చెలరేగినాయి. ఇక పోతే చైనా విషయం. చైనా సైన్యాలు మన భూభాగం భారీదేసి వెడితేగాని మనం కోరే చైనాతోటి స్నేహ, శాంతిపూర్వక సంబంధాలు సాధ్యం కావని భారత ప్రభుత్వం తెలియజేసింది. చైనాలో మన దౌత్యకార్యాలయాలు ఎన్నో ఆంక్షలకు గురి అవుతున్నాయి. అభిరికి ఈ సంవత్సరం భారత రిపబ్లిక్ డినోత్సవం జరుపుకోవడానికి హోటలు సదుపాయాలు ఎంతో ఆలస్యంగా కలుగజేయడంవల్ల ఆ అవకాశం ఉపయోగించుకోవడానికి వీలు లేకపోయింది.

ఇతర దేశాలకు బహుమతిగానో, సహాయంగానో ఇవ్వదగిన ఆర్థిక స్తోమత, సాధన సామగ్రి మనకు తక్కువ కావటం వల్లనో, విదేశాలవారికి మన అవసరాలలో పెరిగే జంతుజాలం పట్ల ఉత్సాహం ఉండడం వల్లనో మనం ఇతర దేశాలకు జంతువులు, పక్షులు పగిరా బహూకరిస్తున్నాం! న్యూజీలాండ్‌లోని ఆక్లండు జంతు ప్రదర్శనశాలకు ఒక ఏనుగు గున్నిని బహూకరించింది భారత ప్రభుత్వం. జపానుపట్ల మనకున్న స్నేహ, సద్భావాల సూచనగా టోకియో నగర జంతుశాలకి భారత ప్రభుత్వం ఖడ్గమృగాన్ని సమర్పించింది. ఇలాగే భారతదేశపు పక్షులు, జంతువులు కొన్నిటిని ఇజ్రాయిల్ జంతు ప్రదర్శనాలయం కోసం భారతదేశంలోని టర్కీ రాయబారికి బహుకరించడం జరిగింది.

కేవలం జంతువులు, పక్షులు బహూకరించి స్నేహపాశాలు వల్లించలేదు. వరదలు, భూకంపాలు వచ్చినప్పుడు కష్టనష్టాలకు పాలయిన దేశాలకు మనకు సాధ్యమైన సాయం చేశాం. అమెరికా మనకు పంపిస్తున్న గోధుమలు 90 వేల టన్నులు టర్కీ అభ్యర్థనపై ఆదేశానికి మళ్ళించడం మనం గర్వకారణంగా చెప్పకోవచ్చు. ట్యునీసియాలోని బిజెర్టా స్థావరం మీద ఫ్రెంచి దాడి జరిగినప్పుడు క్షతగాత్రులయిన వారిపట్ల సానుభూతి సూచకంగా భారతప్రభుత్వం పదివేల రూపాయలు విలువగల వైద్యసాదగ్రిని విమానం ద్వారా పంపించింది. కాంగోలో నున్న అంగోలా కాంక్షికుల ఉపయోగార్థం 500 ఉన్నిశాలువాలు, 1700 గజాల బట్టలు, లక్ష విటమిను బిళ్ళలు ఇండియన్ రెడ్ క్రాస్ సంఘం ద్వారా విరాళంగా ఇచ్చింది భారతప్రభుత్వం. అలాగే సోమాలి రిపబ్లిక్‌లోని వరదబాధితులకోసం మందులు, బట్టలు, శాలువలు, తేయాకు పంపించడానికి నిర్ణయింపబడింది.

అమెరికాతోను, యూరపుదేశాలలో చాలా వాటితోను మనకు చెప్పుకోదగ్గ స్నేహసంబంధాలుండడమే గాక సాంస్కృతిక, వ్యాపార సంబంధాలు, ఒప్పందాలు ఉన్నాయి.

ఇండియాకున్న విదేశ సంబంధాలూ జరుగుతున్న విశేషాలు ఎప్పటికప్పుడు తెలియజేయడానికి దేశ, విదేశ పత్రికా రచయితల కోసం న్యూఢిల్లీలో ప్రతి రోజు సమాచారం అందజేయడం జరుగుతుంది. ఇదే విధంగా విదేశాలలోని మన పౌర సంబంధాధికారులు, పత్రికలకు సమాచారం అందజేసే అధికారులు ఇండియా విధానాలపట్ల విదేశ పాత్రికేయుల కున్న అనుమానాలు తొలగించడంలోను, ముఖ్యమైన విధానాల గురించి సరియైన సమాచారం అందించడంలోను కృషి చేస్తున్నారు.

మన విదేశాంగ ప్రచార విభాగానికి 1961-62 సంవత్సరంలో రూ. 1,06,37,800లు మొత్తం కేటాయించబడింది. దీనిలో సుమారు రూ. 25 లక్షలు న్యూఢిల్లీ ప్రధాన కార్యాలయంలోని ఖర్చుకాగా మొత్తం ప్రపంచ దేశాలలో మన విధానాలు, విదేశాంగ నీతి, చైనా, పాకిస్తానులతో మనకున్న తగాదాలు కశ్మీరాల గురించి చెప్పడానికి కోటి రూపాయలు మాత్రమే ఖర్చు చేస్తున్నామంటే నిజంగా బాధపడవలసిన విషయమే మనకంటె తక్కువ ఆర్థిక స్థోమత కలిగిన పాకిస్తాను కాశ్మీర్ విషయంలోను, ఇతరత్రా ప్రచారం కోసం మనకంటె ఎక్కువ డబ్బు ఖర్చు పెడుతూండడం చేసు, విదేశాలలో పాకిస్తాను ప్రచారం ముందు మన ప్రచారం నిదానంగా ఉండడం చేసు మనం ఎంతో మెలకువతో వ్యవహరించవలసి ఉంది. మంచితనానికి కూడా ప్రచారావసరం ఈ కాలంలో ఉన్నంత ఇదివరకెప్పుడు లేదంటే అతిశయోక్తి కాదేమో.

వివిధ స్థాయిల రాయబార కార్యాలయాలు మనవి విదేశాలలో 120 వరకు ఉన్నాయి. కాని సమాచార కేంద్రాలు 50 మాత్రమే ఉన్నాయి. పోల్చి చూడకోవాలి అటే వివిధ స్థాయిలు: దేశ దౌత్య కార్యాలయాలు 62, వ్యాపార ప్రతినిధి కార్యాలయాలు 103 ఉన్నాయి మన దేశంలో. మిత్రరాజ్య సమితికి సంబంధించిన 38 సంస్థలలోను, ఇతర అంతర్జాతీయ సంస్థలు 72 లోను భారతదేశానికి సభ్యత్వం ఉండంటే మనం మన విశ్వశాంతి, సహకార, సౌభ్రాత్ర ధ్యేయాని కనుగుణంగా ఎలా ఉంటున్నామో తెలుస్తుంది. కాని కేవలం ఇటువంటి సభ్యత్వాలతో తృప్తిపడి ఊరుకోక స్వశక్తితో మన మిలిటరీ, ఆర్థిక బలాన్ని పెంచుకోవలసిన అవసరం నానాటికి పెరుగుతూందన్న విషయం విస్మరించరాదు.

(భారత ప్రభుత్వ విదేశాంగ శాఖ నివేదిక ఆధారంగా)

మితవ్యయంతో భవనాల నిర్మాణం

తగు పద్ధతులను కనిపెట్టడానికి పరిశోధక సంస్థను నెలకొల్పాలని శ్రీ ఖన్నా సూచన

మద్రాసు, జూన్ 17—

చౌకగాను, గట్టిగాను, ఎక్కువ సంఖ్యలోను భవనాలను నిర్మించడంపై ఇతోధిక శ్రద్ధ వహించాలని, తద్వారా భవన నిర్మాణ పరిశ్రమను అభివృద్ధి చేయడానికి కృషి చేయాలని కేంద్రవర్క్స్, గృహ నిర్మాణశాఖ మంత్రి శ్రీ ఎమ్. సి. ఖన్నా నేడిక్కడ ప్రసంగిస్తూ చెప్పారు.

నేడిక్కడ ఏర్పాటైన, అఖిల భారత సంఘానికి శ్రీ ఖన్నా సూచించారు.

భవన నిర్మాణం, సివిల్ ఇంజనీరింగు కాంట్రాక్టర్ల ఆరవ మహాసభకు శ్రీ ఖన్నా ప్రారంభోత్సవం చేసిన సందర్భంలో మాట్లాడుతూ, గత కొలది దశాబ్దాలుగా మన దేశంలో శాస్త్ర సాంకేతిక విజ్ఞానం బాగా అభివృద్ధి చెందినప్పటికి, ఈ అభివృద్ధి ఇంకనూ కొనసాగుతున్నప్పటికి, భవన నిర్మాణంలో మన ప్రాచీన పద్ధతులు ఇంకా పోలేదని, అదేవిధంగా కార్మికుల సంబంధాలు కూడా మెరుగుకాలేదని చెప్పారు.

మితవ్యయంతో, పటిష్ఠంగా నిర్మించే పద్ధతులను అనుసరించిన ఎడల ఈ పరిశ్రమలో సత్ఫలితాలను పొందగలమని, ఆయన తెలియజేశారు.

నిర్మాణ పద్ధతుల పరిశోధనా సంస్థ

భవన నిర్మాణ పరిశ్రమలో పొదుపు వ్యయంతో, పటిష్ఠమైన నిర్మాణ పద్ధతులను కనుగొనే నిమిత్తం, పరిశోధనా సంస్థను నెలకొల్పవలసిందిగా, భవన నిర్మాణ శాఖ మంత్రి శ్రీ ఖన్నా సూచించారు.

భవన నిర్మాణంలో ప్రమాదాలను నివారించడానికి, నిర్మాణ వ్యయాన

ఆంధ్రజ్యోతి

పాడిపంటలు

ఇండియాలో ప్రతి పంట

(గత సోమవారం తరువాయి)

సాధారణంగా ప్రతి సంవత్సరం అదే పొలంలో ప్రత్తినిపైరు చేయకుండా మార్చిడిచేసి మరో పైరును విత్తుతారు. పంజాబ్, పెప్సూ, తూర్పు బికనీరు ప్రాంతం (రాజస్థాన్) ఉత్తర ప్రదేశ్, బీహారు ప్రాంతాలలో నీరు పెట్టిగాని, లేక వర్షాధారమున గాని పండించి నప్పటికీ ప్రత్తి-గోధుమ, ప్రత్తి-జొన్న, ప్రత్తి-గోధుమ-పెద్ద ఆవాలు మొదలగు పైరు మార్చిడి లేక సస్యపరివర్తన పద్ధతుల నవలంబిస్తారు.

ఉత్తర ప్రదేశ్‌లో కొన్ని ప్రాంతాలలో నీరుపెట్టి పండించు ప్రత్తిపైరు తీసి వేయక ముందే బఠానీ, బర్సీము లేక మెంతులు విత్తుతారు. ఆ మరుసటి సంవత్సరం గోధుమను పైరువేస్తారు, ఈ విధంగా ప్రత్తి పైరుకు గోధుమ పైరుకు మధ్యగా మరొక కాయ ధాన్యపు పైరును పెంచుట చాల మెచ్చుకోదగినది. బఠానీ, బెర్సీము, మెంతి పైరుల వలన మరి కొంత ఆదనపు ఆదాయం లభించుటయే గాక, భూసారం వృద్ధి అవుతుంది. ఉత్తర ప్రదేశ్‌నందిపుడు ప్రత్తి పంట తరువాత, గోధుమ పైరుకు ముందు తక్కువ కాలానికే పైరుకు పచ్చ పెసరను విస్తారంగా పండిస్తున్నారు ఇదే పరిస్థితులు గల యితర రాష్ట్రాలలో కూడా యీ పద్ధతి నవలంబించుట మంచిది.

త్వరలో పంటకువచ్చు అమెరికను ప్రత్తి రకములగు పంజాబు పి, 216 యస్., 320 యస్. అను వాటిని పండించిన తరువాత, నీరు పెట్టి అదే భూమిలో గోధుమ దిగ్విజయంగా పండించ వచ్చునని పంజాబునందు జరిపిన పరిశోధనల వలన తెలుస్తున్నది. నిజంగా గోధుమ దిగుబడులెక్కువగా నుండవలెనంటే ఆ పొలానికి పశువుల ఎరువు, అమ్మోనియం సల్ఫేటు ఎరువులను సరిపడు నంత వేయవలసి వుంటుంది. కాని వస్తుతః నీడ భూములందు మాత్రం ఈ విధంగా రెండు పంటలనొకే సంవత్సరంలో పండించరాదు. పంజాబు, పెప్సూ రాష్ట్రాలందు ప్రత్తికి ముందుగా 'బెర్సీము' ను పండించినపుడు, ప్రత్తి పంట దిగుబడి హెచ్చుగా వస్తున్నది. ఈ ప్రాంతములందే గోధుమ-సెనగ—ప్రత్తి పరివర్తన పద్ధతిని పైరులను పండించుటకూడాగలదు.

రాజస్థాను, ఉత్తర ప్రదేశ్, మధ్య భారత్, మధ్యప్రదేశ్, బొంబాయి, భోపాలు హైద్రాబాదు, మద్రాసు రాష్ట్రములందు నల్ల నేలలందు మాత్రం సాధారణంగా 'ప్రత్తి-పునాస-జొన్న పరివర్తన పద్ధతి నవలంబిస్తారు. మైసూరునందు ప్రత్తి తరువాత రాగి పండిస్తారు. మధ్య భారతం, దక్కనులలో కొన్ని ప్రాంతాలందు ప్రత్తి తరువాత పైరు జొన్న, గోధుమ లేక సెనగ పండిస్తారు. ఇలాంటి పరిస్థితులలో పైరు కాలపు (రబి) తృణ ధాన్యపు పైరునకు ముందు, త్వరలో పంటకు పచ్చు పెసరను పండిస్తారు. తేలిక భూములందయితే యీ పరివర్తన పద్ధతిలో పైరు జొన్నకు బదులు సజ్జ (గంటె) లేక నూవు పండిస్తారు. ఎర్ర నేలలందు ప్రత్తి—జొన్న, ప్రత్తి—సజ్జ, ప్రత్తి—వేరుసెనగ, ప్రత్తి—నూవు లేక ప్రత్తి—ఆముదం సర్వ సాధారణంగా ఒక సంవత్సరం విడిచి మరో సంవత్సరం పండిస్తారు. నీరు పెట్టి పండించుట కంటె, వేరుసెనగ తరువాత పండించిన ప్రత్తి పైరుదిగుబడి నూటికి 15నుంచి20 పాళ్లెక్కువగా లభిస్తుంది. ప్రత్తి-తృణ ధాన్యపుపైరుల పరివర్తన పద్ధతి నవలంబించినపుడు చాల నేలలందు సారం తరిగిపోతున్నది. కాబట్టి ఉత్తర ప్రదేశ్‌లోవలె తక్కువ కాలంలో పైరుకువచ్చు పెసర, నేల బఠానీ పైరులను గాని, లేక నల్ల నేలలు, ఎర్ర నేలలందు వలె పరివర్తనంలో వేరుసెనగను గాని సాధ్యమైనంత పరకెక్కువ విస్తీర్ణంలో పండించుట ఉత్తమంగా వుంటుంది.

భారత దేశమందనేక ప్రాంతాలందు, ప్రత్తితో పాటు అనేక యితర పైరులను కలిసి పండించుట ఆచారంగా నున్నది. మధ్య భారత్‌నందు ధారీ జిల్లాలో సారవంతమైన నల్ల భూములందు 'కంబోడియా—అమెరికను' ప్రత్తితో పాటు మొక్క జొన్న కలిపి ప్రతి మేటా పండిస్తారు. వర్షాలు కురియుట ప్రారంభమవగానే జూన్ మూడు లేక నాలుగవ వారంలో విత్తుట ప్రారంభిస్తారు తూకాన్ని బట్టి 2:1 నిష్పత్తిలో ప్రత్తి, మొక్క జొన్న విత్తులు (రెండు పౌనుల ప్రత్తి విత్తనాల కొక పౌను మొక్క జొన్న విత్తులు) కలుపుతారు. ఎకరానికి 24 పౌనుల చొప్పున యీ మిశ్రమ విత్తనాలను గొర్రు సహాయంతో విత్తుతారు. వరుసల మధ్య 14 అంగుళా లుంచుతారు. నెప్టెంబరు మధ్య భాగంలో మొక్క జొన్న కోతకు వస్తుంది. ఆ తరువాత జనవరి మాసం వరకు ప్రత్తి పైరవుతూనే వుంటుంది.

మధ్యభారత్, మధ్య ప్రదేశ్, అస్సాం కొండ ప్రాంతాలలో, ద్వీప కల్ప భారతంలో అనేక ప్రాంతాలలో వర్షాధారంతో పండించు ప్రత్తితో పాటు రకరకాల నిష్పత్తిలో పునస, జొన్న, గోగు, నూవు, బెండ, తదితర కూరగాయలు, పప్పు జాతి పైరుల విత్తనాలను కలిపి చల్లుతారు. వర్షాధారంతో పండించు ప్రత్తి పైరునందు మధ్య మధ్య కొన్ని వరుస లితర పైరులను విత్తుట కూడాకలదు. ప్రతి ఎనిమిది లేక 10 వరుసల ప్రత్తికి ఒకటి, లేక రెండు వరుసల కందిని విత్తుతారు.

బొంబాయి రాష్ట్రంలో బరోడా, సూరతు జిల్లాలలో ఎడమెడంగా విత్తిన ప్రత్తి వరుసల మధ్య ఒకటి రెండు వరుసలు పరి విత్తుతారు. ఇక గుజరాతునందు, కొన్ని వరుసల ప్రత్తి తరువాత ఒకటి రెండు వరుసలు ఆముదం విత్తుతారు. దక్షిణ హైద్రాబాదునందు, ఆంధ్రరాష్ట్రమందలి రాయలసీమ జిల్లాలందు ప్రత్తి పైరునందు కొన్ని వరుసలు చిరుధాన్యపు పైరునుగాని వేరుసెనగనుగాని విత్తుతారు. ప్రతి ఎనిమిది లేక 10 వరుసల గుత్తి వేరుసెనగకు ఒక వరుస అభివృద్ధి చేయబడిన ముంగారి ప్రత్తిని విత్తినపుడు, ప్రత్తిదిగుబడి అనుకొన్నంతగా తగ్గిపోలేదు. ఈ విధంగా రెండు పైరులను ఒక వరుస తరువాత మరొకవరుస చొప్పున పండించినపుడుండొక పైరు దెబ్బతినిపోయినప్పటికీ, రెండవ పైరు చేతికందుతుంది. అంతేగాక నేలకోత చాల వరకు అరికట్టబడుతుంది.

పొలం తయారీ

పంజాబు, పెప్సూ, ఒకనీరు తూర్పు ప్రాంతములు, ఉత్తర ప్రదేశ్‌లోని పడమటి జిల్లాలందు గోధుమ తరువాత ప్రత్తి నెక్కువగా పండించెదరు. ఏప్రిల్‌లో గోధుమ కోసిన తరువాత, నీరుపెట్టి పండించు ప్రత్తి పైరును మేలో విత్తెదరు. అందు చే పైరుకూ పైరుకూ మధ్య విరామ కాలం ఏ మాత్రంలేదు. ఈ కాలంనందే రబీ పైరు కాలపు పైరు నూర్పిడి చేయవలసి యున్నది. తత్కారణంగా నీరు పెట్టి పండించు ప్రత్తి విత్తుటకు ముందు, పొలం హడావిడిగా, అసంతృప్తిగా తయారు చేయవలసి వస్తున్నది. దేశవాళీ నాగలితో ఒకటి రెండు సార్లు దున్ని, వెంటనే నీరు పెట్టి, ప్రత్తి విత్తుతారు. ఈ విధంగా హడావిడిగా దున్ని పైరు విత్తినప్పుడు నేల యందు పదును సరియైన స్థితిలో నుండదు. ఈ లోపాన్ని సరిచేయుటకాతరువాత పైరు పెరుగుదల కాలంలో ఎక్కువ సార్లు సరిగా పైపాటు చేయవలసి వుంటుంది. ఇక వర్షాధారమున మాత్రమే పండించు ప్రత్తి పైరు సాధారణంగా జులై మొదటి వారంలో విత్తుతారు గాని, ఇంకొకసారి ఆ పొలమును దున్నుటకు వీలు పడుతుంది.

రాజస్థాను, మధ్య భారత్, భోపాల్ మధ్యప్రదేశ్, బొంబాయి, హైద్రాబాదులందు గల నల్ల భూములను ప్రతి మూడు లేక నాలుగు సంవత్సరాల కొకసారి లోతుగా దున్నుతారు. తన్మూలంగా కలుపు మొక్కల నరికట్టుటకు వీలు పడుతుంది. ఇక వర్షాధారంతోనే ప్రత్తి పైరు చేస్తున్నప్పుడు, గొర్రు మాత్రమే తోలి పొలమును తయారు చేస్తారు, జూన్, జులై మాసములలో పైరు విత్తిన యెడల వేసవిలో (మార్చి నుంచి మే) పడు చెదురు మదురు జల్లుల తరువాత గాని, లేక వర్షఋతువు ప్రారంభించిన వెంటనే గాని దున్నకం ప్రారంభిస్తారు. సాధారణంగా గొర్రుతో మూడు లేక నాలుగు సార్లు దున్నిన మంచి పదును వస్తుంది. మద్రాసు రాష్ట్రమునందు వర్షాధారమున పండించు ప్రత్తి పైరుకుగాను, ఋతు పవన వర్షములు ప్రారంభం కాగానే పొలము దున్నుట ప్రారంభిస్తారు. సాధారణంగా మంచి పదును వచ్చేటట్టుగా పొలమును మూడు లేక నాలుగు సార్లు దున్నుతారు.

పునాస లేక రబీ కాలపు తృణ ధాన్యపు పైరులను కోసిన తరువాత నల రేవడి నేలలందు తేమ పెల్లగా ఆరిపోయి, బెట్టకాలమునందు నేల మరింత గట్టిపడి, బాగా నెరగొట్టుతుంది. అందుచేత వేసవిలో దున్నుటకుగాని, లేక నేలను గుల్లచేయుటకుగాని వీలుపడదు. తృణ ధాన్యపు పైరులను పండించి కోసిన తరువాత కంటే, వేరుసెనగ పండించి ఆ పంట తీసికొన్న తరువాత ఆ భూస్థితి బాగుగా వుంటుంది. సామాన్యముగా నాగలితో దున్నిగాని లేక గుంటక తోలిగాని వేరుసెనగను తీస్తారు. అందుచేత వేరుసెనగ పంట తీసికున్న తర్వాత నేల గుల్లబారి వుంటుంది, తేలికగా వేసవియందే మరింత గుల్లచేసి, ప్రత్తి విత్తుట కనువుగా పొలమును సిద్ధము చేయవచ్చును. ఇందుమూలంగానే, తృణ ధాన్యపు పైరు తరువాత పండించిన ప్రత్తి పైరుకంటే, వేరుసెనగ పైరు తరువాత పండించిన ప్రత్తి పైరు ఎక్కువ దిగుబడి నిస్తున్నది.

(సశేషం)



ఉదయపూర్‌లోని రాజస్తాన్ వ్యవసాయ కళాశాలలో ఆధునిక క్షీరపరిశ్రమ యంత్రాలు నెలకొల్పుతున్నారు. పాలను శీతలీకరించే యంత్రంలో పాలను గురించిన వివరాలను తీసుకుంటున్న ప్రొఫెసర్ డెల్బర్డ్ బైగ్, ప్రిన్సిపాల్ శ్రీ ఎ. రాథోర్

తొలకరి కాలంలో పొలం పనులు: రైతులకు సూచనలు

తొలకరి వచ్చింది. అనగా ఖరీఫ్ అనబడే పునాస పంటకాలు. ఇది ఆంధ్రప్రదేశ్‌కు చాల ముఖ్యమైనది. మెట్టవరి, దంప వరి, జొన్న, మొక్కజొన్న, సజ్జ, చోడి, పెసర, వేరుసెనగ, ప్రత్తి, ఉల్లి పంట పైర్లు పెట్టబడే తరుణమిదే.

విత్తు ఒకటివేస్తే చెట్టు ఒకటి మొలుసుందా అని సామెత. విత్తనం బలహీనమైతే పంటకూడానాసిగానేవుంటుంది. ఆరోగ్యంగాను తెగుళ్ళు పట్టనివిగానువుండే రకాలను వాడితే పంట సూటికి 15 వంతులు అదనంగా పండుతుంది. ఎంత జాగ్రత్త తీసుకున్నా రైతువద్ద విత్తనం కర్రీ అవుతూనే వుంటుంది. కనుక వ్యవసాయ డిమాన్స్ట్రేటర్ వద్దనుంచి ఫారం విత్తనం తీసుకోవడం మంచిది. విత్తనంద్వారా వచ్చే తెగుళ్ళు కొన్నివున్నాయి. వరికి మొదలు చీకు, జొన్నకు తాటుక తెగులుపంటివి. వరికి 30 పౌనుల విత్తనానికి ఒక బొన్ను ఆగ్రోసాన్ జి. యన్. చొప్పున, జొన్నకు 15 పౌనుల విత్తనానికి ఒక బొన్ను గంధకం చొప్పున కలిపి విత్తితే ఆ తెగుళ్ళను నివారింపవచ్చు.

వరిపైరుకొక ఎరువు

రైతులు చాలాకాలంనుంచి వరిపైరుకు అమోనియం సల్ఫేటు వాడుతున్నారు. కాని ఇప్పుడు దీని సప్లయి సరిగాలేదని తెలుస్తున్నది. ఆ ఇబ్బందివుంటే దానికి బదులు కాల్షియం అమోనియం నైట్రేట్ అను కొత్త ఎరువును ఉపయోగించి అంతే ఏలసాయం పొందవచ్చు. ఈ ఎరువులో 20.5 శాతం నత్రజనివుంది. అందులో సగం నైట్రేట్ రూపంలోను, మిగతా సగం అమోనియం రూపంలోను వుంటుంది. నైట్రేట్ రూపం నల్ల భూమిపైన్లు పెరుగుదలకు తొలిదశలోఉపయోగపడుతుంది. అనగా ఖరీఫ్ అనబడే పునాస పంటకాలు. ఇది ఆంధ్రప్రదేశ్‌కు చాల ముఖ్యమైనది. మెట్టవరి, దంప వరి, జొన్న, మొక్కజొన్న, సజ్జ, చోడి, పెసర, వేరుసెనగ, ప్రత్తి, ఉల్లి పంట పైర్లు పెట్టబడే తరుణమిదే.

అమోనియం సల్ఫేటు అమ్మోనియా రూపంలో వున్నదానిని నేల పీల్చుకుంటుంది. అది వర్షాలకు ఇంకిపోదు. అది తరువాత పైరుకు క్రమేణ అందుతుంది. అప్లగుణం గల నేలలకు ఈ కొత్త ఎరువు మంచిది. ఇది పైరుకు హెచ్చుకాలం నత్రజనిని సప్లయి చేయగలదు.

వేరుసెనగ

వేరుసెనగ పంటకు విస్తీర్ణం ఉత్పత్తి రీత్యా ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో వున్నా పంట దిగుబడి మాత్రం తక్కువే. విత్తుటకు వారం రోజులు ముందుగా కాయ కొట్టి గింజలు తీసి పిలగింజలను, మగ్గిన వాటిని, మదతదేరిన వాటిని తీసి మంచి గుండ్రని గింజలను విత్తనానికి యెంచుకోవాలి. విత్తనాలన్నీ మొలకెత్తుటకు. పైరుకు తెగుళ్ళు పట్టకుండా చేయుటకు ఆగ్రోసాన్ లేక సిరసాన్ మందు పొడిని నాలుగు పౌన్సులను 100 పౌనుల గింజలతో కలిపి పరుసలలో తగుదూరాన విత్తాలి.

వేరుసెనగకు ఎకరానికి 10 పౌనులు చొప్పున వెలిగారం వాడితే పంట దిగుబడి హెచ్చుగా వుంటుంది. మీ పొలంలో కొద్ది మేరకు వెలిగారం వేసి దుచ్చుకు పంట దిగుబడి ఎలావుంటుందో పరీక్షించి చూడండి. వెలిగారం వేయడానికి ఎకరానికి ఆరు రూపాయలు మాత్రమే ఖర్చు. కాని గిట్టుబాటుగా వుంటుంది.

ప్రత్తిపైరు

ఇది మంగారి ప్రత్తి (ఖరీఫ్)విత్తుకాలం. మేలురకపు పంగడిఘనులను చైతన్యంకలిగిన వాటిని చూచి వర్షం కురిసినతర్వాత విత్తాలి. విత్తునపుడు విత్తనాలపై పుండే కుడుపరోమ

[మిగతా 2 వ పేజీలో]

ప్రశ్నలు : ప్రత్యుత్తరాలు

నిర్వహణ : డాక్టర్ గూడూరి వెంకటచలం

చిట్టిప్రోలు కృష్ణమూర్తి,
గామాలపాడు, గుంటూరుజిల్లా.

సూపరు ఫాస్ఫేటు, పొటాషియం సల్ఫేట్ అమ్మోనియం సల్ఫేటు-ఈ మూడున్నూ మిరపతోటకు (మెట్టపంటకు) ఏ సమయంలో, ఏ మోతాదులో ఎలా వేయాలి?

సమాధానం: మెట్టను మిరప పైరు కంతగా రసాయనికపు ఎరువులను వాడరాదు. మిర్చి నాటేముందా పొలంకోగనుక పిల్లిపెసరలాంటి పచ్చి ఆకు పైరును పెంచి చదుద్నినే, ఎకరాకు 100 నుంచి 150 పౌనుల సూపరు ఫాస్ఫేటు దున్నకంలో వేయాల్సివుంటుంది. నాటుటకు రెండు వారం రోజులు ముందుగానే 40 పౌనుల నత్రజని సరఫరాచేసే అమ్మోనియం సల్ఫేటు (అంటే 200 పౌనులు) వేయాల్సి వుంటుంది. పొటాసియం సల్ఫేటు ప్రతియేటా వేయనవసరంలేదు. రెండు మూడేండ్ల కొకసారి ఎకరాకు 100 పౌనుల పొటాషియం సల్ఫేటు వేసిన సరిపోతుంది. మెట్టపైరు కెల్లపుడూ దున్నకంలోనే, పైరునాటేముందే యీ ఎరువులను వేయుట మంచిది.

2. వేరుసెనగపిండి, ఆముదపు పిండి, పొగపిండి, వీటిలోవున్న నత్రజని శాతం ఎంత? ఏ పైరుకేది శ్రేష్ఠం? ముఖ్యంగా మిరపతోటకు ఏది ముఖ్యం?

ఈ మూడున్నూ ఎక్కువగా నత్రజనినే సరఫరా చేస్తాయి కాబట్టి, ఏ పైరుకైననూ, వీటిలో దేనినైనా వేయవచ్చు! మిరపతోటకు ఏదివేసినా ఫరవాలేదు. అయితే నత్రజని శాతాన్నిబట్టి, పౌను నత్రజని ఏ ఎరువునుంచి తక్కువధరకు లభ్యమవుతుందో లెఖ్ఖకట్టి, ఆ ఎరువును వాడుట వుత్తమం. ఉదాహరణకు వేరుసెనగ పిండినుండి లభ్యమయ్యే పౌను నత్రజని ఖరీదు మిగతా వాటికంటే తక్కువగా వుంటే, వేరుసెనగపిండిని వాడి, తక్కువ ఖర్చుతో బయటపడవచ్చును.

		నత్రజని	భాస్వరం	పొటాషు
"ఆముదపుపిండి (పొట్టుతీయనిది)	శాతం	4.5	1.9	0.7
" (పొట్టుతీసింది)	"	6.4	2.6	1.2
వేరుసెనగపిండి	"	8.0	1.4	1.2

మేకా లక్ష్మీనారాయణ
ఘంటశాల పోస్టు,
దివి తాలూకా, కృష్ణాజిల్లా.

ప్రశ్న: మీరు ప్రతివారం "ఆంధ్రజ్యోతి"లో నిచ్చు సమాధానములు రైతులకు చాలా ఉపయోగములుగా నున్నవి. మీరు వీటిని ఒక పుస్తక రూపంలో తయారు చేసిన బాగుండును. మీ వ్యాసములలో కూడిన పుస్తకం ఏదైన వున్న యెడల ఒక ప్రతి పైఅడ్రసుకు పంపగోరుచున్నాను.

సమాధానం: ఆంధ్రజ్యోతిలో మేము వ్రాయు వ్యాసములు, ప్రశ్నలకిచ్చు సమాధానములు రైతుల కుపయోగ పడుతున్నాయని వినుట కెంతో సంతోషంగా వున్నది. ప్రశ్నలు-సమాధానాలు పుస్తక రూపంలో ప్రచురిస్తే ఎంతమంది కొంటారో అనేది మా ప్రశ్న! ఇక "వరి సాగులోని మెదుగులు" వ్యాసములను పుస్తకంగా అతి త్వరలోనే ప్రచురించ దలచాం. ఆ పుస్తకాన్ని ఆంధ్ర రైతాంగం ఆదరిస్తే, మిగతా వ్యాసాలను కూడా అడపా దడపా పుస్తకాల రూపంలో ప్రచురించే ధైర్యం మాకు కలుగుతుంది.

జి. కృష్ణమూర్తి,
పెనుగంచిప్రోలు, కృష్ణాజిల్లా.

ప్రశ్న: కాలువ క్రింద మంచి తువ్వ భూమి వున్నది. దానిలో జియంటి 24 నెంబరు (వచ్చే పంటలో) పెట్టదలచుకున్నాం. ఎకరాకు 25 బస్తాలు పండించాలని వుంది. ఇప్పటికే 20 బస్తాలు పండులోంది. ఇపుడు సరిమళ్ళకో నీటి పెరుగులోంది. ఎకరాకు రెండు బస్తాలు ఆముదపు పిట్టు వేయాలని వుంది, 25 బస్తాలు పండించాలంటే ఏయే ఎరువులు ఏవిధంగా వేయవలెనో వివరంగా తెల్పగలరు.

సమాధానం: నీటి పడదున్నే సమయంలో ఎకరాకు 200 పౌనుల సూపరు, 50 పౌనుల యూరియా వేస్తే మంచిది. ఆముదపు పిండి వేయనక్కరలేదు. ఇక పైరు కుదురు తొడుగుతుందనగా 10 లేక 15 రోజులకు ముందు ఎకరాకు 40 నుంచి 50 పౌనుల అమ్మోనియం సల్ఫేటు వేయుట మంచిది, అంతేగాకుండా గతవారంలో మరొక రైతుకిచ్చిన సమాధానం ప్రకారం నాటు ఎటు చూసినా అరంగుళాలుండేటట్టుగా రెండేసి మొక్కలను నాటండి, మీ పొలంలో వరి అదేపనిగా పెరిగి పడిపోకుండావుంటే కలుపుతీసే సమయంలో మరో 50 పౌనులు అమ్మోనియం సల్ఫేటు వేయండి! అదీగాకుండా పరిపడిని "వరి సాగులోని మెరుగులు"అనే వ్యాసాలలో వివరించినట్టుగా అడపాదడపా ఆరగడుతూ నీరు పెడుతూ వుండాలి. తెల్లకంకి పురుగు నివారణకు గాను 'ఎండ్రిను' మందు నీరు మడిమీదనేగాకుండా పైరుమీదకూడా రెండుసార్లు చల్లించాలి.

ఇలా చేసినపుడు మీ పంట దిగుబడి హెచ్చుతుంది.

రావూరు రామమూర్తి
బుట్టయ్యపేట, బందరు, కృష్ణాజిల్లా

ప్రశ్న: ఈ క్రింది విషయాలకు మాకు వెంటనే వ్యక్తిగతంగా జవాబివ్వండి ప్రార్థన.

మాకు 50 ఎకరాలున్నది. ఎర్రబంకనేల, ఇసుకగరువునేల కలదు, చెరువులున్నవి, చెరువులు నిండిన వెనుక ఆగసులో గాని వ్యవసాయానికి నీరు అందుట లేదు.

(1) ఆందువలన ఆగస్టు 15 లోగా అత్యీ తక్కువకాలపు మెరకపైరులు.

(2) ఆగస్టు 15 నుంచి నవంబరు 15 వరకుగాని, నవంబరు చివరవరకుగాని అత్యీ ధాన్యం పైరు.

(3) ఆ తర్వాత అత్యీ తక్కువకాలపు మెరక పైరు, వాటి వివరాలు వ్రాయుండగోర్తాను.

సమాధానం: పత్రికద్వారానే సమాధానాలిచ్చుటకే మేంనిశ్చయించాం వ్యక్తిగతంగా సమాధానాలు ప్రతి ఒక్కరికీ అందజేయుట మాకసాధ్యమైన పని. ఒకరికి కావిధంగా యిస్తే, మరొకరికికూడా యివ్వాలి. కాబట్టి మీరడిగినట్టుగా మీకు తిన్నగా సమాధానం పంపింపలేక పోయినందుకు మన్నించాలి.

1. మీకున్న రెండు రకాల నేలలోనూ ఆగస్టు 15 లోపల నూవు చక్కగా పైరు చేయవచ్చు. బంక యిసుక నేలలో అయితే పిల్లిపెసరకూడా పైరు చేయవచ్చును. ఇసుక గడుపులో అలసంద పెంచవచ్చును.

2. జి. యి. బి. 24 (కిచిలీసాంబా) వరిధాన్యం నిషేపంగా పండించవచ్చును. ఎంత ఆలస్యంగా నాటినప్పటికి డిసెంబరు మొదటి వారంలో కోతకు వస్తుంది. అంతకంటే బాగా ముందుగా కోతకు రావాలంటే సామర్లకోట. 16. (కాశీషిచిడి) వరికాన్ని పండింప వచ్చు. అలాగే సామర్లకోట 19 రకం కూడా పైరు చేయవచ్చు.

3. వరి కోసినతర్వాత జనుము, జీలుగ, ఉలవ, అలసంద మొదలగు పైరులను పైరు చేయవచ్చు; ఒకటి రెండుసార్లు పెట్టుట కవసరమైన నీటి వసరువుంటే వేరుసెనగ పండింపవచ్చు. అలాగే గుడివాడ తాలూకాలో వలె ప్రత్తి పండించవచ్చు, అవాలను కూడా పైరు చేయవచ్చు.

4. మీకు ఏవివరణం కావలసినా మీ వ్యవసాయ డిమాన్స్ట్రేటరుగారి ఆఫీసులో సంప్రతించండి.

రంగావఝుల లక్ష్మీకాంతశర్మ,
విజయవాడ, కృష్ణాజిల్లా.

ప్రశ్న! మా పెరటిలో నల్ల ద్రాక్ష మొక్క వేసి పెంచుచున్నాము. ఫలూరు ఒక సంవత్సరం అయినది. రెండు నెలల క్రింద గుత్తులు వేసినది, వంద్లు విపులంగా రావడం లేదు. అవి పెద్దవగుటలేదు. వంద్లు విరివిగా వచ్చుటకు ఏమి చేయవలయనో తెలుప గోర్తాను.

సమాధానం: ద్రాక్ష పెంపకం గురించి ఇది వరకనేకసార్లు యీ 'ప్రశ్నలు, సమాధానాల' క్రింద విపులంగా వ్రాసివున్నాం. మీరు దయచేసి ఒకసారి అట్టి పాత సంచికలను పరిశీలించండి, మొదటి సంవత్సరంలో పూత పట్టినా ఆ కాపు తీసుకోరాదు. అసలు మూడు సంవత్సరాల వరకూ ద్రాక్ష కాపు పట్టనీయరాదు. పూగుత్తులు రాగానే (మొదటి రెండు కాపులు) వాటిని కత్తిరించి వేయాలి. ప్రతి సంవత్సరం మొక్కను రెండుసార్లు కత్తిరింపు చేయాలి, ద్రాక్ష కొమ్మల కత్తిరింపు అనుభవమున్నవారు చేయాలి. మీరు విజయవాడ వ్యవసాయ డిమాన్స్ట్రేటరుగారితో సంప్రతించి, ద్రాక్ష తీగెలను కత్తిరించగల అనుభవమున్న మేస్త్రీ లేక ఫీల్డ్‌మన్ సహాయం పొందండి!

జె. పార్థసారథి,
హన్మకొండ, వరంగల్లు జిల్లా.

ప్రశ్న: ఎల్లగులాబిని వేళ్ళతోనే తెచ్చి పెట్టి మూడు నెలలయినది. ఇంతవరకు చిన్న చిగురుతప్ప అది పెరగడంలేదు గొయ్యి బాగాతీసి, మంచి పెంట పగయిరా వేసితిమి. మొక్క పెరగపోవడానికి కారణం తెలియుటలేదు ఈ గులాబీమొక్క తక్కగా పెరిగివచ్చే ఉపాయం చెప్పండి.

సమాధానం: మరీ ముదురు మొక్క అయిన పక్షంలో, పెద్ద వేళ్ళతెగి, మొక్క నిలదొక్కుకొనుట కష్టమవుతుంది. అదీగాక వర్షాకాలంలో నాటితే మంచిది గాని, ఫిబ్రవరి మాసంలో నాటితే పగటిపూట ఎండలకు మొక్కదెబ్బ తింటుంది. అందుచేత దానికి నీడ కలుగజేయండి: మొక్కలో లోపం వున్నదని తలిస్తే మంచి అంటును ఈ వర్షాకాలంలో నాటండి! మొక్క వేళ్ళ నేమైనా కొట్టివేసే పురుగులున్నా మేమో పరిశీలించండి! లేదా పుట్టిన చిగుళ్ళను పుట్టినట్టుగా నాశనంచేసే పురుగు లేమైనా వున్నా మేమో పరిశీలించండి!

ప్రశ్న 2. నల్లద్రాక్ష కాయలు మూడు నెలలక్రింద కాసినవి. మొత్తపడి మురుకులు పడినలుపు కాకుండా, ఎండి రాలుతున్నాయి. నివారణ మార్గం తెలుపగోర్తాను.

సమాధానం: ఎండలెక్కువగా వుండుట

(మిగతా 2 వ పేజీలో)

కుష్ఠువుల డాక్టర్‌గారి రాక!

మా డాక్టరుగారగు వైద్యశ్రీ
గ్రంధే రఘురామ గుప్తగారు
ఈ క్రింద వివరింపబడిన ప్రకారము పర్యటించెదరు

కడప, చిత్తూరు, తిరుపతి, నెల్లూరు, విజయవాడ, ఏలూరు, రాజమండ్రి, విశాఖపట్టణం, బరంపురం, తుని, వరంగల్, హైదరాబాద్, అనంతపురం పట్టణముల రాక!!!

19-6-62 మంగళవారము
రూమ్ నెం. 7, మోహన్‌లాడ్జి,
(బస్ స్టాండులో) చిత్తూరు.

20-6-62 బుధవారము
డా॥ ఆర్. గోపీనాథ్‌గారి యింటిలో.
28, గంగూండ్రమంటపం వీధి,
(మార్కెట్ ఎదురుగ) తిరుపతి

22-6-62 శుక్రవారం;
23-6-62 శనివారము
రూమ్ నెం. 21,
గోకుల బృందావన్ హోటల్, నెల్లూరు.

25-6-62 సోమవారము;
26-6-62 మంగళవారము
రూమ్ నెం. 8, మోడరన్ హిందూ హోటల్, (విశ్రాంతి భవనం) పార్కురోడ్, విజయవాడ.

27-6-62 బుధవారము
రూమ్ నెం. 2, వసంతమహాల్ బ్రాంచి, (పెద్దపంతెన ఎదురుగా) ఏలూరు.

29-6-62 శుక్రవారము; 30-6-62 శనివారము
హనుమాన్ టాకీస్, రాజమండ్రి.

2-7-62 సోమవారము
"రాజా క్వార్టర్స్" అల్లిపురం జక్షన్, వాల్తేర్ R.S.

4-7-62 బుధవారము
జి. వి. వి. శెట్టిగారి సత్రం, రైల్వే స్టేషన్ సమీపములో, బరంపురం.

6-7-62 శుక్రవారం
సమయమంతుల సోమరాజుగారి సత్రం, తుని.

8-7-62 ఆదివారము
రూమ్ నెం. 5, యూనిటీ లాడ్జింగ్, హనుమకొండ (వరంగల్).

10-7-62 మంగళవారం; 11-7-62 బుధవారం
రూమ్ నెం. 17, శంకర్‌షేర్ హోటల్, అఫ్జల్‌గంజ్,
(గౌలిగూడ చమన్ దగ్గర) హైదరాబాద్.

14-7-62 శనివారం
శాంతినివాస్ రిఫ్రెషింగ్ రూమ్స్ (విదుర లిడింగ్స్), అనంతపురం.

కుష్ఠు, బొల్లి, మేహమచ్చలు, మేహ పొడలు, మేహ గ్రంధులు, నపుంసకత్వము, పక్షవాయువు, బోదలు, పిచ్చి, మూర్ఛ, హిస్టీరియా, ఉబ్బసము, టి. బి., డయాబెటిస్ (చక్కెర వ్యాధి), సుఖవ్యాధులు, క్యాన్సర్, సమస్త మొండి వ్యాధులకు సలహాలు, ఔషధములు, ఇవ్వబడును. కేటలాగులు కోరికపై ఉచితముగ పంపబడును.

డాక్టరుగారితో సంప్రదించుటకు రుసుము రు. 5-00

పాతరోగులకు సలహా ఉచితము

గమనిక: డాక్టరుగారివద్ద ఔషధములు లభించును. ఔషధములు తీసికొనగోరువారు డాక్టరుగారికి పూర్తి మొత్తము చెల్లించి తీసికొనవచ్చును. ఔషధమునకు ఆర్డరిచ్చువారు డాక్టరుగారికి కనీసము రూ. 20-00 లు అడ్వాన్సుగా చెల్లించిన, మిగతా పైకమునకు ఔషధములు కంపెనీ నుండి వి.పి గా పంపబడును.

ఫోన్ నెం: 22.
టెలిగ్రామ్స్: 'లెప్సిన్'.
మార్కాపురం,
కర్నూలు జిల్లా.

ఇట్లు,
మేనేజరు,
అమరజ్యోతి ప్రొడక్ట్స్,
పి. బి. నెం. 26.

"నిరాయుధీకరణకు ఇండియా మార్గదర్శకత్వం వహించాలి"

ఢిల్లీ సదస్సులో రాజేన్‌బాబు సూచన

సర్వమానవ సౌభ్రాతృత్వ దృష్టి పునర్వికాసానికి కృషి జరగాలని రాధాకృష్ణన్ ఉద్ఘాటన

న్యూఢిల్లీ, జూన్ 16—

సంపూర్ణ నిరాయుధీకరణకు అవరోధంగా వున్న పరస్పర భయాందోళనల విషవలయాన్ని ఛేదించడానికి ఇండియా తనకు తానుగా ఆయుధ విసర్జనచేసి మార్గదర్శకత్వం వహించాలని నేడిక్కడ అణ్వస్త్ర వ్యతిరేక సదస్సును ప్రారంభిస్తూ డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ సూచించారు.

రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ ఈ సదస్సులో ప్రసంగిస్తూ సర్వమానవ సౌభ్రాతృత్వం లక్ష్యం వైపునకు పురోగమించవలసిందిగా యావత్ ప్రపంచాన్ని ఉద్బోధించాలని విజ్ఞప్తి చేశారు.

మహాత్మా గాంధి నాయకత్వం కింద అహింసాయుత మార్గాలద్వారా స్వరాజ్యాన్ని సంపాదించుకొన్న ఘనత ఇండియాకు దక్కిందని డాక్టర్ ప్రసాద్ అన్నారు.

నిరాయుధీకరణకై ఇండియా చేస్తున్న విజ్ఞప్తికి విలువ వుండవలెనంటే తనకు తానుగా ఆయుధాలను విసర్జించవలెనని ఆయన అన్నారు.

అటం బాంబుకు విరుగుడు ఉన్నతమైన అహింసా విధానమని డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ ఉద్ఘాటించారు.

మానవాళిని ఆవరించిన భయాందోళనల విష వలయాన్ని ఛేదించడానికి అన్నిదేశాలు బల ప్రయోగాన్ని విడనాడడమే ప్రధాన మార్గమని ఆయన అన్నారు.

అది సాధ్యం కాకపోతే ఏదైనా ఒక దేశం సాహసించి తనంతట తానుగా ఆయుధ విసర్జన చేయవలెనని ఆయన సూచించారు, ఆ దేశం మానవాళి సంక్షేమానికి గణనీయమైన సేవ చేసిన దేశంగా చరిత్రలో కీర్తి పొందగలదని ఆయన అన్నారు. ప్రపంచం ఆ దేశాన్ని దురాక్రమణకు బలి కానీయదులని కూడా మాజీ రాష్ట్రపతి చెప్పారు.

ఆయన ఇంకా ఇలాఅన్నారు:

"దీన్ని ఒకేసారి సాధించ లేము. నిరాయుధీకరణ సాధించడానికి కొంతకాలం పడుతుంది. నడుస్తున్న రైలునుంచి ఎవరూ క్రిందికి దుముకలేరు. పరిస్థితులు అనుకూలించాలి.

శాంతి సంస్థ స్వచ్ఛమైనఅహింసా విధానాన్ని అవలంబించాలి. నిరాయుధీకరణ విషయమై ఈ సంస్థ ఖచ్చితమైన వైఖరిని అవలంబించాలి కాని అనుమానాస్పదంగా వ్యవహరించరాదు.

"శాంతి సాధన కోసం కూడా సాయుధ బలలాను ఒక మార్గంగా వినియోగించరాదు.

"గాంధీజీ సూచించిన అహింసా మార్గం నేడు ప్రపంచం అనుసరిస్తున్న మార్గాలవల్ల కలిగిన ఫలితంకంటె కఠినమైనది కాదు. ప్రస్తుత తరానికేగాక, భావితరాల వారికి కూడా లాభదాయకంగావుండే విధంగా కొత్త మార్గాన్ని రూపొందించడానికి దూరదృష్టి, ఆత్మ విశ్వాసం, దృఢనిశ్చయం అవసరం."

అణ్వస్త్రాల విధ్వంసక శక్తిని గురించి ప్రస్తావిస్తూ డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ ఇలా అన్నారు:

వివేక వంతుడైన మానవుడు ప్రపంచ విధ్వంసాన్ని నిలిపివేయ వలెనని మాత్రమే గాక తన విధానాన్ని పూర్తిగా మళ్ళించాలి.

"అణ్వస్త్ర ప్రేలళ్ళ ఫలితాలను అణ్వస్త్ర రాజ్యాలేకాక తటస్థ రాజ్యాలుకూడా అనుభవించ వలసివుంటుంది.

అణ్వస్త్ర పోటీని అరికట్టలేకపోతే ఈ క్రింది మూడు ఫలితాలు కలుగవచ్చు.

1. ప్రాక్పశ్చిమ రాజ్యాలమధ్య అణుయుద్ధానికి దారి తీయవచ్చు. దాని ఫలితంగా ప్రపంచ మానవాళి పూర్తిగా తుడిచి పెట్టుకుపోయి, నాగరికత నశించి ప్రపంచమంతా అణుధూళి వ్యాపిస్తుంది.

2. లేదా బెర్లిన్‌వాల్ సూచించినట్లు గ్రహాలవైపు రాకెట్లు ప్రయోగించడంవల్ల వాటి పరిస్థితి తారుమారుకావచ్చు.

3. అణ్వస్త్ర పోటీ ధానికి సంబంధించిన దేశాలలో ఆర్థిక సంక్షోభానికి దారితీయవచ్చు.

"ప్రపంచ ప్రజలు కమ్యూనిజం ప్రభావానికి తల ఒగ్గుతారా లేదా అనే విషయమై రెండు శక్తికూటాల మధ్య పోటీ ఉంది అణ్వస్త్రాలు ఒక జీవన విధానంపై విజయం సాధించలేవు.

"నిరాయుధీకరణ మహా సభలు అంతం కాకుండా చర్చలు జరుపుతున్నవి కాని యుద్ధాన్ని నిషేధించడానికి సిద్ధంగా లేవు. నిరాయుధీకరణ సభలలో శాంతినిగురించి, ప్రసంగిస్తున్నారు. కానిహృదయ పరివర్తన పరస్పర విశ్వాసం ఉన్నప్పుడు మాత్రమే సత్ఫలితాలు కలుగుతాయి.

"మానవాళి మనుగడకు ప్రమాదాన్ని తొలగించడానికి ప్రాథమిక చర్యగా అణ్వస్త్ర పరీక్షల నిషేధానికి కృషి చేయాలి"

మూడురోజులపాటుజరగనున్న ఈఅణ్వస్త్ర వ్యతిరేక సదస్సును గాంధీ శాంతి సంస్థ ఏర్పాటుచేసింది

రాధాకృష్ణన్ ప్రసంగం

రాష్ట్రపతి రాధాకృష్ణన్ ఈ సదస్సులో ప్రసంగిస్తూ అణ్వస్త్ర ప్రమాదం బారినుంచి ప్రపంచానికి రక్షణ కలగవలెనంటె అంతర్జాతీయ సంబంధాల నిర్వహణ తీరులో విప్లవాత్మకమైన మార్పు రావాలన్నారు.

ప్రపంచంలోని అన్నిదేశాలు ఐక్యరాజ్యసమితి ఏర్పరించి శాంతిసూత్రాలను పాటించాలి అయన ఉద్ఘాటించారు.

ఏ దేశానికి ఆ దేశం విడిగా వుండాలన్న కాలం పాతబడి పోతున్నదని, మొత్తం ప్రపంచమంతా ఒకే జాతి అన్న దృష్టితో వ్యవహరించవలసిన సమయం ఆసన్నమైనదని ఆయన చెబుతూ దేశ విద్రోహకర శక్తులను, సమాజ విద్రోహకర శక్తులను అణచివేయడానికై మనకు ఒక జాతీయ రక్షణ దళం వున్నప్పటికీ అంతర్జాతీయ కట్టాన్ని ఉల్లంఘించే శక్తులతో వ్యవహరించడానికై ప్రపంచ సంస్థకు ఒక పోలీసు దళం వుండాలని ఆయన అన్నారు.

అణ్వాయుధాల పోటీ పెరుగుతున్న ఈ పరిస్థితులలో అంతర్జాతీయ వివాదాల పరిష్కారానికి యుద్ధం ఒక సాధనంకాకుండా చూడాలని రాధాకృష్ణన్ అన్నారు.

అణ్వస్త్ర పరీక్షలను గురించి రాష్ట్రపతి ప్రసంగిస్తూ వాటివల్ల ఇప్పుడు మాత్రమేగాక మున్ముందు కూడా దుష్పరిణామా లేర్పడగల వన్నారు.

సంపూర్ణ నిరాయుధీకరణ ఒక్కటే భావితరాల వారికి భద్రతను చేకూర్చ గలదని ఆయన ఉద్ఘాటించారు.

అణ్వస్త్ర పరీక్ష నిషేధం సమస్య

సమితిలో ఇండియా ప్రతిపాదించాలని శ్రీ రాజగోపాలాచారి సూచన

న్యూఢిల్లీ, జూన్ 16—

అణ్వస్త్ర పరీక్షల నిషేధ సమస్యను ఇండియా ఐక్యరాజ్యసమితిలో లేవదీయాలని శ్రీ రాజగోపాలాచారి నిన్న ఇక్కడ సూచించారు.

అణ్వస్త్ర వ్యతిరేక సదస్సులో ఆయన కర్తవ్యమైనప్పటికీ, మనం అంతటితో ఆగకూడదని ఆయన చెప్పారు.

భారత ప్రజల శ్రేయస్సు దృష్ట్యాను ఇరుగుపొరుగు రాజ్యాల సంక్షేమ దృష్ట్యానూ ఇండియా ఈ సమస్యను సమితిలో లేవదీయాలని ఆయన పేర్కొన్నారు.

ఈ సందర్భంలో సమితి ఒక నిర్ణయం చేయాలని ఇండియా ఒత్తిడి పెట్టాలని, ఆ నిర్ణయాన్ని ఉల్లంఘించిన రాజ్యాన్ని సమితినుంచి బహిష్కరించాలని రాజాజీ సూచించారు.

అలా బహిష్కరించడం వల్ల కొన్ని ముఖ్యమైన రాజ్యాలు సమితినుంచి వైదొలగవలసి రావచ్చునని, అందువల్ల సమితి రద్దుకావలసిన పరిస్థితి ఏర్పడవచ్చునని, అయినప్పటికి, సమితి తాను చేయవలసింది చేయలేక పోయినపుడు అది రద్దుకావడమే సముచితమని ఆయన స్పష్టం చేశారు.

అశేషమానవాళిని కలవర పెడుతున్న సమస్యను గురించి చర్చించే నిమిత్తం ఇక్కడ సమావేశమైనామని అంటూ రాజాజీ ఇంకా ఇలా అన్నారు:

"ఈ సమస్యా పరిష్కారానికి మన ప్రభుత్వం జెనీవాలో తన ప్రతినిధులద్వారా కృషి చేస్తున్నది. కాని, తగినంత ఫలితం కనిపించలేదు. లార్డ్ రస్సెల్ సూచించిన రీతిగా ఈ విషయంలో మన ప్రభుత్వం దృఢవైఖరిని అవలంబించాలని నావుద్దేశ్యం. ఇప్పటికే ఈ విషయంలో కాలహరణం జరిగింది, సమయం మించి పోయిందేమోనని కూడా నావుద్దేశ్యం. అయినప్పటికీ, మిత్రుల ఒత్తిడి వల్ల ఇక్కడికి వచ్చాను."

రేడియో యాక్టివ్ ధూళివల్ల జరిగే ప్రమాదాన్ని చాలామంది గుర్తించినట్లు కనిపించిందని రాజాజీ అన్నారు.

అణ్వస్త్ర పరీక్షల వల్ల ఏర్పడే ప్రమాదాన్ని గురించి శాస్త్రజ్ఞులు, తదితరులు ఎంత హెచ్చరించినా అవి జరుగుతూనే వున్నవని ఆయన విమర్శించారు.

పీట్ అడ్మిరల్ విలియం లీహీ వ్రాసిన "ఐ వజ్ దేర్" అనే గ్రంథంలోని కొన్ని భాగాలను రాజాజీ ఉల్లేఖించారు.

అడ్మిరల్ లీహీ గత యుద్ధకాలంలో అమెరికా చీఫ్ ఆఫ్ స్టాఫ్‌గా వున్నారు.

ఆయన తన గ్రంథంలో ఇలా వ్రాశారు:

"హిరోషిమా, నాగసాకీలలో భయంకరమైన ఈ ఆయుధాన్ని (అటంబాంబును) వుపయోగించవలసిన అవసరంలేదని నా అభిప్రాయం. అప్పటికే జపానువారు ఓటమి పొంది, లొంగిపోవడానికి సిద్ధంగా వున్నారు. ఈ బాంబుకోసం చాలా డబ్బు ఖర్చు పెట్టినందున దాన్ని ఏదో విధంగా ప్రయోగించి చూడాలని శాస్త్రజ్ఞులు కోరినట్టు వున్నారు"

జపానుపై అటంబాంబుల ప్రయోగానికి బాధ్యుడైన అప్పటి ప్రెసిడెంట్ ట్రూమన్ ఇటీవలకూడా తన చర్యను సమర్థించుకున్నందున తాను ఈ గ్రంథాన్ని ఉల్లేఖించవలసి వచ్చిందని రాజాజీ చెప్పారు.

శ్రీ దివాకర్ ప్రసంగం

అంతర్జాతీయ వివాదాల పరిష్కారానికి హింసను, యుద్ధాన్ని వినియోగించే వుద్దేశ్యానికి స్వస్తి చెప్పాలని గాంధి శాంతి సంస్థ అధ్యక్షుడు శ్రీ ఆర్. ఆర్. దివాకర్ అన్నారు.

అణ్వస్త్ర పరీక్షలను ఆపివేయడమే తక్షణ కర్తవ్యమని ఆయన అన్నారు.

అంతర్జాతీయ వివాదాల పరిష్కారానికి యుద్ధాన్ని, హింసను వినియోగించే ఆలోచనకు మనం స్వస్తి చెప్పించాలని ఆయన అన్నారు.

కేవలం అణ్వస్త్ర యుద్ధాలను ఆపివేసినా ఇతర యుద్ధాలు జరిగితే ప్రయోజనంలేదని ఆయన స్పష్టం చేశారు.

నేడు మానవుడు మొత్తం ప్రపంచాన్ని దృష్టిలో పెట్టుకొని ఆలోచిస్తున్నాడని, ఇది శుభసూచన అని ఆయన అన్నారు.

యుద్ధాలు హింస ఏ సమస్యను ఎన్నడు పరిష్కరించ లేదని, పరిష్కరించ లేవని ఆయన అన్నారు.

శ్రీ సంజీవయ్య

ఈ నెల 19 వ తేదీన కర్నూలు ఆగమనం

కర్నూలు, జూన్ 16—అఖిల భారత కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవయ్య ఈ నెల 19 వ తేదీన ఇక్కడకు రానున్న సందర్భంలో జిల్లా కాంగ్రెసు సంఘం, తదితర సంఘ సేవా సంస్థలు ఆయనకు ఘనమైన స్వాగతం ఇవ్వడానికి నిర్ణయించాయి.

రైల్వే స్టేషన్ నుంచి కర్నూలు ప్రధాన వీధులగుండా ఊరేగింపుతో సంజీవయ్యను జిల్లా కాంగ్రెస్ కార్యాలయానికి తీసుకొని వెడతారు ఆయన అదే రోజున ఒక బహిరంగసభలో ప్రసంగిస్తారు. 19, 20 తేదీలలో అనేక సంస్థలు శ్రీ సంజీవయ్యను సన్మానించ నున్నవి.

ఆయన ఈ నెల 20 వ తేదీన శ్రీశైలం వెళ్లేముందు జిల్లా కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తారు.

జూన్ 22 వ తేదీన ఆయన కోడుమూరు వెడతారు. ఎమ్మిగనూరు, కోడుమూరులలో బహిరంగ సభలలో సంజీవయ్య మాట్లాడతారు.

విజయవాడలో 11 వ తేదీన మాంటిస్సోరీ స్కూల్ నూతన భవనాలకు ప్రారంభోత్సవం చేస్తున్న ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి

లైబ్రరీకి ప్రారంభోత్సవం చేస్తున్న మంత్రి శ్రీ ఎమ్. ఆర్. అప్పారావు

పాకిస్తాన్‌కు నాగ విద్రోహుల పలాయనం

ఇటుపై సాధ్యంకాదని ప్రధాని నెహ్రూ ఉద్ఘాటన

న్యూఢిల్లీ, జూన్ 16—పాకిస్తాన్‌కు మళ్ళీ ఎవరైనా నాగ విద్రోహులు పారిపోయే అవకాశం ఇప్పుడు లేదని ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ నేడు రాజ్యసభలో తెలియజేశారు.

నాగ ప్రాంతంలో వారు తమ ప్రజల అభిమానాన్ని కోల్పోతున్నందున, వారిపైన సైనికుల ఒత్తిడి ఎక్కువైనందున కొంతమంది నాగవిద్రోహులు పాకిస్తాన్ పారిపోవడానికి కారణాలు కావచ్చునని ఆయన పేర్కొన్నారు.

కొన్ని ప్రశ్నలకు ఆయన సమాధానమిస్తూ, పాకిస్తాన్‌లో ఫిజో కార్యకలాపాలపై కరాచీకి ఇండియా నిరసన తెలియజేయలేదని, అవిధంగా చేయడం సముజసం కాదన్న వుద్దేశమే దీనికి కారణమని తెలియజేశారు.

శ్రీ ఎ. ఎమ్. తరిక్ ప్రశ్నకు ప్రధానమంత్రి సమాధానమిస్తూ, పాకిస్తాన్‌లో ఫిజో విమానంలో తిరిగాడని, కాని అది ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ విమానం ఆవునో కాదో తాను చెప్పజాలనని అన్నారు.

అంతకు పూర్వం నవాబ్‌సింగ్ చౌహాన్ అడిగిన ప్రధాన ప్రశ్నకు నిదేశవ్యవహారాల ఉపమంత్రి శ్రీ దినేష్‌సింగ్ సమాధానమిస్తూ, పాకిస్తాన్ ఆయుధాల రూపంలో నాగ విద్రోహులకు సహాయం చేస్తున్నట్టు ప్రభుత్వానికి ఎట్టి సమాచారం లేదని తెలియజేశారు.

న్యూఢిల్లీ, జూన్ 16— హైదరాబాద్-బందరు రోడ్డులో 1960 లో కొట్టుకుపోయిన వంతెన పునర్నిర్మాణం పూర్తి అయినదని, త్వరలోనే బండ్ల రాకపోకలకు తెరుస్తారని మంత్రి రాజబహదూర్ నేడు లోకసభలో చెప్పారు.

నాటకాల ద్వారా మద్యనిషేధ ప్రచారం

నాటక కళాపరిషత్తు సన్మాన సభలో మంత్రి ఎం. ఆర్. అప్పారావుగారి సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) గుడివాడ, జూన్ 17—

మద్యనిషేధం ఆవశ్యకతను గురించి నాటకాల ద్వారా ప్రజలలో ప్రబోధం చేస్తే ప్రయోజనం కలుగుతుందని అందరూ ప్రయత్నించాలని మంత్రి ఎమ్. ఆర్. అప్పారావుగారు విజ్ఞప్తి చేశారు.

గుడివాడ శ్రీ వెంకటేశ్వర కళామందిరంలో మంత్రి శ్రీ మేకా రంగయప్పారావుగారికి ఆంధ్రనాటక కళాపరిషత్తువారు సన్మానం చేశారు.

సభకు పరిషత్ ఉపాధ్యక్షులు శ్రీ కాటా వెంకట్రామయ్యగారు అధ్యక్షత వహించారు. శ్రీ సి. ఆర్. దాసు పండేమాతరం గేయారాధనతో సభ ప్రారంభమైనది.

పరిషత్ కార్యవర్గ సభ్యురాలైన శ్రీమతి పూర్ణిమాదేవి హాజరుచేస్తూ సుమారు 20 సంవత్సరాలనుంచి శ్రీ అప్పారావుగారి అధ్యక్షతక్రింద పరిషత్తు దినదినాభివృద్ధి చెందుతూ అనేక నాటకసంస్థలను, నటీనటులను, రచయితలను తయారు చేసి, వారి పురోభివృద్ధికి చాలా కృషిచేసిందని, ఈ పరిషత్తు వల్లనే సంగీత నాటక అకాడమీ లాంటివి ఏర్పడినవని అంటూ కార్యదీక్షపరులైన అప్పారావుగారు మంత్రి అయినందుకు తన సంతోషాన్ని వెలిబుచ్చినారు. సంగీత నాటక అకాడమీవారు వృద్ధ నటీమణులకు జీవన భృతిని యేర్పాటు చేయవలసినదిగా ఆమె అభ్యర్థించారు.

శ్రీ పసల సూర్యచంద్రరావు మాట్లాడుతూ శ్రీ రంగయ్యప్పారావుగారు 20 సంవత్సరాలనుంచి పరిషత్తుకు చేసిన-సేవను కొనియాడుతూ, ఇలాంటి సహృదయులు కార్యదీక్షపరులు, విద్యావంతులు అయిన అప్పారావుగారిని యీ నాటికైనా గుర్తించి, మంత్రిపదవిని చేకూర్చిన శ్రీ నీలం సంజీవరెడ్డి గారికి ఆంధ్ర కళా పరిషత్తు తరపున కృతజ్ఞతాదాలు సమర్పించారు. ఆంధ్రప్రభుత్వ లలితకళలకు ప్రత్యేక శాఖను యేర్పాటు చేసి ఆశాఖను శ్రీ అప్పారావుగారికి అప్పగించాలన్నారు.

తరువాత ప్రముఖ నటులు శ్రీ అంద్దకి శ్రీరామమూర్తి మాట్లాడుతూ శ్రీ రంగయ్యప్పారావు మంత్రి అయినందుకు తమ హర్షం వెలిబుచ్చారు. వారు కళాపరిషత్‌కు చేసిన సేవను కొనియాడారు.

శ్రీ రంగయ్యప్పారావుగారు తమకు జరిగిన ఈ సన్మానికి పరిషత్తువారికి కృతజ్ఞతను తెలియపరుస్తూ ఇలా అన్నారు

నేను ఈ పరిషత్‌కు అధ్యక్షుడైనందున ఈ సన్మానానికి మొదట నేను అంగీకరించ లేదు. తదువరి మిత్రుల వొత్తిడి మూలంగా ఇప్పుడు దీనికి సమ్మతించాను.

ఇప్పుడు మనకు సమస్య నాటకాలు చాలాఅవసరం. వాటివల్లసమాజంలో తప్పక మార్పు వస్తుంది. మద్యనిషేధాన్ని గురించి కూడా నాటకాల ద్వారా ప్రచారంచేస్తే చాలా మేలు కలుగుతుంది. మద్యనిషేధం సఫలం కాదంటూ, నా మిత్రులు నన్ను నిరుత్సాహపరుస్తున్నారు. భయపడి పారిపోతే, ఏ సమస్యా పరిష్కారంకాదు. చట్టాల మూలంగా మార్పురాదని, మనలో మార్పు రావలెనని అందుకు ప్రచార నాటకాలు చాగా వినియోగపడుతాయని నా అభిప్రాయం అందుకు పరిషత్ వారి సహకారం చాలా అవసరం అన్నారు.

శ్రీ శ్రీపాద పట్టాభి అభినందనంతో సభ ముగిసింది.

సభానంతరం చిరంజీవి కాత్యాయనిచే భరతనాట్య ప్రదర్శనం జరిగింది.

మంత్రికి యీ క్రింది సంస్థలు సన్మాన పత్రాలను సమర్పించినవి. కళాసమితి శ్రీరామ విలాస సభ, చాంబర్ ఆఫ్ కామర్సు కవిరాజ సాహిత్య విహారం, హోమియో కాలేజి, ఆర్యన్‌బ్యాంకి, బాలానందసంఘం.

శ్రీ దిట్టకవి రామకృష్ణయ్య పంతరత్నాలు చదివారు, సభకు జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ మాగంటి అంకినీడు, మోటూరు పంచాయితీ సమితి అధ్యక్షులు శ్రీ ఘంటా కృష్ణమూర్తి, గుడివాడ మున్సిపల్ చైర్మన్ శ్రీ కోగంటి రాజబాబయ్య, కమిషనర్ శ్రీ యస్. రామమూర్తి, ఆంధ్ర నాటక కళా పరిషత్ కార్యవర్గ సభ్యులు, పుర ప్రముఖులు హాజరైనారు.

రాత్రి కళా పరిషత్తు కోశాధికారి శ్రీ త్రిపురనేని శివ ప్రసాదరావుగారు మంత్రికి, కార్యవర్గ సభ్యులకు, ఇతర ప్రముఖులకు విందు చేశారు.

పాకిస్తాన్‌లోని రాజకీయ ఖైదీలు

నేషనల్ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ విజ్ఞప్తి

రావల్పిండి, జూన్ 17— దేశంలోని రాజకీయ నిర్బంధితు లందరినీ విడుదల చేయాలని, ఈ ప్రధాన సమస్యపై రెండు అభిప్రాయాలు లేవని పాకిస్తాన్ నేషనల్ అసెంబ్లీలోని సీనియర్ డిప్యూటీ స్పీకర్ శ్రీ మహమ్మద్ అఫ్‌జల్ చీమా నిన్న ఉద్ఘాటించారు.

ఈ ప్రతిపాదనను పశ్చిమ పాకిస్తాన్ నుంచి వచ్చిన ప్రతినిధులందరూ సమర్థిస్తారన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తిపరిచారు.

"మిశ్రమ ప్రభుత్వం కొనసాగాలి"

కేరళ ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గ తీర్మానం

ఎర్నాకుళం, జూన్ 17—కేరళ ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గం నిన్న రాత్రి ఇక్కడ ఆరు గంటలపాటు జరిగిన సమావేశంలో రాష్ట్రంలో కాంగ్రెసు - ప్రజా సోషలిస్టు పార్టీల మిశ్రమ మంత్రివర్గం కొనసాగాలన్న తన విధానాన్ని పునరుద్ఘాటిస్తూ తీర్మానించింది.

రాష్ట్రంలో మతవాద శక్తులను నిర్మూలించడానికి కృషిచేయాలని కూడా ఈ తీర్మానం కోరుకున్నది.

ఈ రెండు లక్ష్యాలను సాధించడానికి సమస్త శక్తులను సమీకరించాలని కాంగ్రెస్ కమిటీలకు, కార్యకర్తలకు, శాసనసభ్యులకు కూడా కార్యవర్గం ఆదేశించింది.

కేరళ ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సి. కె. గోవిందన్ నాయర్ అధ్యక్షత వహించిన ఈ సమావేశానికి మొత్తం 21 మంది కార్యవర్గ సభ్యులలో ఇరవైమంది హాజరైనారు. అంతేకాక మిశ్రమ మంత్రివర్గంలోని కాంగ్రెసు మంత్రులలో ఉప ముఖ్యమంత్రి శ్రీ ఆర్. శంకర్, హోమంత్రి శ్రీ పి. టి. చాకో, స్థానిక పరిపాలనాశాఖ మంత్రి శ్రీ పి. పి. ఉమర్ కోయాలు తప్ప మిగిలినవారు, జిల్లా కాంగ్రెసు కమిటీల అధ్యక్షులుకూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ఈ సమావేశానంతరం కేరళ ప్రదేశ్ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ సి. ఎం. స్టీఫెన్ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఈ కొత్త తీర్మానం కాంగ్రెసు విధానప్రకటనగా వుంటుందని, దానికి కాంగ్రెసువాదులందరు కట్టుబడి వ్యవహరించ వలసి వున్నదని తెలిపారు.

ప్రైమరీవిద్యార్థులకు మధ్యాహ్న భోజనం

ప్రస్తుతానికి నిలిపివేయనున్నట్టు వార్త

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

న్యూఢిల్లీ, జూన్ 16—దేశం మొత్తం మీద నాలుగు కోట్ల మంది బాల బాలికలకు ఉచితంగా మధ్యాహ్న భోజన సదుపాయాలు కల్పించడానికి ఉద్దేశించిన పథకాన్ని ప్రస్తుతం అమలు జరపకపోవచ్చునని తెలుస్తున్నది.

ఈ పథకాన్ని ప్రస్తుత ప్రణాళికా కాలంలో అమలు జరపకపోవచ్చు. నాలుగవ ప్రణాళికలో ఈ పథకాన్ని చేర్చుతారని అనుకొంటున్నారు.

ప్రాథమిక తరగతుల విద్యార్థులకు ఉచితంగా మధ్యాహ్న భోజన సదుపాయాలు కలుగ జేయవలెనని శ్రీమతి రేణు కారే కమిటీ సిఫారసు చేసింది.

పరిమితంగావున్న ఆర్థిక వనరులను మళ్ళించడం కష్టమని భావించడంవల్ల ఈ పథకాన్ని ప్రస్తుతం అమలు జరపడం లేదని తెలియవచ్చింది.

ప్రస్తుతం నాలుగు కోట్ల మంది బాల బాలికలకు ఉచితంగా మధ్యాహ్నం భోజన సదుపాయాలు వున్నవి. వీరిలో అత్యధికభాగం ఆంధ్రప్రదేశ్, పంజాబ్, కేరళ రాష్ట్రాలకు చెందినవారు.

సెంట్రల్ రైల్వేలో సంచారగ్రంథాలయం

సికింద్రాబాద్ డివిజన్‌లో ఏర్పాటు

హైదరాబాద్, జూన్ 17— సెంట్రల్ రైల్వేలోని సికింద్రాబాద్ డివిజన్‌లో (బ్రాడ్‌గేజ్ లైనుపై), సంచార గ్రంథాలయాన్ని ప్రవేశపెట్టారని తెలియవచ్చింది. సికింద్రాబాద్-కాజీపేట, సికింద్రాబాద్-మహమ్మదాబాద్-బీదర్ సెక్షన్‌లో ఈవర్తన ప్రవేశపెట్టబడింది.

త్వరలో ఈ సంచార గ్రంథాలయ సౌకర్యాన్ని ఇతర సెక్షన్లలో కూడ ప్రవేశపెడతారు.

సికింద్రాబాద్‌లో ఏర్పాటుచేయబడిన సంచార గ్రంథాలయంలో ఐదువందల తెలుగు పుస్తకాలు, నాలుగువందల ఇంగ్లీషు పుస్తకాలు వున్నవి. ఈ గ్రంథాలయాన్ని ఈనెల పదకొండవ తేదీన ప్రారంభించారు.

రైల్వేశాఖ సిబ్బంది సౌకర్యార్థం ఈగ్రంథాలయాలు ఏర్పాటుచేయబడినవని తెలియవచ్చింది.

రాజేన్‌బాబుకు రాష్ట్రపతి విందు

న్యూఢిల్లీ, జూన్ 16 — రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ నేడు మాజీ రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్, శ్రీరాజగోపాలాచారి, ప్రధాని నెహ్రూలకు విందు జరిపారు.

నంద్యాల, జూన్ 16—స్థానిక నేషనల్ టాకీసు పార్టనర్ శ్రీకె. సుబ్బులాల్‌పాండెగారి కనిష్ఠ పుత్రిక సౌభాగ్యతి మోహినీ బాయి శ్రీ డి. నారాయణపాండెగారి పుత్రుడు చిరంజీవి ఎన్. తులారాం కిచ్చి తమ స్వగృహంలో జూన్ 11వ తేదీన వివాహం జరిపారు. వివాహానికి అనేకమంది పెద్దలు వచ్చి వధూ, వరులకు శుభకాంక్షలు తెలియజేశారు.

అన్ని భారతీయ భాషలకు ఒకే లిపి

హిందీప్రచారసభ స్నాతకోత్సవ సభలో మంత్రి శ్రీ రాజు వివరణ

హైదరాబాద్, జూన్ 17— దేశంలోని వివిధభాషలకు ఒకే లిపిని ఏర్పాటు చేయడం వలన ప్రజలలో వేర్పాటు భావాన్ని తొలగించి, జాతీయ సమైక్య సాధనకు తోడ్పడ గలదని రాష్ట్ర విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజు నిన్న ఇక్కడ ప్రసంగిస్తూ చెప్పారు.

నిన్న ఇక్కడ ఏర్పాటు చేయబడిన హిందీ ప్రచార సభ స్నాతకోత్సవ సభకు అధ్యక్షత వహించిన సందర్భంలో శ్రీ పి. వి. జి. రాజు ప్రసంగిస్తూ, అనేక దేశాలు తమ భాషలకు కొత్త లిపులను ఏర్పాటు చేసుకొన్నవని చెబుతూ, చైనా, టర్కీ దేశాలు తమ భాషలకు సాంప్రదాయ సిద్ధంగా వస్తున్న లిపులకు బదులు రోమన్ లిపిని ఏర్పాటు చేసుకున్నాయని చెప్పారు. అయితే ఏభాషకు లిపిని సంస్కరించదలచినప్పటికి ప్రజామోదంతోటి ఆ చర్య తీసుకొనాలని ఆయన అన్నారు. ఇటువంటి చర్యను బలవంతంగా తీసుకొన్న యెడల ప్రజలలో వ్యతిరేక భావం కూడా కలుగవచ్చునని చెప్పారు.

మన దేశంలో హిందీ లేదా హిందుస్థానీ భాషగాని ప్రధానమైన పాత్ర వహించగలదనడం వివాదాంశం కాదు ఐతే త్వరలోనే హిందీ భాషను అధికార భాషగా చేయాలని హిందీ భాషావాదులు మాత్రం పట్టుబట్టరాదని శ్రీ రాజు కోరారు.

1959 – 60 అదనపు గ్రాంటులు

లోకసభలో చర్చ పరిసమాప్తి

న్యూఢిల్లీ జూన్ 16— 1959 - 60వ సంవత్సరానికి దాదాపు ఒక కోటి డెబ్బయి మూడు లక్షల రూపాయల కొరకు అదనపు గ్రాంటులను మంజూరు చేయాలని కోరుతూ ప్రతిపాదించిన డిమాండులపై లోక సభలో నేడు చర్చ సమాప్తమైంది.

అయితే సభలో కోరమ్ లేని కారణంగా సోమవారం వరకు ఈ డిమాండులపై వోటింగ్‌ను వాయిదా వేశారు.

ఆర్థిక శాఖ ఉపమంత్రి శ్రీమతి తారకేశ్వరి సిన్హా ఈ డిమాండులపై చర్చను ముగింపు చేస్తూ, తక్కువ మొత్తాలను పొందుతున్న పెన్షనర్లకు కరవు బత్తెం హెచ్చించే సమస్యను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని చెప్పారు.

పెన్షన్ మొత్తాలను హెచ్చిస్తే హెచ్చుగా సొమ్మును చెల్లించవలసి వుంటుంది కావున అది ఆచరణ సాధ్యం కాదని ఆమె అన్నారు.

ఈ డిమాండులపై చర్చ జరిగిన సందర్భంలో పెన్షన్ పనివారలకు ప్రత్యామ్నాయ ఉద్యోగాలను కల్పించాలని, పెన్షన్‌లను, గ్రాట్యుయిటీలను సకాలంలో చెల్లించాలని సభ్యులు కోరారు.

ఆంధ్రప్రదేశ్ విద్యుత్ పథకాలు

4.6 కోట్ల విదేశీ మారకద్రవ్యం మంజూరు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

న్యూఢిల్లీ జూన్ 16—తృతీయ ప్రణాళికలో ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ కేంద్రాల నిర్మాణానికి అవసరమైన 21.6 కోట్ల రూపాయల విదేశీమారక ద్రవ్యంలోను ఇప్పటికి 6.6 కోట్ల రూపాయలు మంజూరు అయినదని నేడు లోకసభలో ఒక లిఖిత పూర్వక సమాధానంద్వారా వెల్లడయినది.

పరిశ్రమల నిర్వహణ

పరిశీలనకై కమిటీ ఏర్పాటుకు నిర్ణయం

న్యూఢిల్లీ, జూన్ 16—ప్రభుత్వ రంగంలోని పరిశ్రమలు పనిచేసే తీరును పరిశీలించడానికి పార్లమెంట్ సభ్యులతో ఒక సంఘాన్ని నియమించడానికి వీలుగా లోక సభలో త్వరలో ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టనున్నట్టు పరిశ్రమల మంత్రి శ్రీ నిత్యానంద కనుంగో నేడు రాజ్యసభలో చెప్పారు.

ప్రస్తుత సమావేశంలోనే ఆ తీర్మాన ప్రతి

జీవవాక్యం

టెలిగ్రాములకు కవర్లు లేకుండా డెలివరీ

సర్వసామాన్యంగా టెలిగ్రాములు అత్యవసర మైనవి గాను, రహస్య మైనవి గాను అయి వుండుటవల్ల, అవి కవర్లల్లో పెట్టి అంటించి, డెలివరీ యిస్తూ వుంటారు. కాని ఎందుచేతనో ప్రభుత్వానికి కవర్ల కొరత ఏర్పడి టెలిగ్రాములు కవర్లల్లో పెట్టకుండా డెలివరీ యిస్తూవున్నారు. ఇది ప్రజావసరమునకు, వాణిజ్యాభి వృద్ధికి పెద్దదెబ్బ.

ఇండియాలో కవర్ల నిమిత్తం కావలసినంత పేపరు లేక కాదు. కవర్ల కొరతకు ముందుగా తీసుకొనవలసిన అవసర చర్యల జాప్యమే ఇందుకు కారణం కావచ్చు

టెలిగ్రాములు కవర్లలో పెట్టకుండా డెలివరీ యిచ్చుటవల్ల, టెలిగ్రాములోని విషయాల విలువ, రహస్యము బయటపడడానికి అవకాశమున్నది.

అందులో ప్రత్యేకించి వర్తక, వాణిజ్యాదులకు సంబంధించిన టెలిగ్రాములలోని విషయాలు బయటపడి, అనేక చిక్కులకు, పోటీలకు దారి తీయుచున్నది. ఇందువల్ల వ్యాపార గౌరవ ప్రతిష్ఠలకే ముప్పు సంభవిస్తున్నది.

ఈ విషయాలనుగురించి అనేకసార్లుతంతి శాఖాధికారులకు తెలియజేశాము. కాని ఫలితమా మృగ్యం ఇప్పటికైనా ప్రభుత్వం వారు ప్రజావసరములను గుర్తించి, ఇకముందు టెలిగ్రాములను కవర్లలో పెట్టి అంటించి డెలివరీ యిప్పించే ఏర్పాట్లు చేయించవలసినదిగా కోరుచున్నాము.

భాస్కరుని నరసింహారావు,
కార్యదర్శి,
విజయవాడ గ్రెయిన్ మర్చంట్సు
అసోసియేషన్, విజయవాడ.

* * *

పాఠ్య పుస్తకాల ధరలు

1963 మార్చి యస్. యస్. యల్. సి. విద్యార్థులకు పాఠ్య పుస్తకాలుగా నిర్ణయించిన తెలుగు, ఇంగ్లీషు పుస్తకాలు విపరీతమైన ధరలకు అమ్ముతున్నారు. పుస్తకం ఖరీదు రు. 2/- విడిగా వీటిని, రు. 2-8-0 లకు అమ్ముతున్నారు. పేద విద్యార్థులు ఈ పుస్తకముల ఖరీదు భరించలేక చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఈ పాఠ్య పుస్తకాలను ప్రభుత్వం వారు నిర్ణయించిన ధరలకు అమ్ముడుజేసి, పేద విద్యార్థుల పురోభివృద్ధికి సహాయ పడవలసిందిగా ప్రభుత్వం వారిని కోరుతున్నాను.

యన్. యస్. సందం నాయుడు,
అడ్డుట (నరసాపురం తాలూకా)

* * *

తెల్లఅణాల సమస్య

చీరాలలో షుమారు 15 రోజులనుంచి స్టేటుబ్యాంకి వారు. పోస్టాఫీసు వారు తెల్ల అణాలను తీసికొనుటకు నిరాకరిస్తున్నారు, ఈ అవకాశాన్ని తీసికొని కొంత మంది. ఒకరూపాయ తెల్ల అణాలు తీసికొని ముప్పావలా ఇస్తున్నారు. పత్రికాముఖమున పరిశీలిస్తుంటే ఇట్లాగే మరికొన్ని ఊళ్ళలో తెల్లఅణాలు తీసికొనుటకు నిరాకరిస్తున్నట్లు తెలుస్తున్నది. కాబట్టి ఇటువంటి పరిస్థితులలో పేదప్రజలను, అమాయక ప్రజలను దృష్టి యందుంచుకొని, ప్రభుత్వంవారు తెల్లఅణాల మార్పిడిని గూర్చి త్వరలో ఒక పత్రికా ప్రకటన చేయగోర్తాను.

నున్నా వెంకట రాధాకృష్ణ,
బి. కాం., చీరాల.

ఆంధ్ర ప్రదేశ్ విద్యుత్ పథకాలు

ఆమోదంలో జాప్యానికి మంత్రిచే కారణాల వివరణ

న్యూఢిల్లీ, జూన్ 17—ఆంధ్రలోని ఆరు విద్యుచ్ఛక్తి పథకాల ఆమోదానికి జరిగిన జాప్యాన్ని గురించి మంత్రి శ్రీ అలగేశన్ నిన్న లోకసభలో ఒక ప్రకటన చేశారు.

వంశధార ప్రాజెక్టు విషయంలో కేంద్ర జల విద్యుత్ కమిషన్ పంపిన సాంకేతిక నివేదికపై రాష్ట్రప్రభుత్వం సమాధానం రావలసి వుందని ఆయన చెప్పారు.

పోచంపాడు ప్రాజెక్టు విషయంలో మున్ముందు దానిని విస్తరింపజేయ నవసరం లేకుండా గోదావరినది నీటి ప్రవాహం వివరాలను పంపించవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కేంద్రం కోరినదని ఆయన అన్నారు.

లంకాసాగర్‌కు సంబంధించిన వివిధ అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం నుంచి వివరణ రావలసివుందని, పంపా ప్రాజెక్టు స్కీము పరిశీలనలో వున్నదని ఆయన తెలియజేశారు.

శ్రీశైలం హైడ్రో ఎలక్ట్రిక్ స్కీము మంజూరును నడిబలాల వివాదాల పరిష్కారం అయ్యేవరకు పెండింగులో వుంచారని ఆయన అన్నారు. ఎగువ సీలేరు హైడ్రో ఎలక్ట్రిక్ స్కీమును గురించి మాట్లాడుతూ ఒరిస్సాలోని బాలిమెల్ల స్కీముకు ఆంధ్రలోని గుంటవాడ స్కీములలో ఏది ఎక్కువ ఆర్థిక ప్రాముఖ్యతను కలిగివున్నదో దానిని తృతీయ ప్రణాళికలో అనుమతి జరపుతారని ఆయన చెప్పారు. ఈ స్కీములపై ఒరిస్సా, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాలు పంపించిన నివేదికలను కేంద్ర జల విద్యుత్ కమిషన్ పరిశీలించి తన వ్యాఖ్యానాలను రాష్ట్ర ప్రభుత్వాల పరిశీలనకు తిరిగి పంపించనదని దానిపై రాష్ట్రాల సమాధానం ఇంకా రాలేదని ఆయన అన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో విద్యుచ్ఛక్తి పథకాల నిమిత్తం తృతీయ పంచవర్ష ప్రణాళికలో 27.6 కోట్ల రూపాయిల విదేశ మారక ద్రవ్యం కావలసి వున్నది. అయితే ఇంతవరకు 6.2 కోట్ల రూపాయలను మాత్రం మంజూరు జేశారని శ్రీ అలగేశన్ వివరించారు.

విదేశ మారక ద్రవ్యం బ్యాలెన్సును మంజూరు చేయడంలో ఎందుకు జాప్యం జరిగినదని శ్రీ లక్ష్మీదాస్ అడిగినప్రశ్నకు మంత్రిసమాధానమిస్తూ 11.5 కోట్లరూపాయల విదేశీమారక ద్రవ్యం కావలసివున్న కొత్తగూడెం, రామగుండం ధర్మల్ స్టేషన్ల విషయంలో అమెరికా అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ ఇంకా స్పష్టమయిన ప్రతిపాదనలను చేయలేదని నాగార్జున సాగర్, శ్రీశైలం ఎగువ సీలేరు పథకాల విషయంలో తగినంత పురోగతి జరగలేదని ఆయన అన్నారు.



కొత్తపాలెంలో 14 వ తేదీన జరిగిన మత్స్య పారిశ్రామికుల మహాసభకు హాజరైనవారు

కోరుకొల్లులో అనాథ స్త్రీ శరణాలయం

శ్రీమతి దుర్గాబాయి దేశముఖ్‌చే ప్రారంభోత్సవం

భీమవరం, జూన్ 17—ఇక్కడకు సుమారు ఏడు మైళ్ళ దూరంలోగల కోరుకొల్లు గ్రామంలో ముప్పై వేల రూపాయల వ్యయంతో నిర్మించబడిన అనాథ స్త్రీ శరణాలయ భవనానికి కేంద్ర సాంఘిక సంక్షేమ సంఘం అధ్యక్షురాలు శ్రీమతి దుర్గాబాయ్ దేశముఖ్ నిన్న ప్రారంభోత్సవం జరిపారు.

ఈ సందర్భంలో శ్రీమతి దేశముఖ్ ప్రసంగిస్తూ, మహిళల సంక్షేమం నిమిత్తం ప్రభుత్వము, సాంఘిక సంక్షేమ బోర్డువారు చేబట్టిన వివిధ పథకాలను వివరిస్తూ, ఆ పథకాలు జయప్రదం కావడానికి ప్రజలు కూడ తోడ్పడవలసిందిగా కోరారు.

శ్రీమతి లీలావతమ్మ అనాథ స్త్రీల సంక్షేమానికై చేస్తూన్న నిస్వార్థ సేవను శ్రీమతి దేశముఖ్ కొనియాడారు.

అనంతరం జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ భావనీడు జిల్లాలో ప్రముఖ కాంగ్రెసు కార్యకర్త సర్దార్ డి. నారాయణరాజు చిత్రపటాన్ని ఆవిష్కరించారు.

జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ మల్లిఖార్జునుడు కోరుకొల్లులోని సర్దార్ నారాయణరాజు ప్రాథమికోన్నత పాఠశాలలో ఎనిమిదవ తరగతికి ప్రారంభోత్సవం చేశారు. శ్రీమతి సరోజినీదేవి గీతా పందిరానికి ప్రారంభోత్సవం చేశారు.

అంతకు ముందు శ్రీమతులు దుర్గాబాయ్ దేశముఖ్, ఆంధ్ర ప్రదేశ్ సాంఘిక సంక్షేమ బోర్డు అధ్యక్షురాలు శ్యామలదేవి, కేంద్ర సాంఘిక సంక్షేమ బోర్డు సభ్యురాలు సరోజినీ వరదప్ప, మద్రాసు ఆంధ్ర మహిళా మండలి సంయుక్త కార్యదర్శిని హైమావతి ప్రభృతులకు శ్రీమతి మంతెన లీలావతమ్మ ఘనమైన స్వాగతమిచ్చారు.

సంగారెడ్డి, జూన్ 16—

మెదక్ జిల్లా హిందీ వ్యవస్థాపకుల సమావేశం స్థానిక శాసన సభ్యులు శ్రీ. పి. రామచంద్రారెడ్డి అధ్యక్షతను జూన్ 13 వ తేదీన సంగారెడ్డిలో జరిగింది.

జహీరాబాద్ కేంద్ర వ్యవస్థాపకులు శ్రీ ప్రకాష్ కుమార్ అధ్యక్షునిగాను, సంగారెడ్డి కేంద్రవ్యవస్థాపకులు శ్రీ శ్యామ్ మనోహర్ త్రిపాఠి మంత్రిగాను, శ్రీ నాగభూషణం చెట్టి జిల్లా ప్రతినిధిగాను ఎన్నికయ్యారు.

కాంగ్రెసు అధ్యక్షునికి అఖండ సన్మానం

[1 వ పేజీ తరువాయి]

హీన పడుతుందని శ్రీ బూర్గుల హెచ్చరించారు.

పి. సి. సి. అధ్యక్షుని ప్రసంగం

ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య తన ప్రసంగంలో ఇలా అన్నారు :—

"మన మందరం చాల ఆనందంలో మునిగి వున్నాము. శ్రీ సంజీవయ్య అఖిల భారత నాయకుడుగా ఇక్కడికి ఈ రోజునవచ్చారు. ఆయన అఖిలభారత వర్గానికి ముద్దుబిడ.

"ఆయన వయస్సు చిన్నదే అయినప్పటికీ, ఆయన అధిష్ఠించిన గద్దెమాత్రం పెద్దది. ఆంధ్రప్రదేశ్ "సంజీవప్పయం" ఒకరి తర్వాత ఒకరు కాంగ్రెసు అధ్యక్ష పదవిని అధిష్ఠించారు. ఇట్టి సంఘటన ఇంతకు పూర్వం మోతీలాల్ నెహ్రూనుంచి జవహర్‌లాల్ నెహ్రూ ఈ పదవీ స్వీకారం చేసినప్పుడే జరిగింది.

"ఆంధ్ర పైన కేంద్రంవారు చిన్నచూపు చూస్తున్నారని ఇంతవరకు కలఆరోపణ ఇప్పటితో పోయింది.

"శ్రీ సంజీవయ్య మహాత్ముని కలలు నిజం చేశారు. ఈ భాగ్యం ఆంధ్రప్రదేశ్‌కే కలిగింది.

"రాష్ట్ర ప్రజానీకం తరపున శ్రీ సంజీవయ్యకు నేను స్వాగతం చెబుతున్నాను.

కాంగ్రెసు అధ్యక్షుని ఆదుగుజాడలలో ప్రజలు నడుచుకుంటారని ఆయనకు రాష్ట్ర ప్రభుత్వం అండదండలు వుంటాయని నేను విశ్వసిస్తున్నాను.

"శ్రీ సంజీవయ్య హయాం చరిత్ర ప్రసిద్ధంగా వుండగలదని నేను ఆశిస్తున్నాను."

ముఖ్యమంత్రి వివరణ

తర్వాత ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి మాట్లాడుతూ ఇలా అన్నారు:

"ఈ రోజు మరొక పండుగ దినం మళ్ళీ ఆంధ్రులకు కాంగ్రెసు అధ్యక్ష పదవి లభించడం హర్షదాయకం. కాంగ్రెసు అధ్యక్ష పదవివలా ముఖ్యమైనది. మంత్రి పదవులు అయితే రావచ్చు, పోవచ్చునని కాంగ్రెసు అధ్యక్ష పదవిని, కనీసం జిల్లా కాంగ్రెసు అధ్యక్షస్థానాన్ని స్వీకరించడానికి ప్రతి కాంగ్రెసువాది తహతహలాడతాడు. ఇది జీవితంలో ముఖ్యమైనదిగా అతడు భావిస్తాడు.

"కాంగ్రెసు సంస్థ ప్రజలసంస్థ కావుసదాని గౌరవం కాపాడవలసిన విధి ప్రజలది. అందులోను మన సంజీవయ్య అధ్యక్షుడై నందువల్ల కాంగ్రెసు సంస్థకు ఎట్టి అపవాదు రాకుండా చూడ్డం అందరి ధర్మం.

"కాంగ్రెసు సంస్థను బలపరచడానికి సిద్ధంగా వున్నామని ప్రజలందరు శ్రీ సంజీవయ్యకు హామీనివ్వాలి.

"ఎన్నికలు పూర్తి కావడంతోనే అధ్యక్షుని బాధ్యత తీరిపోదు. నిజానికి ఎన్నికల తర్వాత కూడా అంత బాధ్యత వుంటుంది.

కాంగ్రెసుసంస్థ వున్నంతవరకే తాము జీవింపగలమని కాంగ్రెసువాదులు గ్రహించి, శ్రీ సంజీవయ్య చేతులు బలపరచాలి."

పిమ్మట మాజీమంత్రి శ్రీ అల్లూరి మాట్లాడుతూ ఇలా అన్నారు:

"ఆంధ్రులు గత నలభై యేళ్ళుగా అనేక త్యాగాలు చేసి, కాంగ్రెసును బలపరుస్తూనే వచ్చారు. అయితే ఈమాట ఇప్పుడు కేంద్రంలో గుర్తింపబడుతున్నది.

"కాని ఆంధ్రులలో అనైక్యత, అసూయలు ఇంకా వున్నాయి. వాటిని తొలగించడానికి అందరు ప్రయత్నించాలి.

"శ్రీ సంజీవయ్య కేవలం హరిజనుడు కావడంవల్ల ఈపదవికి ఎన్నుకోవడం జరగలేదు. నిజానికి ఆయన సవర్ణులతో విద్యలో గాని, వినయంలో గాని ఎవ్వరికీ తీసిపోడు. అన్ని విధాలుగా ఈ పదవికి ఆయన అర్హుడు

"ఈయన కాంగ్రెసు అధ్యక్షుడు అయినందుకు దేశంలో హర్షించని యువకుడు లేడు.

"గత డెబ్బయి యేళ్ళుగా పెరిగి, మహావటవృక్షంగా తయారైంది కాంగ్రెసు. ఇప్పుడు కేవలం జెయిల్‌కు వెళ్ళిన వారికే ఈ పదవిని యివ్వకుండా ఇతరులకు స్వాతంత్ర్య సమరం అనంతరం కాంగ్రెసులో చేరిన యువకులకు ఈ పదవిని అప్పగించడంవల్ల ఈ మహావృక్షం తిరిగి చిగుర్చుతుంది.

కేంద్రంలో ఆంధ్రుల పలుకుబడి

"కేంద్రంలో ఆంధ్రకు కొంత పలుకుబడి హెచ్చుతున్నదన్న శ్రీబ్రహ్మయ్యగారి అభిప్రాయంతో నేను ఏకీభవించ జాలను ఇప్పటికి కూడా కేంద్రంలో కొన్ని రాష్ట్రాలకు వున్నంత పలుకుబడి ఆంధ్రకు లేదు ఆంధ్రకు హుందా తనమే పెరిగింది కాని మన వ్యవహారాలు పచ్చినప్పుడు మాత్రం ఇంకా ప్రతిఘటన వుంటూనే వున్నది. ఇందుకు ఉదాహరణంగా నదీజలాలసమస్యను పేర్కొనవచ్చు.

"కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవయ్యకు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను."

ప్రదేశ్ కాంగ్రెసు మాజీ కార్యదర్శి శ్రీ వల్లూరి బసవరాజు మాట్లాడుతూ సంజీవరెడ్డి ప్రభుత్వాన్ని బలపరచడం ద్వారా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవయ్యను బలపరచాలని తెలిపారు

కుల, మత తత్వాలను నిర్మూలించాలని ఆయన అన్నారు.

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవయ్య తనకు జరిగిన సన్మానానికి సమాధానమిస్తూ తన కృతజ్ఞత తాభవందనలు తెలిపారు.

శ్రీ సంజీవయ్య తన ప్రసంగంలో ఇంకా ఇలా అన్నారు:

"ఈ రోజున ఇక్కడ అంతా నూతన వాతావరణం కనిపిస్తున్నది. ఎవ్వరి ముఖం చూచినా సంతోషంగా వున్నది. హృదయంలోని ఉల్లాసం ముఖాలలో ప్రస్ఫుట మౌతున్నది. శ్రీ సంజీవయ్య కాంగ్రెసు అధ్యక్షుడు కావడమే దానికి ముఖ్య కారణం.

"పెద్దల ఆశీర్వచనంతో కాంగ్రెసు అధ్యక్షుడుగా గురుతరమైన బాధ్యతను నిర్వహించడానికి నేను ప్రయత్నిస్తాను. కాంగ్రెసు సభ్యులు ముఖ్యమంత్రి, పి. సి. సి. అధ్యక్షుడు హామీలతో నాకు కొంత ధైర్యం కలిగింది. ఆంధ్రలో అనైక్యత లేదని చెప్పుకోగలిగితే నేను గౌరవంగా వ్యవహరించడానికి వీలువుంటుంది.

రాష్ట్ర ప్రజలు కేవలం తమ రాష్ట్ర శ్రేయస్సును గురించి మాత్రమే కాక దేశ సంక్షేమాన్ని కూడా ఆలోచించి, దానికోసం పాటు పడాలి.

"కాంగ్రెసు అధ్యక్ష పదవిని స్వీకరించినప్పుడు నాకు ఆశ్చర్యం ఆనందం, భయం కూడా కలిగాయి. కాని ఇంత మంది పెద్దల ఆశీర్వదాన్ని, విమానాశ్రయం వద్ద ప్రజానీకం తనపట్ల చూపిన ఆదరాభిమానాలను చూస్తే ఇది అంతా భగవదనుగ్రహమని అది తనకు లభించిందని భావించ వలసి వస్తున్నది. అందు వల్ల ధైర్యం కలుగుతున్నది"

శ్రీ సంజీవయ్యకు వివిధ సంస్థల వారు స్వాగతం చెప్పి, అనేక పూలమాలలు వేశారు.

శ్రీ సంజీవయ్య టాప్‌లేని జీప్‌కారులో విమానాశ్రయం నుంచి సభాస్థలివద్దకు బ్రహ్మాండమైన ఊరేగింపులో వెళ్ళారు. ఆ జీప్ కారులో శ్రీ అల్లూరి శ్రీ వల్లూరి ప్రభృతులు వున్నారు.

బందరు ఆసుపత్రి అభివృద్ధి

ప్లానులు పరిశీలనలో వున్నట్టు ఆరోగ్య మంత్రి వెల్లడి

బందరు జూన్ 17—గ్రామీణ ప్రాంతంలో వైద్యుల కొరత రెండు సంవత్సరాలలో తీరుతుందని, బందరు ఆసుపత్రి అభివృద్ధి విషయంలో సత్వర చర్యలు తీసుకుంటున్నామని, ప్లానులు పరిశీలనలో వున్నాయని, జూన్ 15 వ తేదీన ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ వై. శివరామ ప్రసాద్ 'ఆంధ్రజ్యోతి' విలేకరితో ఒక ఇంటర్వ్యూలో చెప్పారు.

మండల ఉపప్రత్తి ఫ్యాక్టరీల విషయమై ఆయన ప్రస్తావిస్తు యిప్పుడు అలాంటివి ఏమీ ఆలోచనలో లేవని మెడికల్ స్టోర్సును భారీగా నెలకొలుపుతామని అన్నారు.

సరకుల రవాణాలో చెక్ పోస్టుల వద్ద ఇబ్బందులు

విజయవాడ ధాన్యం వర్తకుల సంఘం మెమొరాండం

విజయవాడ, జూన్ 17—విజయవాడ పట్టణం చుట్టుపుగల రిపేస్యూ శాఖవారి చెక్ పోస్టుల వద్ద నియమించబడిన ఉద్యోగుల వలన, ధాన్యం వ్యాపారులు, ప్రజలు కూడ అనేక ఇబ్బందులకు లోనవుతున్నారని తెలియజేస్తూ పట్టణ గ్రెయిన్ మర్చంట్స్ అసోసియేషన్‌వారు, రాష్ట్ర కమ్మర్షియల్ టాక్సెస్ కమిషనరుకు ఒక మెమొరాండం పంపించారు.

పట్టణంలోని ఆహార ధాన్యాల వర్తకుల వ్యాపారం పరిసర గ్రామాల నుంచి ధాన్యాలను సరఫరాచేసే రైతులపై ఆధారపడి వున్నదని, ఐతే రైతులు విజయవాడ పట్టణానికి తమ సరకులను రవాణా చేయడంలో అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారని మెమొరాండంలో తెలియజేశారు.

సరకులను రవాణా చేస్తున్న రైతులకు వాస్తవంగా చట్ట సంబంధనలు వర్తించవని, అయినప్పటికి చెక్‌పోస్టుల వద్దగల అధికారులను సంతృప్తి పరచే నిమిత్తం, రైతులు కూడ తాము రవాణా చేస్తున్న సరకులకు రవాణా సౌకర్యం నిమిత్తం బిల్లులను తయారు చేసున్నారని, అప్పటికి చెక్ పోస్టుల వద్దనున్న అధికారులు సంతృప్తి పడకపోవుటచే రైతులు గ్రామాధికారులవద్ద సర్టిఫికేట్లుకూడ పొందుతున్నారని మెమొరాండంలో వివరించారు. ఈ పరిస్థితులలోకూడ చెక్‌పోస్టు అధికారులు వారిని ఇబ్బందులకు గురిచేస్తున్నారు.

రవాణా బిల్లులపై కూడ, సరకు తెప్పించుకొంటున్న డీలరుకు చెందిన స్టాంపు కూడ వుండవలెనని, చెక్‌పోస్టు అధికారులు నిబంధనలు విధించివున్నారని, ఈ నిబంధన వలన కొన్ని ప్రత్యేక పరిస్థితులలో రైతు తన మామూలు డీలరుకు బదులు కొత్తవారిని వెదుకవలసివస్తున్నదని ఈ విధంగా డీలర్ల మధ్యకూడ వ్యాపారపరళిలో పోటీ సంభవిస్తున్నదని తెలియజేశారు.

అందుచేత వ్యాపారులు, రైతులు ఉభయుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని, సరకులను రవాణాచేసే రైతులకు ఇబ్బందులు గలుగకుండా, చెక్‌పోస్టు అధికారులకు తగు విధంగా ఆదేశాలు పంపవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

మద్రాసు ఆరోగ్య మంత్రిణి శ్రీమతి జ్యోతి వెంకటాచలం జూన్ 17 వ తేదీన ఒక సభలో మాట్లాడుతూ, మునిసిపల్ కౌన్సిల్‌లో సభ్యురాండ్రు లేనందుకు తన అసంతృప్తి ప్రకటించినట్టు మదురైవార్త.

ఖమ్మం జిల్లా లోకల్ లైబ్రరీ అథారిటీ కమిటీ అధ్యక్షులుగా ఎన్నికైన శ్రీ ఇటికాల నీలకంఠరావు

ఆంధ్రప్రజాపార్టీ కార్యవర్గ సమావేశం

భూమిశిస్తు పెంపుదల కూడదని ప్రభుత్వానికి విజ్ఞప్తి

విజయవాడ, జూన్ 17—ఆంధ్ర ప్రజాపార్టీ కార్యవర్గ సమావేశం జూన్ 16 వ తేదీన శ్రీ రామమోహన్ గ్రంథాలయంలో శ్రీ తెన్నేటి విశ్వనాథంగారి అధ్యక్షతను జరిగింది. ఈ సమావేశంలో అనేక సమస్యలను గురించి చర్చించి, కొన్ని తీర్మానాలు చేశారు.

పార్టీ సభ్యులు, ఆయుర్వేద వైద్యులు శ్రీ గోనెళ్ళ వెంకటేశ్వర్లుగారి అకాల మరణానికి, పార్టీ సభ్యులు శ్రీ వి. వి. ఎల్. పంతులుగారి అకాలమృతికి విచారిస్తూ, వారి కుటుంబానికి సానుభూతి తెలియజేస్తూ వేరు తీర్మానాలు జేశారు.

సమావేశంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూమిశిస్తు పెంపుదల బిల్లును పరిశీలించారు. చిన్నరైతుల పరిస్థితులు ఇప్పటికే దుర్భరంగా వున్నవని. ఈ సమయంలో అదనపు పన్నులవట్టం దుస్సహమైనదని వేరొక తీర్మానం చేశారు.

కృష్ణా, గోదావరీ నదీజలాల సమస్యపై 1961 లో ఉభయతాసనసభలలో ఆమోదించబడిన తీర్మానాలకు భిన్నంగా ప్రభుత్వం ఏ విధమైన చర్యలు గైకొనకూడదని మరొక తీర్మానంలో హెచ్చరించారు.

బుచ్చిరెడ్డి పాలెం సమితి సమావేశం

వివిధస్థాయి సంఘాలకు సభ్యుల ఎన్నిక

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నెలూరు, జూన్ 17—బుచ్చిరెడ్డి పాలెం సమితి సమావేశం అధ్యక్షుడు శ్రీ డి. లక్ష్మీనర్సారెడ్డి అధ్యక్షతన జరిగింది. వివిధ స్థాయి సంఘాలకు ఈ క్రిందివారిని ఎన్నుకొన్నారు.

ఒకటవ స్థాయి సంఘం (వ్యవసాయం, పశుపోషణ చిన్న నీటి పారుదల పౌకర్యాలు): శ్రీయుతులు జక్కా వెంకట్రామిరెడ్డి, దేగా రామకృష్ణారెడ్డి సి. రామచంద్రారెడ్డి, ఎ. రోశయ్య, కె. చంద్రమోహనరెడ్డి, టి. అయ్యలరెడ్డి (ఇద్దరి విరోధిరెడ్డి కో ఆప్టెడ్ సభ్యులు). రెండవ స్థాయి సంఘం (సహకారం, పారిశ్రామికోద్యమం, పరిశ్రమలు): శ్రీయుతులు ఎస్. వీరారెడ్డి, పి రామచంద్రారెడ్డి, ఎస్. ఆదిశేషారెడ్డి, డి. వెంకటసుబ్బారెడ్డి (ఇద్దరు కో ఆప్టెడ్ సభ్యులు).

మూడవ స్థాయి సంఘం (విద్య, నీటి సరఫరా, పైప్రసరణ) శ్రీయుతులు కె వెంకటరామిరెడ్డి, జి దశరథరామిరెడ్డి, టి మహారుద్రయ్య, కె. వెంకట్రామిరెడ్డి, ఎస్. ఆదినారాయణరెడ్డి, జి. వెంకటసుబ్బారెడ్డి (ఇద్దరు కో-ఆప్టెడ్ సభ్యులు).

మూడవ స్థాయి సంఘం—ఎ (శుభ, క్షేమం) శ్రీమతి పురి ఇందిరమ్మ శ్రీమతి పి కృష్ణవేణమ్మ. శ్రీ కె. భాస్కరరెడ్డి, శ్రీ పి. రామయ్య. శ్రీమతి వై. బుజ్జమ్మ. శ్రీమతి దొడ్డ ధాదేవమ్మ (ఇద్దరు ఇద్దరు కో-ఆప్టెడ్ సభ్యులు)

మూడవ స్థాయిసంఘం—బి (సాంఘిక సంక్షేమం) శ్రీయుతులు ఆర్. వెంకటయ్య బి. వెంకయ్య ఎం. వెంకటయ్య, ఎస్. వెంకటరామిరెడ్డి. పి. వెంకయ్య పేక్ రహంతుల్లా (ఇద్దరు ఇద్దరు కో-ఆప్టెడ్ సభ్యులు)

నాలుగవ స్థాయిసంఘం (రోడ్లు, కట్టడాలు): శ్రీయుతులు కె. కృష్ణారెడ్డి ఎస్. బాలశంకరరెడ్డి, వి. కృష్ణారెడ్డి, కె.నాగయ్య పి. గోపాలకృష్ణారెడ్డి వై రమణయ్య (ఇద్దరు ఇద్దరు కో ఆప్టెడ్ సభ్యులు) అయిదవ స్థాయిసంఘం (ఆర్థికం, పన్నులు): శ్రీయుతులు జి విశ్వనాథ్. జె వెంకటరెడ్డి కె వీరారెడ్డి, ఎస్. మస్తానయ్య కె. చంద్రశేఖరరెడ్డి. వి. కోదండరామిరెడ్డి (ఇద్దరు ఇద్దరు కోఆప్టెడ్ సభ్యులు)

మద్రాసు రాష్ట్రంలో రానున్న మునిసిపల్ ఎన్నికలలో కాంగ్రెసుపార్టీ పాల్గొనే విషయమై ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్ ఈ నెల 16 వ తేదీన మదురై జిల్లా గ్రామీణ కాంగ్రెసు సంఘం సభ్యులతో చర్చలు జరిపారని మదురైనుంచి వార్త.

ఆకాశవాణి

మంగళవారం, జూన్ 19

(శక 1884 జ్యేష్ఠ 29)

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం, 6-35 భక్తి రంజని: ప్రయాగ రంగదాసు కీర్తనలు - ఎమ్. వేదకుమారి; పి. సీత. ఎ. సత్యవతి, 7-00 తెలుగులో వార్తలు, 7-15 సంగీత శిక్షణ, 7-30 డి. పాండురంగరాజు: వయొలిన్, 8-00 ఆంగ్లమున వార్తలు. మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం: (హైదరాబాద్‌నుంచి రిలే), 1-00 పేరంటాలు: ప్రశ్నోత్తర కార్యక్రమం - నిర్వహణ: జె. పంకజమ్మ, 1-50 తెలుగులో వార్తలు. సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 సాహిత్యనందిని: నాదిలికొలను సుబ్బారావు - ప్రసంగం: అక్కిరాజు వెంకటేశ్వరశర్మ, 6-30 గ్రామస్థుల కార్యక్రమం, 7-00 తెలుగులో వార్తలు, 7-15 గ్రామస్థుల రేడియోగోష్ఠి, 7-45 రేడియో వార్తావాహిని: (హైదరాబాద్ నుంచి రిలే), 8-00 డి పాండురంగరాజు: వయొలిన్, 8-30 ఉభయ కుశలోపరి, 8-45 ఫిల్మ్ సంగీతం, 8-55 పార్లమెంటులో ఈ వేళ 9-00 ఆంగ్లమున వార్తలు, 9-15 డి. కె. పట్టమ్మాళ్, 9-30 హరికథ (హైదరాబాద్ నుంచి రిలే), 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్, 6-35 భక్తి రంజని: (విజయవాడనుంచి రిలే). 7-00 తెలుగులో వార్తలు, 7-15 సంగీత శిక్షణ: (విజయవాడనుంచి రిలే). 7-30 విజయవాడ పలె, 8-00 ఆంగ్లమున వార్తలు, 8-30 గులాం మహమ్మద్ ఖాన్: సారంగి. మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం, 1-00 సుగమ్ సంగీత్ గ్యానీ, బృందం: భజన్, 1-15 సుబద్ధ సంగీత్, 1-30 వాద్యగోష్ఠి, 1-50 తెలుగులో వార్తలు, 2-00 హైదరాబాద్ బి పలె. సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 సాహిత్యనందిని: (విజయవాడనుంచి రిలే), 6-30 నగరవాణి: స్వీయకవిత - శివశంకరస్వామి, 7-00 తెలుగులో వార్తలు, 7-45 రేడియో వార్తావాహిని, 8-00 కావ్యధార: స్వీయకవిత - మైథిలీ శరణ్‌గుప్త 8-15 శ్రోతల ఉత్తరాలకు జవాబులు, 8-30 ముంబా బలరామశర్మ: వేణువు. 8-55 పార్లమెంటు ఈవేళ 9-00 ఆంగ్లమున వార్తలు 9-30 సంగీత సభ: హిందూస్థానీ సంగీత కచేరీ (బొంబాయినుంచి రిలే), 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

హైదరాబాద్-బి

60.12 మీ (4,990 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ పలె, 8-00 హైదరాబాద్ ఎ పలె. మ॥ 12-30 హైదరాబాద్ ఎ పలె, 2-00 మంబా బలరామశర్మ: వేణువు. సా॥ 6-00 హైదరాబాద్ ఎ పలె, 6-30 గ్రామస్థుల కార్యక్రమం, 7-00 తెలుగులో వార్తలు, 7-15 గ్రామస్థుల రేడియోగోష్ఠి, 7-45 హైదరాబాద్ ఎ పలె, 8-00 లయచిత్రం: త్రిపుట తాళం, 8-15 హైదరాబాద్ ఎ పలె, 9-15 నాదస్వరం 9-30 సతీ సక్కుబాయ్: హరికథ కాలక్షేపం - ముట్నూరి యజ్ఞనారాయణ శర్మ భాగవతర్, 10-30 హైదరాబాద్ ఎ పలె. 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

మద్రాసు-ఎ

416.7 మీ (720 కిలోసై)

ఉ॥ 6-45 మంగళగానం, 7-30 వి. రంగనాయకి: వయొలిన్, 8-00 మధురగీతం మ॥ 1-00 కదంబం, 1-15 వాద్యగోష్ఠి, 1-30 గానమంజరి, 1-50 గీతమంజరి. సా॥ 5-30 ఎమ్. గణేశన్, 7-30 చిత్రగానం, 9-00 సంగీతమాల 10-00 సంగీతామృతం - ఎస్. బాలచందర్: వీణ, 10-30 వాతావరణ సూచన, ప్రసార స

ఇండియా ఎగుమతులకు బ్రిటన్ పరిరక్షణలు

సమష్టి మార్కెట్‌లో చేరిన తరువాత లండన్ కల్పించనున్న సౌకర్యాల వివరాలు

న్యూఢిల్లీ, జూన్ 17—

సమష్టి మార్కెట్‌లో బ్రిటన్ చేరిన తరువాత ఇండియా ఎగుమతులకు కల్పించే పరిరక్షణలకు సంబంధించిన కొంత భోగట్టా నేడు తెలియ వచ్చింది.

కొన్ని వస్తువులు 1970 వ సంవత్సరం దాకా సుంకం లేకుండాను, పరిమితి లేకుండాను బ్రిటిష్ మార్కెట్‌లో ప్రవేశించవచ్చు.

మరికొన్ని వస్తువుల పైన సుంకం వుండదు కాని, కోటాలను మాత్రం నిర్ణయిస్తారు.

నూలు వస్త్రాలు మున్నగు వాటిపై అంతలవారీగా సుంకంవుంటుంది. అయితే కొంత మొత్తం వస్త్రాలను ఇండియానుంచి కొనుగోలు చేస్తామన్న హామీ ఇవ్వడం జరుగుతుంది.

బ్రిటిష్ కామన్వెల్త్ వ్యవహారాల మంత్రి శ్రీ డంకన్ శాండిస్ నేడు తిరిగి ఆర్థిక మంత్రి శ్రీ మురార్జీ దేశాయ్‌ని, ఆంతర్జాతీయ వాణిజ్య శాఖ మంత్రి శ్రీ మనూభాయ్ షాను కలుసు కొని, వారితో ఇండియా ఎగుమతులకు తమ దేశం ఎంతవరకు రక్షణ కల్పించగలదన్న విషయంపై చర్చించారు.

ఈ చర్చలలో ఉభయదేశాల అధికారులు పాల్గొన్నారు. మంత్రులు తిరిగి రేపు సమావేశం అవుతారు.

ఈ లోపున, ఏయే వస్తువులకు, ఎంత కాలం రక్షణలు కల్పించాలన్న విషయంపై ఇండియా, బ్రిటన్‌ల మధ్యవున్న విభేదాలను తగ్గించే వుద్దేశంతో ఉభయ దేశాల అధికారులు నేటి సాయంత్రం మళ్ళీ చర్చలు జరుపుతారు.

నిన్న, నేడు జరిగిన సంప్రదింపులలో కొంత పురోభివృద్ధి ఉన్నప్పటికి, ఇండియా అభిప్రాయాలతో శ్రీ శాండిస్ పూర్తిగా ఏకీభవించలేదు.

ఇండియా ఎగుమతులకు పరిరక్షణలు. (అవైనా పూర్తిగా మధ్యంతరానికికాదు) కల్పించే దృష్టితో బ్రిటన్ యోచిస్తుందా, బ్రిటన్ మార్కెట్‌కు ఎగుమతులద్వారా తాను సంపాదించుకొంటున్న మొత్తాన్ని ఇటుపైన కూడా తాను పొందాలని ఇండియా కోరుతున్నది.

తన అభివృద్ధికి ఈ ఆదాయం విధిగా కావాలని, విస్తృత యూరోపియన్ సమష్టి మార్కెట్‌లో తనకు ఇంత రాబడే వుంటుందన్న నమ్మకం వచ్చేవరకూ, ఎస్తుత వ్యాపారాన్ని వదులుకోజాలనని ఇండియా వాదిస్తున్నది.

ఇండియా ఎగుమతుల రక్షణకు బ్రిటన్ ప్రతిపాదనలు

సవ్యంగా లేవని కేంద్రం భావన

న్యూఢిల్లీ, జూన్ 17 — తమ (ఇండియా) ఎగుమతుల పరిరక్షణకు సమష్టి మార్కెట్ రాజ్యాలకు బ్రిటన్ సూచించిన ప్రతిపాదనలు సవ్యంగావని ఇండియా నిన్న బ్రిటిష్ కామన్‌వెల్త్ మంత్రి శ్రీ డంకన్ శాండిస్‌కు తెలియజేసింది.

ఇండియా, పాకిస్తాన్, సింహళం దేశాల ఎగుమతుల రక్షణకు బ్రిటన్ చేసిన ప్రతిపాదనలు రహస్యంగా వున్నా, సమష్టి మార్కెట్‌లో బ్రిటన్ చేరగానే సమష్టిమార్కెట్ రాజ్యాలకు ఇతర దేశాలకు మధ్యనున్న సుంకాల పద్ధతి అమలులోనికి వస్తుందని తెలుస్తున్నది. 1963 జనవరి ఒకటవ తేదీన బ్రిటన్ సమష్టి మార్కెట్‌లో చేరగలదని తెలుస్తున్నది. ఆ తేదీ నుంచి మూడు సంవత్సరాల వరకుగల మధ్యంతర కాలంలో తేయాకు మొదలయిన వస్తువులను సుంకమినహాయింపుతో బ్రిటిష్ తదితర సమష్టి మార్కెట్ రాజ్యాల మార్కెట్లకు విడుదల చేయడానికి వీలవుతుంది. 1966 తర్వాత విస్తృతమయిన యూరోపియన్ ఆర్థిక సమష్టి (బ్రిటన్‌తో సహా) ఇండియా, పాకిస్తాన్, సింహళ దేశాలతో సమగ్రమయిన వాణిజ్య ఒప్పందాలను కుదుర్చుకొంటుంది.

బ్రిటన్ సమష్టి మార్కెట్‌లో చేరినప్పటి నుంచి వున్న మధ్యంతర కాలపరిమితి చాల తక్కువని ఇండియా భావిస్తున్నది.

ఈ కాల పరిమితిని 1975 వరకు గాని, కనీసం 1970 వరకైనా పొడిగించాలని ఇండియా భావిస్తున్నది.

దేశంలో ఖనిజ వస్తువుల ఉత్పత్తి

గత ఏడాదిలో ఏడుశాతం పెరుగుదల

న్యూఢిల్లీ, జూన్ 17— గత ఏడాదిలో మనదేశంలో 17, 430 లక్షల రూపాయల విలువగల ఖనిజవస్తువులు వుత్పత్తిచేయబడినవని, 1960లో 16,320 లక్షల విలువగలవి వుత్పత్తి చేయబడినవని ఆవిధంగా ఖనిజాల వుత్పత్తులు 1960 ల కంటె గత ఏడాదిలో 111 లక్షల రూపాయల విలువకు పెరిగినవని, అధికార పూర్వకరమైన అంచనాల ద్వారా తెలియ వచ్చింది.

1960కంటె గత ఏడాది వుత్పత్తులు ఏడు శాతం పెరిగి నట్టు కూడ ఆ అంచనాలలో వివరించారు.

గత ఏడాదిలో ఈ ఖనిజాలలో ఒక్క బొగ్గు వుత్పత్తి 56.1 మిలియన్ల మెట్రిక్ టన్నులు కలదని, దీని విలువ 1,720 లక్షల రూపాయలని తెలియ వచ్చింది. బొగ్గు ఉత్పత్తి విలువ మొత్తం ఖనిజ వస్తువుల వుత్పత్తి విలువలో 60 శాతం కలదని ఆ లెక్కలలో వివరించారు.

మైసూరుకు రెండు గ్యాస్ టర్బయిన్‌లు

కేంద్ర ప్రభుత్వం వాగ్దానం

బెంగుళూరు, జూన్ 17— విదేశాలనుంచి దిగుమతి చేసుకొంటున్న ఆరు గ్యాస్ టర్బయిన్‌లలో రెండింటిని బెంగుళూరులో విద్యుచ్ఛక్తికొరతను తీర్చడానికిగాను మైసూరుకు కేటాయించడానికి ఇండియా ప్రభుత్వం హామీ నిచ్చినట్టు తెలుస్తున్నది.

ఈ విషయాన్ని నిన్న ఇక్కడ పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ వీరేంద్రపాటిల్ పత్రికా విలేకరులకు తెలియజేస్తూ, ఒక్కొక్క గ్యాస్ టర్బయిన్ ద్వారా దాదాపు పదివేల కిలోవాట్ల విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేయవచ్చునని ప్రకటించారు.

భారతీయ వార్తాపత్రిక ఉద్యోగుల సమాఖ్య రెండురోజుల సమావేశానికి డాక్టర్ బాలిగా జూన్ 16 వ తేదీన బొంబాయిలో ప్రారంభోత్సవం జరిపినట్టు వార్త.

కాంగ్రెస్ అధ్యక్షుడుగా ఎన్నికైన సందర్భంలో శ్రీ సంజీవయ్య గారిని ఢిల్లీలో పార్లమెంటు సభ్యుడు శ్రీ జె. వి. ముత్యాలరావు, మహబూబ్‌నగర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఎన్ చంద్రయ్య పుష్పమాలాలంకృతుని చేసినప్పటి దృశ్యం

అల్జీరియా పరిస్థితి

రహస్య సైనికోద్యమంతో జాతీయవాదులు శాంతి ఒడంబడిక చేసుకున్నారా?

న్యూయార్క్, జూన్ 17—

అల్జీరియా రహస్య సైనికోద్యమం వారు, జాతీయవాదులలో ఒక శాంతి ఒడంబడికను కుదుర్చుకొన్నారని అమెరికన్ బ్రాడ్‌కాస్టింగ్ కంపెనీ నిన్న రాత్రి వెల్లడించింది

అల్జీర్స్‌లోని ఆర్మాడ్‌కాస్టింగ్ కంపెనీ విలేకరి సిడ్‌లాథర్ పంపిన సమాచారంలో ఈ ఒడంబడికను నేడు (ఆదివారం) ప్రకటిస్తారని తెలియజేశారు.

రహస్య సైనికోద్యమం కోరిన మూడు షరతులకు జాతీయ వాదులు సమ్మతించారని ఆ విలేకరి పేర్కొన్నాడు.

అల్జీరియాలోని రహస్య సైనికోద్యమం వారందరికి క్షమాభిక్ష ప్రసాదించడం, అల్జీరియాలో స్థిరనివాసం ఏర్పరచుకొన్న యూరోపియన్‌ల ప్రాతిపధ్య సైన్యంగా రహస్య సైనికోద్యమం బలాలను జాతీయ వాదులు గుర్తించడం, స్థానిక పోలీసుదళంలో, ముఖ్యముగా యూరోపియన్ ప్రాంతాలను గస్తీ తిరిగే దళంలో యూరోపియన్‌లు పాల్గొనడం వారు కోరిన మూడు షరతులు.

ఉభయ పక్షాలమధ్య తుది ఒప్పందం కుదిరినట్టు అల్జీర్స్‌లోని పరిశీలకులు దృఢంగా నమ్మడం లేదని అక్కడి రాయిటర్ విలేకరి బాసిల్ చప్‌మన్ నేటి ఉదయం పంపిన వర్తమాన లో తెలియజేసారు.

ఒడంబడిక షరతులను కూడా వారు అనుమానిస్తున్నారని ఆ విలేకరి పేర్కొన్నాడు.

ఫ్రెంచి అధికారులపై అల్జీరియన్ వార్తాసంస్థ విమర్శ

టునిస్ జూన్ 17 — యూరోపియన్ రహస్య సైనికోద్యమం విధ్వంసక విధానాన్ని ప్రతిఘటించడంలో ఫ్రెంచి అధికారులు ఉత్సాహాన్ని చూపడం లేదని అల్జీరియన్ నేషనలిస్టు ప్రెస్ ఏజెన్సీ నిన్న విమర్శించింది.

అందుచేత అల్జీరియన్‌లు తమ రక్షణ బలాలను పెంపొందించుకోవాలని ఆ సంస్థ హెచ్చరించింది

రహస్య సైనికోద్యమం సవాలును ఫ్రెంచి అధికారులు ప్రతిఘటించకపోవడం బట్టి వారు స్వతంత్ర అల్జీరియా ఏర్పాటును క్లిష్టతరం చేయాలని కోరుకొన్నట్టు కన్పిస్తున్నదని ఆ సంస్థ విమర్శించింది.

అల్జీర్స్‌లో విధ్వంసక చర్యల కొనసాగింపు

అల్జీర్స్, జూన్ 17 — రహస్య సైనికోద్యం తన విధ్వంసక విధానాన్ని కొనసాగిస్తున్న కారణంగా పశ్చిమ అల్జీర్స్‌లోని సిడిబెల్ అబ్బెస్ ప్రాంతంలో నిన్న అనేక పాఠశాలలో మంటలు ప్రజ్వరిల్లాయి

నిన్న జరిగిన కాల్పుల సంఘటనలలో ఒక యూరోపియన్ ముగ్గురు ముస్లిములు చనిపోయారు.

సిడిబెల్ అబ్బెస్ ప్రాంతంలో రోజంతా కర్ఫ్యూ విధించారు.

అల్జీర్స్‌లోని టెలిగేషన్ జనరల్ కార్యాలయాన్ని విధ్వంసం చేస్తామంటూ దొంగ టెలిఫోన్ హెచ్చరికలాగా, రక్షణ సైన్యాలు అభవనాన్ని మూసివేసి సోదా జరిపారు.

బోన్‌లో కొందరు సాయుధులైన వ్యక్తులు పోస్టాఫీసు పై దాడి జరిపి 16 వేల న్యూ ఫ్రాంకులతో పరారి అయ్యారు.

ఓరాన్‌లో అరెస్టులు

ఓరాన్, జూన్, 17—ఓరాన్ లో మొన్న, నిన్న రక్షణదళాలు జరిపిన దాడిలో 55 మంది అరెస్టు అయ్యారని, వీరిలో 22 మంది రహస్య సైనికోద్యమానికి చెందిన వారని ఇక్కడ ప్రకటించారు.

మొన్నటి సంఘటనలలో అనేకమంది రహస్య సైనికోద్యమ విద్రోహులు చనిపోయినట్టు భావిస్తున్నారు.

మిజిరాయ్‌దీవిలో నమూనా కొబ్బరి, తదితర వండ్లతోటల క్షేత్రాన్ని స్థాపించే పథకాన్ని ప్లానింగ్ కమిషన్, మంజూరు చేసిందని కాలికట్ వార్త.

పశ్చిమఇరియన్‌లోని ఇండొనీసియా దళం

తరిమివేసినట్టు డచ్చి ప్రతినిధి వెల్లడి

హవెండియా, జూన్ 17— గత నెల పెమినాబువన్ వద్ద దిగిన ఇండొనీసియా పారా ట్రూప్ దళాన్ని డచ్చి సైనికులు ప్రారద్రోలారని ఇక్కడి డచ్చి ప్రతినిధి ఒకరు తెలియ జేశారు

పెమినాబువన్ ప్రాంతంలో జరిపిన గస్తీ తర్వాతలో తొమ్మిది మంది పారా ట్రూప్ సైనికులను నిరాయుధులను చేయడం వారిలో కొందరిని నిర్బంధించడం జరిగిందని అంతకు ముందు ఒక ప్రకటన వెలువడింది

పెమినాబువన్ పట్టణాన్ని తాము ఆక్రమించు కొన్నట్టు ఇది వరలో ఇండొనీసియనులు ప్రకటించారు.

ఇద్దరు డచ్చిసైనికుల మృతి

ది హేగ్, జూన్17—పశ్చిమ ఇరియన్‌లోని మారియెల్ వద్ద ఇండొనీసియా సైనికులపై తీసుకొన్న చర్యలో ఇద్దరు డచ్చి సైనికులు మరణించారని నిన్న ఇక్కడ అధికార పూర్వకంగా ప్రకటించారు.

కాశ్మీరు సరిహద్దులో పాకిస్తానీయుల దాడులు

గత ఏప్రిల్ వరకు ఇద్దరు భారతీయుల మృతి

శ్రీనగర్ జూన్ 17 — ఈ ఏడాదిలో గత ఏప్రిల్ మాసం వరకు, పాకిస్తానీయుల దాడులవలన సరిహద్దు ప్రాంతంలోని ఇద్దరు భారతీయులు మరణించారని, కాశ్మీరు శాసన మండలి సమావేశంలో ఇరిగేషన్ మంత్రి శ్రీ షంషుద్దీన్ నిన్న వెల్లడించారు.

పాకిస్తానీయులు ఏప్రిల్ వరకు మొత్తం పందొమ్మిదిసార్లు దాడులు జరిపారని ఆయన తెలియజేశారు. గత ఏడాదిలో ఈ దాడులవలన మొత్తం పదిమంది భారతీయులు మరణించారని చెప్పాడు.

మరణించిన వారికి చెందిన కుటుంబాలకు ఆర్థిక సహాయం నిమిత్తం ప్రభుత్వం 500 రూపాయలనుఇస్తున్నదని, మంత్రి చెప్పారు.

పాకిస్తాన్ దుండగులచే తయారు చెయబడిన మూడు బాంబులు కాశ్మీర్‌లో గత ఏడాదిలో ప్రేల్చబడినవని అయన తెలియజేశారు.

కాసబ్లాంకా రాజ్యాల శిఖరాగ్రసభ

ఆర్థిక, సాంస్కృతిక విషయాలపై చర్చ

కయిరో, జూన్ 17— కాసబ్లాంకా రాజ్యాల శిఖరాగ్రసభ ప్రతినిధులు నిన్న రెండవరోజు చర్చలు జరిపారు.

కాసబ్లాంకా దేశాల సాంస్కృతిక, ఆర్థిక సంఘాల నివేదికలను, పరిపాలనావిషయాలను నిన్నటి సమావేశంలో చర్చించారని తెలుస్తున్నది.

ప్రపంచ వ్యవహారాలపై తుదినాటి సమావేశంలో చర్చిస్తారని అల్జీజ్వర్గాలవారు తెలియజేశారు.

ఇతర ఆఫ్రికన్ దేశాలలో స్వాతంత్ర్యోద్యమాలకు కాసబ్లాంకా రాజ్యాలు సహకారము ఇవ్వవలసిన ఆవశ్యకతను ఉద్ఘాటిస్తూ అల్జీరియా విప్లవప్రభుత్వం ప్రధాని బెన్ ఖెద్దా ఒక నివేదిక ను సమర్పించగలరని తెలుస్తున్నది.

చిన్నకారుల ఉత్పత్తి ప్రతిపాదన

కేంద్రం పరిశీలనలో వున్నట్టు శ్రీ సుబ్రహ్మణ్యం వివరణ

మద్రాసు, జూన్ 1 — దేశంలో చిన్నకారుల ఉత్పత్తి సమస్య కేంద్రప్రభుత్వం పరిశీలనలో వున్నదని ప్రస్తుత తరుణ లో వాటిని ఉత్పత్తి చేసే విషయంపై త్వరలో నిర్ణయం తీసుకొనడం జరుగుతుందని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడిక్కడ లేకరులకు తెలియజేశారు

ఈ సందర్భంలో అనేక ప్రతిపాదనలు వచ్చాయని, వాటిని పరిశీలించిన మీమట ఫ్రెంచి రినాల్ట్ కారు నమూనాను సిఫార్సు చేయడం జరిగిందని ఆయన వివరించారు.

సుమారు అయిదు వేల రూపాయలలో కారును ఉత్పత్తి చేయాలన్నదే ఈ పథకం లక్ష్యమని ఆయన చెప్పారు.

చిన్నకారుల ఉత్పత్తి ఫ్యాక్టరీని తమ ప్రాంతంలో నెలకొల్పాలని అనేక రాష్ట్రాలు విజ్ఞప్తి చేశాయని, ముందుగా అసలు సమస్యపై ఒక నిర్ణయాన్ని తీసుకోవాలని శ్రీ సుబ్రహ్మణ్యం ఉద్ఘాటించారు.

రూర్కెలాలో పని ఆగిపోవడం గురించి ఆయన ప్రస్తావిస్తూ, సాంకేతిక సిబ్బంది, కర్మాగారంలోని చిక్కులు దీనికి కారణమని, వాటిని తొలగించడానికి తాము ఇప్పుడు చర్యలు తీసుకొంటున్నామని వివరించారు.

భద్రావతి ఇనుము ఉక్కు కర్మాగారాన్ని సందర్శించి శ్రీ సుబ్రహ్మణ్యం రాత్రి ఇక్కడకు తిరిగివచ్చారు.

బొకారో ఉక్కు కర్మాగారం ఆర్థిక విషయాలను పరిశీలించడానికి అమెరికన్ ప్రతినిధివర్గం ఒకటి జూన్ 21 వ తేదీన ఇండియా వస్తున్నదని ఆయన తెలియజేశారు.

వాతావరణం

మద్రాసు, జూను 17— వచ్చే 19వ తేదీ వుదయం వరకు వాతావరణ సూచన : ఆంధ్రప్రదేశ్ కోస్తాప్రాంతం, రాయలసీమలో ఒకటో రెండు చోట్ల వర్షాలు పడవచ్చు. తెలంగాణ ఉత్తరప్రాంతంలో వాతావరణం పొడిగా వుంటుంది.

దక్షిణ రొడీషియా రాజకీయ భవితవ్యం

అన్ని పార్టీల ప్రాతినిధ్యంతో రాజ్యాంగ సభను ఏర్పాటుచేయాలని బ్రిటన్‌కు విజ్ఞప్తి

జనరల్ అసెంబ్లీకి ఆఫ్రికా, ఆసియా రాజ్యాల తీర్మానం

ఐక్యరాజ్యసమితి, జూన్ 17—

దక్షిణ రొడీషియాను స్వపరిపాలనాధికారం లేని వలస ప్రాంతంగా ప్రకటించాలని, దాని రాజకీయ భవితవ్యాన్ని నిర్ణయించడానికి రాజ్యాంగ సమావేశాన్ని ఏర్పాటు చేయవలసిందిగా బ్రిటన్‌ను కోరాలని జనరల్ అసెంబ్లీకి 16 ఆఫ్రికా, ఆసియా దేశాలు విజ్ఞప్తి చేశాయి.

ఆఫ్రో, ఆసియన్ దేశాలు రూపొందించిన తీర్మానంలో ప్రస్తావిస్తు, ఆ వలస ముసాయిదా తీర్మానాన్ని నిన్న ఇక్కడ ప్రచురించారు.

దక్షిణ రొడీషియాలోని తీవ్రపరిస్థితిని గురించి పరిశీలించడానికి సోమవారం జనరల్ అసెంబ్లీ సమావేశమైనప్పుడు ఈ ముసాయిదా తీర్మానాన్ని చర్చిస్తారు

1923 నుంచి దక్షిణ రొడీషియా స్వయం పరిపాలనాధికారంగల ప్రాంతంగా వున్నందున, దాని వ్యవహారాలలో జోక్యం చేసుకొనడానికి సమితికి అధికారంలేదని బ్రిటన్ వాదిస్తున్నది.

ఈ వలసప్రాంతాల విషయంలో వలెనే బ్రిటన్ దక్షిణ రొడీషియాలోని ఆర్థిక, సాంఘిక, విద్యావిషయాలను సమితికి ఎన్నడూ తెలియజేయలేదు.

దక్షిణ రొడీషియాలో ఎక్కువ మంది ప్రజలకు సమానరాజకీయ సత్యాలు, స్వేచ్ఛలేకుండా చేయడంవల్ల అసెంబ్లీ తన విచారాన్ని ప్రకటించాని 16 దేశాల తీర్మానంలో కోరారు.

దక్షిణరోడీషియా పరిపాలనను ప్రజలకు అప్పచెప్పడానికి బ్రిటన్ ఎట్టిచర్యలు తీసుకొనకపోవడంపట్లకూడా అసెంబ్లీ నిరసన ప్రకటించాలని ఆదేశాలు విజ్ఞప్తి చేశాయి.

వలస నిర్మూలన సలహాసంఘం నిర్ణయాలను ప్రపంచసంస్థ ఆమోదించాలని కూడా కోరారు. ఈ సంఘం దక్షిణరొడీషియాలో పరిస్థితిని విపులంగా చర్చించి కెందరు ఆఫ్రికన్ నాయకుల వాదాన్ని కూడా పరిశీలించింది.

దక్షిణరొడీషియాకు రాజ్యాంగాన్ని రూపొందించడం గురించి ఆఫ్రో-ఆసియన్ ప్రాంతంలోని అన్ని రాజకీయ పక్షాలు పూర్తిగా పాల్గొనే విధంగా రాజ్యాగ సమావేశాన్ని బ్రిటన్ ఏర్పాటుచేయాలని జనరల్ అసెంబ్లీ కోరాలని ఉద్ఘాటించారు.

సమితి ప్రణాళికను అనుసరించి అత్యధిక సంఖ్యాక ప్రజలహక్కులను సంరక్షించే విధంగా కొత్త రాజ్యాంగాన్ని రూపొందించడం రాజ్యాంగ సభకర్తవ్యం కావాలని 16 రాజ్యాల తీర్మానం ఉద్ఘాటించింది.

కేంద్ర పబ్లిక్‌వర్క్స్ శాఖలో 2,300 ఉద్యోగాలు

శాశ్వతమైనవిగా మార్చడానికి నిర్ణయం

న్యూఢిల్లీ, జూన్ 17— కేంద్ర పబ్లిక్ వర్క్సుశాఖలోని వర్క్-ఛార్జిడ్‌శాఖలో మరి 2, 300 ఉద్యోగాలను శాశ్వతమైనవిగా మార్పుచేయడానికి కేంద్రవర్క్సు, గృహనిర్మాణ మంత్రిత్వశాఖ నిశ్చయించినదని నేడిక్కడొక పత్రికా ప్రకటనవెలువడింది.

ఈ చర్యవలన, వర్క్-ఛార్జిడ్ శాఖలోని మొత్తం ఉద్యోగాలలో సగభాగం శాశ్వత ఉద్యోగాలు కాగలవని తెలుస్తున్నది.

కేంద్ర పబ్లిక్ వర్క్సు శాఖలో మొత్తం 13, 500 మంది ఉద్యోగులున్నారు.

"విదేశాల ఆర్థిక సాయంపై ఎక్కువగా ఆధార పడరాదు"

రాజ్యసభ చర్చలో సభ్యుల హెచ్చరిక

న్యూఢిల్లీ, జూన్ 16— రాజ్యసభలో నేడు అప్రోప్రియేషన్ బిల్లుపై చర్చ కొనసాగింది. విదేశ మారక ద్రవ్యావసరాల గురించి సరిగా అంచనాలు లేనందుకు సభ్యులు ప్రభుత్వాన్ని విమర్శించారు. దేశ ఆర్థిక పురోభివృద్ధికి విదేశ సహాయంపై హెచ్చుగా ఆధారపడరాదని సభ్యులు హెచ్చరించారు.

శ్రీ ఏ. డి. వాజ్‌పాయ్ (జనసంఘం) విదేశసహాయం లభించిదం అనుమానాస్పదం కావడంవలన తృతీయ ప్రణాళిక సర్వహణలో ఇబ్బందులను ఎదుర్కొనవలసి వచ్చిందని, ఆర్థిక పురోభివృద్ధికి దేశ అంగబలంపై, ఇతర అంతరంగిక సాధన సంపత్తిపై ఆధారపడాలని కోరారు.

ఎయిడ్ ఇండియాక్లబ్ వారు ఇండియాకు చేసే ఆర్థికసహాయాన్ని ఉపసంహరిస్తామనడానికి రాజకీయ కారణాలు తప్ప ఇతర పరిస్థితులు ఏవికారణం కాదని శ్రీ వాజ్‌పాయ్, శ్రీ ముల్కాగోవిందరెడ్డి (పి.ఎస్.పి తెలియజేశారు.

జాతీయ సమైక్య సాధన ముఖ్య ప్రాతిపదికగా, సక్రమ విద్యా విధానాన్ని రూపొందించడానికి ఉన్నతాధికార సంఘాన్ని ఏర్పాటు చేయాలని శ్రీ లింగం కోరారు.

ప్రయివేట్ పరిశ్రమలలో జీవితబీమా సంస్థ నిధులను పెట్టుబడులుగా పెట్టరాదని శ్రీ ఏ. అరోరా (కాంగ్రెసు) సూచించారు

హాల్డేన్ రాజీనామా

[1 వ పేజీ తరువాయి]

ఆ రాజీనామా పత్రాన్ని నిన్న ఇక్కడ పత్రికలకు విడుదలచేశారు.

వృక్షశాస్త్రంలోని జెనిటిక్స్, బయోమెట్రీ విభాగం పరిశోధనా సంస్థకు అధిపతిగా ప్రొఫెసర్ హాల్డేన్‌ను కేంద్ర శాస్త్రీయ పరిశోధన సాంస్కృతిక వ్యవహారాలమంత్రిత్వశాఖ 1961 నవంబరులో నియమించింది.

కలకత్తాలోని జెనిటిక్స్, బయోమెట్రీ పరిశోధనాసంస్థకు తగిన సాధన సామగ్రిని తదితర సౌకర్యాలను కలగజేయలేక పోవడంతోపాటు తదితర కారణాలను ప్రొఫెసర్ హాల్డేన్ తన రాజీనామా పత్రంలో వివరించారు.



కీళ్ల వాతము, వాతపుపోట్లు కండరపట్టులు, అలసట మూలంగా కలిగే బాధలకు, స్లోఆన్స్ లినిమెంట్ ఉపయోగించండి. స్లోఆన్స్ పీ పాస్పులను రక్షణం దూరంచేస్తుంది.

వార్నర్-హాంట్ ఫార్మస్యూటికల్ కంపెనీ (మరణార్థకంలో యు.ఎస్.ఎ.లో స్థాపితము)

TEL

వర్గీకృత ప్రకటన

ప్రకటన

ఆంధ్ర జాతీయ కళాశాల ఇండస్ట్రియల్ స్కూలు, రాజుపేట, మచిలీపట్నము.

(Recognised by Govt. of Andhra Pradesh)

1-7-1962 తేదీ నుండి పునఃప్రారంభము. రెండు సంవత్సరముల కాలపరిమితి గల టర్నింగు, ఫిట్టింగు, మెషినిష్టు కోర్సులకు 3 వ ఫారం ప్యాసైన విద్యార్థుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. ఉత్తీర్ణులైన విద్యార్థులు పారిశ్రామిక సంస్థలలో మంచి ఉద్యోగములలో నున్నారు. ప్రాస్పెక్టస్, దరఖాస్తు ఫారములకు 50 న. పై. తపాలా బిళ్ళలు పంపవలెను.

R. D. L. Narasimha Murty
Correspondent.

Printed and Published by K.L. Nagprasad at Andhra Printers Ltd., Vijayawada-2, Editor: Nayla Venkateswara Rao.